ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఒక లక్షా డెబ్బైరెండు వేల మంది సిపిఎస్ ఉద్యోగుల లక్ష్యం నెరవేర నుందా? సిపిఎస్‌ను రద్దుచేసి వారి ఆకాంక్షలను నూత నంగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చనుందా? సిపిఎస్ ఉద్యోగులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం అమల్లోకి రానుందా? ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయనుందా? లేదా ఇతర ప్రత్యామ్నాయాలపై ఆలోచిస్తుందా? లేక ఎటు వంటి చర్చ లేకుండా ఏకవ్యాఖ్య తీర్మానంతో సిపిఎస్‌ను రద్దు చేస్తుందా? ఈమధ్యలోనే రిటైర్డ్ అయిన సిపిఎస్ ఉద్యోగుల పెన్షన్ చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 20,30 సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే పెన్షన్, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన చేయూత పెన్షన్ కన్నా అధ్వానంగా ఉంది. జీవిత కాలం పనిచేసిన ఉద్యోగికి సిపిఎస్ పెన్షన్ చేయూత కన్నా అధ్వానంగా రావ డం అన్యాయం. సుమారు 30,35 సంవత్సరాలు పని చేయించుకొని పెన్షన్ ఇవ్వకపోవడం అంటే రాజ్యాంగం ఇచ్చిన సామాజిక భద్రతహామీని (ఆర్టికల్ 41) ఉల్లంఘిం చడమే. ఒకే పనిచేస్తున్న ఒకరికి ఓపిఎస్ మరొకరికి సిపిఎస్ అంటే రాజ్యాంగం ఇచ్చిన సమానత్వం (ఆర్టికల్ 14) హక్కు ను కాలరాయడమే. సామాజిక, ఆర్థిక సమానత్వానికి పెద్ద పీట వేసే కాంగ్రెస్ ప్రభుత్వం సమానత్వానికి విఘాతం కలి గిస్తున్న సిపిఎస్‌ని వెంటనే రద్దు చేయాలి. ఉద్యోగుల హక్కు లను కాపాడాలి. సిపిఎస్ విధానం వాస్తవంగా కాంగ్రెస్ ఆర్థిక విధానాలకు వ్యతిరేకం. 2004 జనవరి 1 నుంచి ఎన్‌డియే వాజ్‌పేయి ప్రభుత్వం కేంద్రంలో సిపిఎస్‌ని ప్రారంభించినా 2004 సెప్టెంబరు 1న రాష్ట్రంలో సిపిఎస్ ప్రారంభమై 2013వరకు పార్లమెంటులో చట్టరూపం దాల్చలేదు. ఇటు ఉద్యోగి డబ్బు, అటు ప్రభుత్వ డబ్బు, ఇటు ఉద్యోగికి అటు ప్రభుత్వానికి ఏ ప్రయోజనం చేకూర్చని షేర్ మార్కెట్లో పెట్టడం వలన అది కేవలం కార్పొరేట్‌లకే కాసులు కురు పిస్తుంది. ఇప్పుడిప్పుడే ఉద్యోగాలు సంపాదించిన బడుగు బలహీనవర్గాల, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల శ్రమ సిపిఎస్ రూపేణ కార్పొరేట్ శక్తులకు షేర్ మార్కెట్లో పెట్టుబడిగా వరాలు కురిపిస్తుంది. కానీ పదవి విరమణ తరువాత ఉద్యో గికి రావలసిన పెన్షన్ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వ నున్న చేయూత పెన్షన్‌కన్నా అధ్వానంగా ఉంది. కార్పొరేట్ శక్తులు మాత్రం ఈడబ్బులను పెట్టుబడిగా ఉపయోగించు కొని మరింత ధనవంతులవుతున్నారు. ఉద్యోగుల నెత్తిపై శఠగోపం పెడుతున్నారు. సిపిఎస్‌ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ముందస్తు హామీ లేకుండానే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల్లో ఎన్నికల్లో హామీ మేరకు హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సిపిఎస్‌ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది. సిపిఎస్ రద్దు హామీ వల్లనే మూడుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లతో 30,40 ఎమ్మెల్యే స్థానాలు అదనంగా గెలుచుకొని కర్ణాటకలో



కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లవల్లనే అధికారం చేజి క్కింది. ఇచ్చిన హామీ మేరకు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో సిపిఎస్‌ను రద్దు చేశారు. ప్రసుత్తం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో సిపిఎస్‌నురద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఆ మేరకు సిపిఎస్, ఓపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతుతో కేవలం 1.87 శాతం ఓట్ల తేడాతో సుమారు 25ఎమ్మెల్యే స్థానాలను ఎక్కువగా గెలుచుకొని అధికారాన్ని అందుకుంది. ఇచ్చిన హామీ మేరకు ఇతర చర్చలకు తావులేకుండా సాధ్యమైనంత తొందరగా సిపిఎస్‌ని రద్దుచేసి ఓపిఎస్‌ను వర్తింప చేయా లని యావత్ ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం కోరుతుంది. సిపి ఎస్‌ని రద్దు చేయడం ఒకరకంగా ప్రభుత్వానికే మేలు. ప్రతి నెల ప్రభుత్వ వాటా కింద సిపిఎస్ ఉద్యోగులకు సుమారు 300కోట్ల రూపాయలు ఎన్‌పిఎస్‌కి చెల్లించాల్సి ఉంటుంది. సిపిఎస్‌ను రద్దు చేస్తే ఆ మేరకు 300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదా అవుతాయి. సిపిఎస్ రద్దువల్ల ఒకే దఫా లో వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యే అవకాశం ఉంది. ఉద్యోగుల వాటా డబ్బులు జిపిఎస్ ఖాతా లోకి సర్దుబాటు చేయవచ్చు. జిపిఎస్ ఖాతా సర్దుబాటు డబ్బులు కూడా రుణరూపేణ ప్రభుత్వానికి అందుబాటులో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ ఆర్టి కల్ 309 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాయిష్టాలపై ఆధార పడి ఉంటుంది. అంటే రాజ్యాంగ రీత్యా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సిపిఎస్‌ను రద్దుచేయాలంటే 1 సెప్టెంబరు 2004 తరు వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు 1980 పెన్షన్ రూల్స్ వర్తింపచేసే జీవోను విడుదల చేయాలి. డిటి ఎకి, పిఎఫ్‌ఆర్‌డిఎకి మధ్య జరిగిన వందల రూపాయల బాండ్ పేపర్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ఎన్‌పిఎస్‌లో జమైన డబ్బులు మూడు రకాలుగా ఉంటాయి. వాటిలో ప్రభుత్వం జమ చేసిన వాటిని ప్రభుత్వ ఖాతాలకు జమ చేయాలి. ఉద్యోగి జమ చేసినవి ఉద్యోగి జిపిఎఫ్ ఖతాలకు జమచేయాలి. మొత్తం జమకు వచ్చిన వడ్డీని ఆయా వాటాల ప్రకారం ఉద్యోగి, ప్రభుత్వ ఖాతాలకు బదలీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసినప్పటికీ ఎన్‌పిఎస్‌లో ఇప్ప టికే జమైన డబ్బులు తిరిగి ఇవ్వడానికి పిఎఫ్‌ఆర్‌డిఎ చట్టం ద్వారా మెలికపెడుతుంది. అయినప్పటికీ ప్రభుత్వం జమ చేసిన డబ్బు ఈవిధంగా తీసుకునే అవకాశం ఉంది. ఉద్యో గికి మాత్రమే ప్రస్తుతం ఎన్‌పిఎస్‌లో తనపేర జమ అయిన డబ్బులు తిరిగి తీసుకునే అవకాశంఉంది. కాబట్టి ఇప్పటి వరకు ఉద్యోగి తరపున ఎన్‌పిఇఎస్‌కు జమ చేసిన ప్రభుత్వ వాటా డబ్బులను ప్రభుత్వం రుణరూపేణ ఉద్యోగి నుంచి ప్రతినెల రికవరీ చేసుకునే అవకాశంఉంది. లేదా ప్రస్తుతాని కి ప్రభుత్వం సిపిఎస్ రద్దుకు ఉత్తర్వులు ఇచ్చి ఎన్‌పిఎస్‌లో ఉన్న ప్రభుత్వ వాటా డబ్బులను ఉద్యోగి రిటైర్మెంట్ తర్వా త ఆయా నిష్పత్తిలో పంచుకోవచ్చు. చనిపోయిన లేదా ఇప్ప టికే రిటైర్డ్ అయిన వారి నుంచి కూడా వాళ్ల పెన్షన్ సెటిల్ చేసినప్పుడు రికవరీ చేసుకునే అవకాశం ఉంది. సిపిఎస్ ఉద్యోగులే కాకా యావత్ మూడు లక్షల ఉద్యోగ, ఉపాధ్యా యులు వారి కుటుంబసభ్యులు, వారి బంధుమిత్రులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న సిపిఎస్‌రద్దు, ఓపియస్ అమలుకై ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభు త్వం వెంటనే తగుచర్యలు తీసుకొని సిపిఎస్‌ని రద్దుచేయా లని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతున్నారు. ●

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

జ్వమండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడ వడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన అవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగిం చడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణదినోత్సవం ప్రారంభించబడింది. 2001 సంవ త్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమే కాకుండా ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహి స్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధార పడి జీవిస్తున్నాం. అనునిత్యం గృహోపకరణాలైన లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతిది ఇంధనంపై ఆధా రపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా జీవన యానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలుసహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు, ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెనవేసుకొని పోయాయి. నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతు న్నాయి. వృథాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్సవం లక్ష్యం. ఇష్టారాజ్యంగా ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం, భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతిఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పొదుపుపై అదుపులేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయే తర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవా ల్సిన అవసరం ఉంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తు న్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతిది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధ నం లేకుండా ఒక్కక్షణం కూడా గడవదంటే అతిశయోక్తికాదు. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపు లేకుండా పెరు గుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. ఒకరకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేదే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరి మాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వశాఖలో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా స్వచ్ఛమైన శిలాజ ఇంధనాల ను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశంచేస్తున్నది. స్వచ్ఛం దంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరిం త ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలనుపెంచడం, తాజా గా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్‌వంటి ఇంధనాలపైమరలడం, అన్ని వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకృతమై ఉంది. ●

# వృద్ధులకు ఇంకా తప్పని క్షయ ముప్పు!

డాక్టర్ బి. రామకృష్ణ

భారతదేశంలో వృద్ధుల జనాభా అనూహ్యమైనరీతిలో విస్తరిస్తోంది. జాతీయ స్థాయిలో యూఎన్‌ఎఫ్‌పీఏ ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం అరవై ఏళ్ల పైబడిన జనాభా శాతం మొత్తం జనాభాలో 2021లో 10.1శాతం వరకు ఉండగా, 2036 నాటికి 15 శాతానికి పెరుగుతుందని అంచనా. శతాబ్ది చివరినాటికి దేశంలోని మొత్తం జనాభాలో 36శాతం వరకు ఉండగా, 2036 నాటికి 15శాతానికి పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యం లో వారి హక్కులను, స్వేచ్ఛా జీవితాన్ని గౌరవించాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యపరంగా వారికి తగిన భద్రత కల్పించవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా క్షయ రోగ వ్యాప్తి వృద్ధుల పాలిట మహమ్మారిగా దాపురిస్తోంది. ప్రతిఏటా 25లక్షల మంది భారతీయులు క్షయ పీడితులవు తున్నారు. రోజూ సగటున వెయ్యిమంది ప్రాణాలు కోల్పో తున్నారు. భారత్‌లోని జాతీయ క్షయ వ్యాప్తి సర్వే 2021 ప్రకారం 55 ఏళ్లుదాటిన వృద్ధుల్లో ప్రతి లక్షమందిలో588 మంది క్షయ పీడితులవుతున్నారని తేలింది. అంటే జాతీయ సగటు వ్యాప్తి 316కన్నా ఇది దాదాపు రెట్టింపు అని చెప్ప వచ్చు. వృద్ధుల్లో క్షయవేగంగా వ్యాపిస్తోందని చెప్పే మొట్ట మొదటి ప్రారంభ సర్వేఇదే. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, అమెరికా ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్, సమన్వయంతో వయోవృద్ధులపై క్షయ ప్రభావం అంచనావేయడమైంది. వయసును బట్టి క్షయ నివారణ మార్గ దర్శకాలను రూపొందించడం అవసరమౌతోంది. క్షయపీడితులైన వయోవృద్ధులను ఇంటర్వ్యూ చేయగా, తమ జీవితయాత్ర అడుగడుగునా క్షయ నివారణ సవాళ్లతో నిండిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. మొదట అంత్యంత తక్కువ స్థాయిలో లక్షణాలు కనిపించాయన్నారు. దగ్గు, అల సట, బరువుతగ్గడం, ఈ లక్షణాలు ఇతర వ్యాధులకు సంబం ధించినవన్న అపోహ పడేవారమని లేదా ఇవి సాధారణ వృద్ధాప్య సమస్యలని భావించేవారమన్నారు. మొత్తం మీద వృద్ధుల్లో క్షయ వ్యాధిని గుర్తించడం చాలా ఆల్యమౌతోంది. ఒకసారి గుర్తించాక వృద్ధుల్లో డయాబెటిక్‌వంటి సహ సం బంధ వ్యాధులతో క్షయనివారణ సంక్లిష్టంగా తయారౌ తోంది. ఔషధాల మోతాదు పెరగడమే కాకుండా దుష్ప భావాల సంభావ్యత మరింత పెరిగిపోతోంది. ఫలితంగా క్రమపద్ధతి లేని చికిత్సతో ఫలితాలు ఫేలవుతున్నాయి. మర ణం కూడా సంభవించే పరిస్థితిఏర్పడుతోంది. కొందరు క్షయ పీడితులైన వృద్ధులు సామాజిక, భావోద్వేగ ఆసరా లేక జీవించడంపై విరక్తి చెందుతున్నారు. వైద్యసేవలు వీరికి అందుబాటులో ఉండడంలేదు. కుటుంబంలో వీరిపై ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు కరవయ్యారు. ఉదాహరణకు గ్రామీణ ప్రాంతాల్లోను, కొండాకోనల్లోను ఎవరి సహాయం లేక తమం తట తాము ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేసుకోవ డానికి ఎన్నో వ్యయ ప్రయాసలు ఎదుర్కోవలసి వస్తోంది. వైద్యపరంగా సరైన సమాచారం వీరికి అందడంలేదు. మౌలిక సౌకర్యాల విషయంలోనూ అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారు. వృద్ధులు కోలుకోవడానికి పుష్టికరమైన ఆహారం అవసరం



కానీ అలా సమకూరే పరిస్థితులు తక్కువ. వీటిన్నింటికీ కారణం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని వారు కోల్పోవడమే. అరవై దాటిన వృద్ధులు చాలావరకు పనిచేయలేని పరిస్థితిలో ఉం టారు. ఏదో కొంతడబ్బు దాచుకోవడం లేదా కుటుంబీకు లపై ఆధారపడడం వల్లనే వారి జీవనం గడుస్తుంది. వృద్ధుల కోసం సాంఘిక సంక్షేమ పథకాలు ఉన్నా వారికి సరిగ్గా అందుబాటు కావడం లేదు. సామాజికంగా వారు ఒంటరివారు కావడం, ఆరోగ్యం లోపించడాన్నిబట్టి ప్రపంచ ఆరోగ్యసంస్థ వృద్ధాప్యాన్ని ప్రత్యేకంగా గుర్తిస్తోంది. ఈ విష యంలో ప్రపంచ దేశాలకు సూచనలు అందిస్తోంది. వృద్ధు ల్లో చాలామంది కావలసిన ప్రయోజనాలకు దూరమవుతు న్నారు. భార్యలు లేదా కుటుంబీకులు కోల్పోయిన ఒంటరి వారవుతున్నారు. తమకు ఏ ఉపయోగం ఉండడం లేదనే ఆందోళన వారిని పీడిస్తుంటుంది. అందువల్ల వృద్ధులకు అప్యాయతతో కూడిన స్నేహపూర్వక క్షయనివారణ చికిత్స లను ఎలా రూపొందించి అందించవచ్చు? వారిని అక్కున చేర్చుకుని ఆసరా కల్పించి చికిత్స అందించే వారు ఎవరు? అన్నప్రశ్న ఎదురవుతున్నాయి. మొదట వారిలో క్షయవ్యాధిని దూరం చేయడం తక్షణ కర్తవ్యం. చిన్నచిన్న రుగ్మతల నివార ణతో పాటు మానసికంగా భౌతికంగా ఆరోగ్యపరంగా పటి ష్టంగా ఉండేలా బహుముఖ ఆరోగ్య భద్రత చేకూర్చాలి. దీనివల్ల ఆనారోగ్య సమస్యల నివారణకు అనేక మంది వైద్యులను ఆశ్రయించేపరిస్థితి వృద్ధులకు తగ్గుతుంది. వృద్ధు ల్లో క్షయపట్ల వైద్యపరమైన అవగాహన పెంపొందేలా అన్ని స్థాయిలో వైద్యనిపుణులు బాధ్యతలు తీసుకోవాలి. వృద్ధుల్లో వ్యాధిని గుర్తించడానికి కఫాన్ని సేకరించే పద్ధతి సమర్థంగా అభివృద్ధి చెందాలి. ఆయా సౌకర్యాలు ఇవన్నీ విస్తృతంగా కల్పించివారిని ప్రత్యేకంగా సంరక్షించేలా చూడాలి. వృద్ధుల్లో క్షయవ్యాధిని గుర్తించి మెరుగైన వైద్యచికిత్స కోసం స్పష్ట మైన మార్గదర్శకాలు అందించే సాంకేతిక, కార్యచరణ నిబం ధనలు అమలు చేయాలి. ఉదాహరణకు నమూనాలసేకరణ నిబంధనలు, సహసంబంధ వ్యాధులపై సమగ్ర అంచనా, ఔషధ మోతాదు సర్దుబాటు, ఇలాంటివన్నీ అభివృద్ధి చేయా ల్సిన అవసరం ఉంది. క్షయపీడిత వృద్ధుల ఫలితాలను బట్టి సామాజిక ఆర్థిక అవసరాలను తీర్చే ఆసరా కల్పించాలి. ఔషధాలను నేరుగావారికి ఇళ్లకే చేర్చలాచూడాలి. వయసుబట్టి ప్రతిస్పందించే తోటివారి మద్దతువృద్ధులకు చాలాఅవసరం. వయసు గ్రూపుల వారీగా క్షయవ్యాప్తి ఎలా ఉందో నిర్ధారిం చడానికి సరైన డేటా సేకరణ అవసరం. ఈడేటాలో వృద్ధు లను వేరే గ్రూపుగా చేర్చాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థఅంచనాల ప్రకారం 2006లో ప్రపంచంమొత్తం దాదాపు 1.5మిలియన్ మంది క్షయవ్యాధి వల్లనే చనిపోయారు. ఇది కాకుండా హెచ్ ఐవితో టిబి 2 కలిసి మరో2,00,000 మంది చనిపోయా రు. ఒక్క అమెరికాలోనే 2007లో మొత్తం 13,293 టీబీ కేసులు నమోదయ్యాయి. అయితే అమెరికాలో జాతీయ స్థాయిలో క్షయ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడంతో గత పదేళ్లలో అక్కడ క్షయ కేసులు తగ్గుముఖం పట్టాయి. వాస్త వానికి 1953లో జాతీయస్థాయిలో నమోదు చేపట్టిన తరు వాత2007లో క్షయపీడితుల సంఖ్యతగ్గింది. అయితే వృద్ధు ల్లో మాత్రం విచక్షణారహితంగా టిబికేసులు పెరుగుతున్నా యి వృద్ధుల్లో టిబిలక్షణాలు స్వల్పంగాలేదా అదృశ్యంగా ఉండటంతో మొదట్లోనే గుర్తించడం కష్టమవుతోంది. యువ కులతో పోల్చి చూస్తే వృద్ధుల్లో టిబి మరణాల రేటు ఆరు రెట్లు ఎక్కువగా ఉంటోంది. వృద్ధుల్లో టిబిసమస్యను పరి ష్కరించలంటే వ్యాధి గుర్తింపు పట్ల అవగాహన కల్పించాలి. వృద్ధుల్లోని టిబి కేసుల్లో మూడొంతులు శ్వాసకోశానికి సం బంధించే ఉంటాయి. ఎముకలు, కీళ్లతో సహా ముఖ్యంగా వెన్నుపూసకు, జననేంద్రియ మార్గాలకు సోకే టీబీ కేసులతో పాటు ఊపిరితిత్తు క్షయవ్యాధి సర్వసాధారణం. క్షయను ని యంత్రించడానికి ఆరోగ్యరంగాన్నిప్రక్షాళన చేయాల్సిన అవ సరముంది. ప్రాథమిక ఆరోగ్యభద్రతను ఇందులోచేర్చాలి. ●

# ప్రజావాక్కు



### మహాలక్ష్మితో మహిళల ఆనందం

తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభు త్వం'మహాలక్ష్మి'పేరిట ఆర్టీసీబస్సులలోమహిళలకు వయ స్సుతో నిమిత్తం లేకుండా ఉచిత ప్రయాణం కల్పించడం లో మహిళలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. నగరాల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు ఈ సౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్నారు. గ్రామాలలో గత ప్రభుత్వం నుంచి రోడ్లు నిర్మించినను, ఆదాయం రావడం లేదని ఆర్టీ సీ బస్సులను రద్దుచేయడం జరిగింది. దీనివలన గ్రామీణ ప్రజలు చాలాఇబ్బందులు పడుతూ మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అధిక రేట్లు చెల్లించి ప్రయా ణం కొనసాగించారు. కావున నూతన రాష్ట్ర ప్రభుత్వం రద్దు కాబడిన బస్సులను నడిపితే గ్రామీణ మహిళలు, విద్యార్థినిలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడం వలన మహాలక్ష్మి పథకానికి పరిపూర్ణత ఏర్పడుతుంది.

-కీర్తన, హైదరాబాద్

### ప్రజాస్వామ్య పునరుద్ధరణ

కాశ్మీర్ విషయంలో సుప్రీం సముచితమైన తీర్పు ఇచ్చింది. అయితే75యేళ్లభారత స్వాతంత్రఅధ్యాయంలో చాలావరకు కాశ్మీర్ అస్థిరతను హింసను ఎదుర్కొన్నది. అయితే ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఆర్టికల్ 370 అనేది కాశ్మీ ర్‌కి సంబంధించిన రాజ్యాంగ పరిషత్తు అమలులో ఉన్న ప్పుడుఅవిమాత్రమే అనిగుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడు ఆర్టికల్ 370అనేది ఎరత వరకు అవసరం అనేప్రశ్న ప్రభుత్వాలు అనుసరించిన ఊగి సలాట విధానాల వల్లనే కాశ్మీర్ ప్రజలు అస్థిరతనుద్వేషం భావనను కలిగిఉన్నారు. అయితే ఇప్పుడు అక్కడ జరగవలసింది ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌర పరి పాలన, ఉపాధి అంతేకాదు ప్రకృతిని హరించని అభివృద్ధి.

-భారత అవినాష్, జనగామా

### రాజకీయాల్లో అభిమానం చాలదు

పవన్ కల్యాణ్ సొంత రాష్ట్రంలో సొంత ఊళ్లో ఘోరంగా ఓడారు. అక్కడ చాలక తెలంగాణకు వచ్చి ఇక్కడా పోటీ చేశారు. ఇక్కడ అలాంటి పరాజయమే ఎదురైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పవన్ కల్యాణ్‌కు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. హీరో ఇమేజ్ ఉంది. యువతకు ఆయన అంటే విపరీతమైన క్రేజ్. అయినా ఇవేమీ ఆయనను రాజకీయాల్లో హీరోగా నిలబట్టలేకపోయాయి.

-మిథునం, హైదరాబాద్

### తీర్పు సబబే

జమ్మూకాశ్మీర్, భారతదేశ స్వాతంత్ర్యం నుండి అనుభవించిన 370 ప్రకరణ, 2019 ఆగస్టు 5నాడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తో చనిపోయిన తదుపరి ప్రతిపక్షాలు చుట్టూ చేరి తిరిగి జీవం పోస్తుందనే నమ్మకంతో ఉండినప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో 11/12 నాడు అంతిమ సంస్కారాలు జరిగాయి. అటు జమ్మూ కాశ్మీర్ నాయకులు ఇటు దేశ ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టి జమ్మూ కాశ్మీర్‌ను దేశ రాష్ట్రాల ప్రజలకు దూరం చేయడానికి పూనుకు న్నాయి. భారతదేశ ప్రగతి, అభివృద్ధి పథకాలు 370 ద్వారా కాశ్మీర్ ప్రజలకు అందకుండా దేశ ప్రజలకు దూరం చేసి వారిని ఒంటరిని చేయాలని, పాకిస్థాన్‌తో కలిసి మెలిసి ఉండాలని ఇన్నాళ్లు ప్రతిపక్షాలు వేర్పాటువాదులు కృషి చేస్తూ వచ్చారు. దీనివల్ల నష్టపోయేదీ పార్టీలు కాదు కానీ స్థానిక ప్రజలే. అంతేకాకుండా ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి సాధించుకొని అఖండ కాశ్మీర్‌గా మార్చుకోవాలి. దానిని మోడీ ప్రభుత్వం తప్ప ఎవరికీ సాధ్యంకాదు అని ప్రజల భావం.

-డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, నల్గొండజిల్లా

### రైతులను ఆదుకోవాలి

ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ రైతులకు భారీ నష్టా న్ని కలిగించింది. వరి, అరటి, మొక్కజొన్న, ఉద్యాన పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికి అందివచ్చి కల్లాల్లో ఉన్న పంటలు నీటమునిగి రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చాయి. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరి హారం, మద్దతు ధర అందించి విత్తనాలు, ఎరువులను సబ్సిడీలపై రైతులకు అందించాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

### అందుకే ఓడించారు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిం డర్ ధరను తగ్గించలేకపోయింది. రూ.400 ఉండేదాన్ని దశల వారీగా పెంచుతూచివరికి 1200ల వరకుతీసుకొచ్చింది. పెట్రో లు ధరకూడా అలానే పెంచుతూవచ్చింది. 2014లో లీటరు 60 రూపాయలు ఉండేది. ఇప్పుడు వంద రూపాయలు దాటిపో యింది. వీటితోపాటు నిత్యావసర ధరలు కూడా బాగా పెరిగిపో యాయి. 9ఏళ్ల నుంచి ధరలను విపరీతంగా పెంచేసి పేద, మధ్యతరగతి ప్రజలను చావగొట్టి పడేసిన కేంద్ర పాలకులు తెలంగాణకు వచ్చి అన్ని ధరలు తగ్గిస్తామని ప్రచారం చేశారు. ఓట్ల కోసమే అని ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మధ్యప్రదేశ్ సిఎంగా మోహన్ యాదవ్ ప్రమాణం

## వేడుకలకు హాజరైన ప్రధాని మోడీ, అమిత్‌షా ప్రభృతులు



**భోపాల్, డిసెంబరు 13:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ ప్రమాణస్వీకారం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా ఇతర ముఖ్యనేతలందరూ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ మంగుభాయ్‌పటేల్ మోహన్ యాదవ్‌తోపాటు ఇద్దరు డిప్యూటీలు రాజేంద్రశుక్లా, జగ్‌దీష్ దేవ్‌డాలతోకూడా ప్రమాణం చేయించారు. ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గంనుంచి ఎన్నికయిన యాదవ్ శివరాజ్‌సింగ్‌ప్రభుత్వంలో కూడా మంత్రిగా పనిచేసారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలుండటమే కాకుండా ఒబిసి కేటగిరీకి చెందిన వ్యక్తికావడంతో హైకమాండ్ యాదవ్‌నే ఎంపికచేసింది. రాష్ట్ర జనాభాలో 48శాతం ఒబిసిలే ఉన్నారు. 58 ఏళ్ల మోహన్ యాదవ్ 2013లో ఇదే నియోజకవర్గంనుంచి మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తిరిగి 2018లో ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గంనుంచే మళ్లీఎన్నికయి చౌహాన్‌ప్రభుత్వంలో మంత్రిగాపని చేసారు. 20 ఏళ్లపాటు కమలం పట్టులో నడిచిన మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేకతను కూడా జయించి మళ్లీ పార్టీ భారీ మెజార్టీతోగెలిచిఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. 230 స్థానాల్లో 163 స్థానాలు గెలిచింది. చౌహాన్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించకపోవడంతోపాటు నరేంద్రమోడీ ప్రతిష్ట, పలుకుబడినే ఈ సారి ఎన్నికల్లో పార్టీ విజయానికి దోహదంచేసిందని చెపుతున్నారు. నాలుగు పర్యాయాలు సిఎం అయిన చౌహాన్ పాపులారిటీతోపాటు సంక్షేమపసథకాలు, ప్రత్యేకించి లాడ్లీ బెహనా ఎన్నికల్లో కీలకపాత్రపోషించాయి. మొత్తం మూడురాష్ట్రాల్లోను సిఎంలను కొత్త ముఖాలనే బిజెపి పరిచయం చేసి పెద్ద సాహసమే చేసింది. చౌహాన్ స్వయంగా యాదవ్ పేరును ముఖ్యమంత్రిగా ప్రతిపాదించారు.

ప్రమాణస్వీకారంలో ప్రధాని మోడీ, మాజీ సిఎం చౌహాన్‌తోపాటు బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, యుపిసిఎం యోగి ఆదిత్యానాథ్, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, ఉత్తరాఖండ్ సిఎం పుష్కరధామి, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, నితిన్ గడ్కరీలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాణస్వీకారానికి ముందు యాదవ్ భోపాల్ దేవాలయాన్ని సందర్శించారు. రాజా విక్రమాదిత్య పట్టణానికి చెందినవాడినని ఈ పట్టణం సుపరిపాలనకు నిదర్శనమన్నారు. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాల సమక్షంలో ప్రమాణ స్వీకారంచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పాలనలో విద్య, ఆరోగ్యం, ఉపాధికల్పనరంగాల్లోను, అభివృద్ధిప్రాజెక్టులపైనా తమ ఫోకస్ ఉంటుందని అన్నారు. ఇక కార్యక్రమంలో డిప్యూటిసిఎం రాజేంద్ర శుక్లా, జగ్‌దీష్ దేవ్‌డాలు కూడా ప్రమాణం చేసారు. సామాజికవర్గాల సమతుల్యతలో భాగంగా వీరిద్దరిని ఎంపికచేసారు.

దేవ్‌డా మల్హాఘర్ నియోజకవర్గంనుంచి 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. దేవ్‌డా ఎస్సీ కేటగిరీ నాయకుడు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1990నుంచి ఆయన గెలుస్తూ వచ్చారు. చౌహాన్‌ప్రభుత్వంలో మంత్రిగాకూడాపనిచేసారు. 2020లో కొన్ని నెలలపాటు ఎంపి స్పీకర్‌గా కూడా కొనసాగారు. ఇక రాజేంద్ర శుక్లాపరంగాచూస్తే రేవాస్థానంనుంచి ఐదోసారి 21 వేల ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. వింధ్యప్రదేశ్‌ప్రాంతంలో శక్తివంతమైన బ్రాహనమణ నేతగా ఎదిగారు. కాంగ్రెస్‌కు పట్టున్న ఈ ప్రాంతంలో ఈసారి బిజెపి గెలిచింది. 59 ఏళ్ల శుక్లా మంత్రిగా అనేక పోర్టుఫోలియోలు నిర్వహించారు. కీలకమైన పరిశ్రమలు, విద్యుత్ శాఖలు కూడానిర్వహించారు.



# ఛత్తీస్‌గఢ్ సిఎంగా విష్ణుదేవ్ ప్రమాణం

## మరో ఇద్దరు డిప్యూటీలు కూడా..

**ఛత్తీస్‌గఢ్, డిసెంబరు 13:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్‌సాయి బుధవారం ప్రమాణ స్వీకారంచేసారు. ఆయనతోపాటే డిప్యూటి సిఎంలుగా అరుణ్‌సావో, విజయ్‌శర్మలు కూడా ప్రమాణస్వీకారం చేసారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వీరితోప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి చీఫ్ జెపినడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, అసోం సిఎం హిమంతబిశ్వశర్మ, మాజీ సిఎం భూపేష్ భాగెల్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన నేత విష్ణుదేవ్ సాయి ఎంపికప్రధాని కనుసన్నల్లోనే జరిగింది. గిరిజన జనాభా ఎక్కువ ఉన్నందున గిరిజనుడే ముఖ్యమంత్రి అయితే సజావుగా ఉంటుందని ప్రధాని సూచించారు. పార్టీకూడా మొత్తం 14 స్థానాల్లోను గెలిచింది. గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉన్న సుర్గుజా ప్రాంతంలో 14స్థానాలు గెలిచింది. బస్తర్‌జిల్లాలో 12స్థానాల్లో ఎనిమిదింట గెలిచింది. ఇక విష్ణుదేవ్ డిప్యూటీల్లో ఒకరయిన ఆరుణ్‌సావో ఇతర వెనుకబడిన తరగతుల నాయకుడు. విజయ్‌శర్మ బ్రాహ్మణవర్గానికి చెందినవారు. 15 ఏళ్లపాటు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగాపనిచేసిన రమణ్‌సింగ్‌ను రాష్ట్ర స్పీకర్‌గా ప్రకటించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఆయన కీలక భూమిక పోషిస్తారని, రాజ్‌పూత్ వర్గానికి చెందినవారుకాడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆయన అవసరం ఎంతో ఉంటుందని పార్టీ భావించింది. కొత్త ఎంపికలనుంచి ఎలాంటి ముఠా పోరులేకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలు తీసుకుంది. బిజెపి విష్ణుదేవ్‌సాయి, అజిత్‌జోగిలు ఛత్తీస్‌గఢ్‌లోని మొదటి గిరిజన ముఖ్యమంత్రులుగా చెప్పుకోవచ్చు. అయితే జోగి గిరిజనుడు కాదన్న కోర్టు వ్యాజ్యాలు నడుస్తున్నాయి.

అజిత్‌జోగి ఎస్టీ హోదాను ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో సవాల్‌చేసారు. దీనితో హైకోర్టు ఒకకమిటీ ఏర్పాటు చేసి ఈ అంశాన్ని పరిశీలించాలని ఆదేశించింది. దీనివల్ల ఇపుడు రాష్ట్రంలో ఏకైక గిరిజన ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్ నిలిచారు.




## టిఎంసి మాజీ ఎమ్మెల్యే, వ్యాపారుల ఇళ్లపై ఐటి సోదాలు

**కోల్‌కత్తా, డిసెంబరు 13:** టిఎంసి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఇల్లు ఇతర ప్రాంతాల్లో ఆదాయపు పన్నుశాఖ అధికారులు విస్తృత సోదాలునిర్వహించారు. సోదాలు అసన్‌సోల్, దుర్గాపూర్, రాణిగంజ్ ప్రాంతాల్లో ఈసోదాలునిర్వహించారు. కొన్నేళ్లనుంచి తన వ్యాపారాలకు సంబంధించి ఆయన ఆదాయపు పన్నులు కట్టడంలేదని అధికారులు పేర్కొన్నారు. దుర్గాపూర్‌కు ముందురోజే చేరుకున్న ఐటి అధికారులు ఈ వ్యాపారులు, మాజీ ఎమ్మెల్యే ఇళ్లు సంస్థలపై దాడులు నిర్వహించారు. బ్యాంకు నివేదికలు, వివిధ కీలక పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. ఇతర స్థిరాస్తుల వివరాలను కూడా ఆరా తీస్తున్నట్లు తేలింది. టిఎంసి మాజీ ఎమ్మెల్యే సోహ్రాబ్ ఆలీ ఇతర వ్యాపార వేత్తలు భారీ ఎత్తున పన్ను ఎగవేతకు పాల్పడుతున్నట్లు తేలింది. కొన్నేళ్లుగా అసలు పన్నులే చెల్లించడంలేదని ఐటి అధికారులు గుర్తించారు. కేంద్ర దళాల సిబ్బందిని భారీ ఎత్తున మొహరింపచేసారు. సోదాలు జరుగుతున్న అందరి ఇళ్లవద్దకూడా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కనిపించారు.

# ఇజ్రాయెల్‌కు ఎదురుగాలి మొదలైంది: జోబైడెన్



**వాషింగ్టన్, డిసెంబరు 13:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వరం మారింది. ఆయన కఠిన పదజాలంతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్య సహా ప్రపంచవ్యాప్తంగా మద్దతు ఉందని, కానీ క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా విచక్షణా రహితంగా చేస్తున్న బాంబింగే దీనికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డంపడుతోందన్నారు. అక్కడి ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది. నెతన్యాహు ఓ నిర్ణయం తీసుకోవడానినన అక్కడి ప్రస్తుత అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది. కొన్ని విషయాలను బిబి (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకొంటాడని నేను అనుకొంటున్నాను. కానీ ఆయన వార్ కేబినెట్, నేషనల్ సెక్యూరిటీ మినిస్టర్ బెన్ గ్వీర్ ఎంత వరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను. ఆయనతో ఇప్పటికే పలు మార్లు మాట్లాడాను. ఇజ్రాయెల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది. కానీ ఆ దేశానికి ఐరోపా, ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు మద్దతు ఉంది. వారు గాజాలో జరుపుతున్న విచక్షణా రహిత బాంబింగ్ కారణంగా ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవడం మొదలైంది అని వ్యాఖ్యానించారు. అమెరికాపై 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయెల్ పెద్దగా నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు.

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య అభిప్రాయభేదాలు మరోసారి బయటపడ్డాయి. తాజాగా బైడెన్ బహిరంగ వ్యాఖ్యలు ఈ విషయాన్ని చెబుతున్నాయి. మరో వైపు అమెరికా ప్రతిపాదించిన యుద్ధానంతర ప్రణాళికను నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమ దేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది.

# ఆ నలుగురు ఎవరు?



**న్యూఢిల్లీ, డిసెంబరు13**

పార్లమెంటులోపల బయట భయ బ్రాం తులకు గురిచేసిన దుండగులు ఎవరు? కట్టుదిట్టమైన వ్యవస్థ ఉన్నప్పటికీ పొగ గొట్టాలతో సభలోనికి ఎలా వచ్చారనే విషయం మిస్టరీగా మారింది. లోక్‌సభలో కొందరు దుండ గులు చొరబడి ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయం లోనే ఓ వ్యక్తి గ్యాలరీ నుంచి కిందకు దూకుతూ నినాదాలు చేయగా .. మరోవ్యక్తి ఒకరకమైన పొగను వదలడం కలవరం సృష్టించింది. ఇదే సమ యంలో పార్లమెంటు బయట మరోసారి ఇద్దరు దుండగులు ఈ తరహాలోనే ఆందోళనలు చేశారు. వీరందర్నీ అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లోక్‌సభ లోపల పట్టుబడిన వారు కర్ణాటకు చెందిన సాగర్ శర్మ, మనో రంజన్‌గా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిద్దరూ మైసూర్‌కు చెందిన వారని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. పార్లమెంటు బయట నిరసన చేసిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక మహిళ కూడా ఉన్నారు. రంగురంగుల పొగను వెదజ ల్లుతూ ఆందోళనకు దిగిన వీరిద్దరినీ ట్రాన్స్‌ఫోర్టు భవనం ముందు పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. ఈ ఘటనలో పాల్గొన్నమహిళ హరియాణ లోని హిసార్‌కుచెందిన నీలం(42) కాగా, మరోవ్యక్తి మహారాష్ట్ర లాతూర్‌కుచెందిన ఆమోద్ శిందే(25)గా వెల్లడించారు. పార్లమెంట్‌లోపల, వెలుపల జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం దర్యాప్తు చేస్తుందని అధికారులు వెల్ల డించారు. లోపలికి చొరబడిన ఇద్దరు వ్యక్తులు ఓ ఎంపీ సిఫార్సుతోనే వారిద్దరు లోనికి చేరినట్లు తెలుస్తోంది. అయితే కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ వాయువు వెదజల్లే గొట్టాలను ఎలా తీసుకెళ్లరనేది మిస్టరీగా మారింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమే అని పలువురు ఎంపీలు అభి ప్రాయ పడుతున్నారు.

## ‘ఆ పొగ గొట్టాన్ని లాక్కొని .. బయటపడేశా’

**న్యూఢిల్లీ,డిసెంబరు13:** బుధవారం లోక్‌సభలో ఇద్దరు దుండగులు గందరగోళం సృష్టించారు. వారు వెంట తెచ్చిన వస్తువులు విడుదల చేసిన గ్యాస్ సభ అంతా ఆవరించింది. సభా కార్యాకలాపాలు జరుగుతోన్న సమయంలో లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు రావడం తీవ్రకలకలం రేపింది. వారిని అడ్డుకోవడంలో కాంగ్రెస్ ఎంపీ గుర్జీత్ సింగ్ ఆజ్లా చాకచక్యంగా వ్యవహరించారు. ఆయన ఒక దుండగుడి వద్ద ఉన్న పొగ గొట్టాన్ని స్వాధీనం చేసుకున్నారు. సభలోకి దూసుకొచ్చిన వ్యక్తి చేతిలో ఉన్న వస్తువు నుంచి పసుపు రంగు గ్యాస్ వెలువడింది. అతడినుంచి లాగి దానిని బయటకు విసిరేశారు. ఈఘటన అతి పెద్ద భద్రతా వైఫల్యం’ అని గుర్జీత్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ఎంపీలు పరుగుదీశారు. మరికొందరు ఆ దుండగులను పట్టుకున్నారు. అనంతరం భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈఘటనపై పలువురు ఎంపీలు, నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభలో భద్రతా వైఫల్యానికి సంబంధించిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# హమాస్ దళాల జలసమాధి

## గాజా సొరంగాల్లోకి సముద్రపు నీరు!



**జెరుసలెం, డిసెంబరు 13:** హమాస్ దళాలను గాజా సొరంగాల్లోనే జలసమాధి చేసే వ్యూహాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అమలు చేయడం మొదలుపెట్టింది. దీనిలో భాగంగా గాజా మెట్రోగా పిలిచే హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటి విడుదలను మొదలుపెట్టింది. ఈ ప్లాన్ తొలిదశ లోనే ఉందని అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. వీటిల్లో నీరు నింపే ప్రణాళిక పూర్తికావడానికి కొన్ని వారాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ దెబ్బకు హమాస్ దళాలు నక్కిన ఛాంబర్లు, బందీలను దాచిన ప్రదేశాలు, ఆయుధాగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని భావిస్తున్నారు. కాకపోతే గాజాలోకి వచ్చి చేరే సముద్రపు నీరు కారణంగా ఇక్కడి మంచి నీటి వనరులు దెబ్బతింటాయనే ఆందోళనలు ఉన్నాయి. ఇజ్రాయెల్ దళాలు ఈ సొరంగాలను దెబ్బతీయడానికి భారీగా బంకర్ విధ్వంసక బాంబుల వినియోగం, రసాయన ద్రవాల వినియోగం, శునకాలను, రోబోలను, డ్రోన్లనుపంపడం వంటి ఆప్షన్లను పరిశీలించాయి. తాజాగా ఐడీఎఫ్ చీఫ్ హెర్జి హల్వీ మాట్లాడుతూ, సొరంగాలను నీటితో నింపడం మంచి వ్యూహం అని వ్యాఖ్యానించారు. అంతకు మించి వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. ఇప్పటికే ఐదు భారీ పంపులను గాజా వద్దకు తరలించినట్లు కథనాలొచ్చాయి. మరోవైపు ఈ వ్యూహంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్పందిస్తూ, ‘ఆ సొరంగాల్లో బందీలెవరూ లేరనే వాదనలు ఉన్నాయి. కానీ నేను దానిని ధ్రువీకరించలేను. ప్రతి పౌరుడి మరణం విషాదకరమే. ఇజ్రాయెల్ మాటలకు చేతలకు పొంతన ఉండాలని కోరుకుంటున్నాను’ అని పేర్కొన్నారు. గాజా నుంచి ఈజిప్ట్‌లోకి సొరంగాలు తవ్వడం ఇక్కడి వ్యాపారులకు పరిపాటి. 2015లో గాజాపట్టీ-సినాయ్ ద్వీపకల్పన మధ్య సొరంగాలను ధ్వంసం చేసేందుకు ఈజిప్ట్ సైన్యం మధ్యధరా సముద్రం నీటిని వీటిల్లోకి వదిలింది. గాజా సరిహద్దుల్లోని సుమారు 14 కిలోమీటర్ల మేర భారీ పైపులతో నీటిని పంప్ చేశారు. ఆ తర్వాత ఈ సముద్ర నీటిని చేపల పెంపకానికి వాడారు. ఈ చర్యను అప్పట్లో చాలా పాలస్తీనా గ్రూపులు తీవ్రంగా ఖండించాయి. కానీ ఆ ప్రాంతంలోని నేల దెబ్బతిందన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ చర్య లక్షల మంది పాలస్తీనా వాసుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు 2016లో ఓ నివేదిక పేర్కొంది. తాము ఇజ్రాయెల్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు సిసి అప్పట్లో తెలిపారు.

# 3నెలల నుంచే పాసులకోసం యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబరు13:** లోక్‌సభలో కొందరు దుండగులు చొరబడి ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. దీనిపై కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సభా కార్యకలాపాలు జరుగుతున్న వేళ లోక్‌సభ లోకి దుండగులు దూసుకురావడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీంతో స్పీకర్ ఓం బిర్లా విజిటర్స్ పాస్‌ల జారీపై నిషేధం విధించారు. సందర్శకులుగా వచ్చిన వ్యక్తులే ఈ ఘటనకు పాల్పడడంతో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎవరైనా పార్లమెంట్‌ను సందర్శించాలనుకుంటే.. వారి నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యుడి పేరు మీద అభ్యర్థన చేసుకోవాలి. మొదట ఎంపీలు ఈ అభ్యర్థన చేసుకున్న వ్యక్తులు సమర్పించిన గుర్తింపు కార్డులు తనిఖీ చేస్తారు. భద్రతా పరమైన పరిశీలన కూడా ఉంటుంది. అలాగే పార్లమెంట్ కార్యాకలాపాలు వీక్షించేందుకు మూడు అంచెల భద్రతా వ్యవస్థను దాటాలి.

పార్లమెంటు ప్రవేశ ద్వారం వద్ద మోహరించిన సిబ్బంది. ఎలక్ట్రానిక్ యంత్రాల ద్వారా కఠినమైన భద్రతా తనిఖీ తర్వాతే వారు లోపలికి వెళ్తారు. ప్రస్తుతం విజి టర్స్ గ్యాలరీనుంచి సభలోకిదూకిన ఇద్దరు దుండ గులది కర్ణాటక అని పోలీసు వర్గాలు వెల్లడించాయి. వారివద్ద బిజెప్జి ఎంపి ప్రతాప్ పేరు మీద జారీ అయిన పాస్‌లు ఉన్నాయని తెలిపాయి. దీంతో ప్రస్తుతం ఆయనపై విమర్శలు వ్యక్తం అవు తున్నాయి. ఆయను ప్రశ్నించాలని, భద్రతా ఉల్లం ఘనకు పాల్పడిన దుండగులు ఆయనకు తెలిసి ఉండొచ్చని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఒకవేళవారు ఆయనకు తెలిసి ఉండ కపోతే. పాస్‌లు ఎలా జారీచేశారని ప్రశ్నించారు. బాధ్యతారాహిత్యం క్షమార్హమైంది కాదన్నారు. ఈ విమర్శల నేపథ్యంలో ప్రతాప్ సింహా.. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, తన వాదన వినిపించినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. కొత్త పార్లమెంట్ వీక్షిస్తామనే వంకతో వారు పాస్‌లు పొందినట్లు తెలుస్తోంది. వారు మూడు నెలలపాటు ప్రయత్నించి పొందినట్లు తెలుస్తోంది. ఈ రోజుకు ముగ్గురు వ్యక్తులకు ఈ ఎంపీ పాస్‌లపై సంతకాలు చేశారని, అందులో ఒకరు మహిళ అనిసం బంధిత వర్గాలు వెల్ల డించాయి. అయితే ముందుగా పాస్‌లో ప్రస్తా వించ కుండా ఆ మహిళ బిడ్డతో రావడంతో ఆమె తిరిగి వెనక్కి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆమెకు ఈ దుండగులతో ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ సం.70/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 11.12.2023

అనకాపల్లి జిల్లాలో రూ.32.00 లక్షల మొత్తంతో (R&B) డివిజన్‌లో 01 పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరుతున్నారు. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేదీ, సమయం: 16.12.2023 మ.3.00 గం. నుండి 23.12.2023 మ.3.30 గం. వరకు, బిడ్స్ దాఖలుకు చివరి తేదీ, సమయం: 16.12.2023 మ.3.30 గం. నుండి 23.12.2023 మ.3.30 గం. వరకు, టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 23.12.2023 సా.4.00 గం., ప్రైస్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 26.12.2023 ఉ.11.00 గం. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), విశాఖపట్నం @ అనకాపల్లి

DIPR.No.12019/CL/Advt/1/1/2022-23, తేది: 13.12.2023

భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

రిఫ : BDL/CC/OT/GT/005/2023-24 తేది: 14.12.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

పోటీగా బిడ్డింగ్‌ను ఆహ్వానిస్తూ

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో. |
|---|---|---|---|
| 1. | 65590 | Engineering Procurement and Construction పద్ధతి ద్వారా నాలుగు యూజర్ స్థానాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుట | 647.39 కోట్లు |

తదుపరి వివరాల కొరకు https://bdltenders.abcprocure.com, వెబ్‌సైట్ దయచేసి దర్శించండి. డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్ లైన్ టెండర్ల ఎంపిక చేసుకోండి, బిడ్స్‌ను ఆఫ్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయాలి. "ఏ సవరణ అయినా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది మరియు వార్తా పత్రికలలో కాదు."

• బిడ్డర్లు BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.php లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు వ్యాపారాభివృద్ధికి దరఖాస్తు చేసుకోవలసినదిగా అర్థించడమైనది.

అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)

pnb Housing Finance Limited Ghar Ki Baat

అనుబంధం-IV-A
ఇ-వేలం- స్థిరాస్తి/ల యొక్క బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ద్వారా చదువదగు రూల్ 8(6) నిర్దేశిత ఇ-వేలం-స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

సమోదిత కార్యాలయం : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్స్ : 011-23357171, 23357172, 23705414, వెబ్ : www.pnbhousing.com.

బ్రాంచి కార్యాలయం : సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అల్లెన్ సొల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A యందు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D యందు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను, (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసికొని యున్నారు మరియు దిగువ తెలుపబడిన వివరముల ప్రకారం "ఏది ఎక్కడ" ఉందో అక్కడే, ఏది ఎలాగుందో అలాగే, మరియు ఏదైతే ఉందో దానినే ప్రాతిపదికన అధీకృత అధికారిచే వేలం ద్వారా విక్రయించబడును. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నోటికి సవరింపబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం (వేలానికి సంబంధించిన) M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్ యందు ఇవ్వబడిన లింకును వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం. /రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత /హామీదారు(లు) / చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ చేయబడుచున్న మొత్తం & తేది (B) | స్వాధీనత తరహా (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరములు (D) | రిజర్వు వెల (RP) (E) | EMD (RP యొక్క 10%) (F) | బిడ్ సమర్పణకు చివరి తేది (G) | బిడ్ ఇంక్రిమెంటల్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేది మరియు సమయం (I) | వేలం తేది మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/VSKP/0217/351442 గోదావరి వ్యూయల్ పాయింట్ (రుణ గ్రహీత) /హరి బాబు దోకలా/లోకేశ్వరి దోకలా (సహ-రుణగ్రహీత) B.O: విజయవాడ | రూ. 29,04,516.58 23-07-2021 తేదీ నాటికి | (భౌతిక) | విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విశాఖపట్నం మహానగర మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం యొక్క సర్వే నం.64/8బి కవర్ అయిన LP నం.23/1996 ప్రకారం హుడాచే ఆమోదింపబడిన లే అవుట్ ప్లాట్ నం.245 కలిగిన, 267 చ.గజాలు లేదా 223.24 చ.మీటర్ల యొక్క విస్తీర్ణం కొలతలు గలిగిన స్థలంలో భూమి అది మొత్తం అంతా, సరిహద్దులచే : తూర్పు : 40 అడుగుల రోడ్. దక్షిణం : ఇతరుల ఆస్తి. పడమర : ప్లాట్ నం.244. ఉత్తరం : ప్లాట్ నం.246. | రూ. 49,03,000/- | రూ. 4,90,300/- | 29.12.2023 ఉ.11.00గం. నుండి సా.5.00గం. లకు | రూ. 10,000/- | 20.12.2023 ఉ.11.00గం. నుండి సా.5.00గం. లకు | 30.12.2023 ఉ.11.00గం. నుండి మ.1.00గం.కు | * నిల్/ తెలియదు |

దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A వర్తించే తగు వ్యయములు, ఖర్చులు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం. K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి యుంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/ బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో వాటిని తామే స్వయంగా తెలుసుకోవలసి యుంటుంది.

(1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL యొక్క అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజెక్షన్ గానీ లేదు. మరియు స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులు వాటి స్టేటస్ కాలమ్ నం.K లో పేర్కొనబడినవి. (2) కాలమ్ నెం.K లో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో, వానిని పర్యవేక్షించుకొనగలరు. కానీ టైటిల్ యొక్క డాక్యుమెంట్ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా ఆఫర్లు ఇచ్చే మునుపు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకున్నూ లభ్యంగా గలదు. బిడ్డర్లు బిడ్ ఫారమ్‌తోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. (3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9 (3) నిబంధనలను అనుసరించి, బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావత్తును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితో సహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చట్టబద్ధంగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన మీదట మాత్రమే సేల్ నిర్ధారించబడుతుంది. మిగతా 75% మొత్తం కొనుగోలుదారునకు సేల్ కన్‌ఫామ్ చేసిన లేఖ మరియు అక్‌నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమయితే సర్ఫేసి చట్టం యొక్క ఏర్పాట్ల ప్రకారం ఆస్తి/సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి పునర్ విక్రయించబడుతుంది. మరియు విక్రయ నిర్ధారణ పత్రంలో పేర్కొనబడినట్లుగా 15 రోజుల కాలంలో గడువు తేదీ నుండి ముగింపు అమ్మకం పరిగణన చెల్లింపు పొగొట్టుకొనవలసి వుంటుంది. (4) ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్: www.bankeauctions.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదైన ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. వల్లూర్ ఉదయ్ భాస్కర్ మరియు సంప్రదించు సెల్‌నం.9703801419, ఇ-మెయిల్: auction@pnbhousing.com సంప్రదించగలరు, www.pnbhousing.com ను చూడగలరు.

ప్రదేశం: విశాఖపట్నం, తేదీ: 13.12.2023

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఏ వర్గానికి న్యాయం చేశారో చెప్పండి సిఎంగారు!

## అంగన్‌వాడీలను కట్టుబానిసలుగా చూస్తున్న సర్కారు

## 40లక్షల పసికూనల పరిస్థితి దయనీయం

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజా

**అమరావతి, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీలను కట్టుబానిసలుగా చూస్తున్న జగన్‌రెడ్డి తీరు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలిచిందని తెదేపా సీనియర్ నేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి మాటలమనిషే గానీ, చేతల మనిషికాదనటానికి అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, సిబ్బందితో వ్యవహరిస్తున్న తీరే నిదర్శనమని పేర్కొన్నారు. బుధవారం ఇక్కడి తెదేపాజాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.



అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో రాష్ట్రంలో 40లక్షలపైచిలుకు పసికూనల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. తెలంగాణతో సమానంగా అంగన్‌వాడీ సిబ్బంది జీతాలుపెంచి, కేంద్రాలను బాగుచేసినాణ్యమైనాహారం అందిస్తామన్న జగన్‌రెడ్డి నేడు అధికార బలంతో అంగన్‌వాడీ సిబ్బందిని భయపెడుతున్నారన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు టిడిపి మద్దతు ఇస్తోందన్నారు. జగన్‌రెడ్డి మాటలు కోటలుదాటుతుంటే,,చేతలు మాత్రం తాడేపల్లిప్యాలెస్ గడప కూడా దాటటం లేదన్నారు. జగన్‌పాలనలో పసిపిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాన్నికాపాడే అంగన్‌వాడీకేంద్రాలను సక్రమంగా నిర్వహించకపోవటం, అంగన్‌వాడీ సిబ్బంది న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించకపోవటమే అందుకు నిదర్శనమన్నారు. అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్లను టిడిపి ప్రభుత్వంపైకి రెచ్చగొట్టిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ జీతభత్యాలు పెంచుతానని హామీఇచ్చారని, తెలంగాణలోని అంగన్‌వాడీ సిబ్బందికంటే ఎపిలోని సిబ్బందికి ఎక్కువగా ఇస్తానని నమ్మబలికారన్నారు. తీరా సిఎం అయ్యాక వారి ముఖంచూడటానికి కూడ జగన్‌రెడ్డి ఇష్టపడలేదన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో 18వేల అంగన్‌వాడీ కేంద్రాల్ని కొత్తగా నిర్మించటం జరిగిందని ఆలపాటి గుర్తుచేశారు. అంగన్‌వాడీల గౌరవవేతనాన్ని రూ.4,200 నుంచి రూ.10,500కు పెంచటం జరిగిందన్నారు. అంగన్‌వాడీ హెల్పర్ల జీతాన్ని రూ.6వేలకు పెంచారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో అంగన్‌వాడీలకు కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచి,వారిని ఉద్ధరించినట్టు మాట్లాడుతున్నారన్నారు. సామాజిక పింఛన్ పెంపులో కూడా వృద్ధులు ,వికలాంగుల్ని జగన్‌రెడ్డి ఇలాగే మోసం చేశారన్నారు. సిబ్బందికి సంక్షేమ పథకాలు, పింఛన్, గ్రాట్యూటీలు అందించాలని సుప్రీం కోర్టు చాలాస్పష్టంగా చెప్పినా, జగన్‌రెడ్డి అవేవీ వారికిలేకుండా చేశారన్నారు.



# జగన్ ఎక్కడ ఆదేశిస్తే అక్కడ పోటీచేస్తా

## మంత్రి నాగార్జున

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ప్రజలుఅందరూ సంతోషంగా ఉన్నారని, అమలవుతున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయని రాష్టమంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. ప్రజలు అభివృద్ధి చూసి ఓట్లేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజకవర్గం మార్పు చేయడంపై ఎమ్మెల్యేలకు అసంతృప్తి లేదని, అందరూ మావాళ్ళేనని, జగన్ కోసం పనిచేస్తామని వెల్లడించారు. వేమూరి నుండి మూడుసార్లు జగన్ బొమ్మపై గెలిచాను... ఇప్పుడు సంతనూతలపాడు నియో జకవర్గం ఇన్‌ఛార్జిగా ఉన్నానన్నారు. జగన్ ఎక్కడ ఆదేశిస్తే అక్కడ నుండి పోటీకి సిద్దమని మేరుగ ప్రకటించారు.

# తిరుమల సమాచారం

## 19న గోవిందుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### -18న విఐపి బ్రేక్ సిఫార్సులేఖలు తీసుకోరు

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. 19న కోయిల్ ఆళ్వారు తిరు



మంజనం సందర్భంగా 18వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు తీసుకోరు.

## శ్రీవారి సేవలో విశ్వవల్లభతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి సోడే వాదిరాజమఠంపీఠాధిపతి విశ్వవల్లభతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ హరీంధ్రనాథ్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# అణ్వాయుధాల నివారణే లక్ష్యం

## ఐక్యరాజ్యసమితిలో సందేశం

### గుర్తింపు సాధించిన ఎయు ప్రొఫెసర్ కోలవెన్ను

**గజపతినగరం, డిసెంబరు 13 ప్రభాతవార్త :** విశాఖపట్నం ఆంధ్ర యూనివర్శిటీలో ఆయనో సబ్జెక్టుకు సీనియర్ ప్రొఫెసర్...ఉన్నత విద్యావంతుడు..మిగిలిన ప్రొఫెసర్‌లులా ఆయన యూనివర్శిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు, రీసెర్చ్ స్కాలర్లకు తరగతులు బోధనకే పరిమితం కాలేదు.సమాజం కోసం, సమాజ ఉద్ధరణ కోసం నిరంతరం పరితపించే అరుదైన మేధావిగా గుర్తింపును తెచ్చుకున్నారు. అణ్వాయుధాలు భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు ముప్పులా పరిణమించే ప్రమాదం ఉందని బలంగా నమ్ముతున్న ఆయన అన్వాయుధాల నివారణ కోసం నిరంతరం కృషి చేయడం ఆయన ప్రవృత్తిగా పెట్టుకున్నారు. ఈ విషయంలో ఆయన చేస్తున్న ప్రయత్నాన్ని, కృషిని గుర్తించిన ఐక్యరాజ్యసమితి అధికారులు సైతం ఆయనను ఆహ్వానించి ఆయన సూచనలను తీసుకుంటున్నారు. ఆయనే మన విశాఖపట్నం ఆంధ్రయూనివర్శిటీలో ఎకనామిక్స్ విభాగంలో అంతర్జాతీయ వ్యవహారాలు, వర్తకం, అక్కౌంటెన్సీ అంశాలను బోధించే సీనియర్ ప్రొపెసర్ కోలవెన్ను కనక కుమార్ చందు.అణ్వాయుధాల వల్ల కలిగే ప్రమాదాన్ని , నష్టాన్ని సమగ్రంగా అధ్యయనం చేసిన ఆయన ప్రపంచ వ్యాప్తంగా దీనిపై ప్రచారం చేసి అణ్వాయుధాల వినియోగాన్ని నివారించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ అంశంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి అధికారులు ఆయనను ఆహ్వానించడంతో 2022లో ఒకసారి,తాజాగా మళ్లీ 2023 నవంబరు 28 నుంచి మూడు రోజుల పాటు మరో సారి ఐక్యరాజ్యసమితికి వెళ్లి తన అభిప్రాయాన్ని థీసిస్ రూపంలో సమర్పించి సందేశం కూడా ఇచ్చారు. అంతటితో ఆగకుండా ప్రపంచంలోని 193 దేశాల్లో నడుస్తున్న సామాజిక సంస్థల ప్రతినిధులతో సంబంధాలను ఏర్పరుచుకుని వారితో మమేకమై అణ్వాయుధాల నివారణ కోసం వారికి అవగాహన కల్పిస్తున్నారు. జర్నలిజం, న్యాయ విద్యతో పూర్తిచేసిన ఆయన అంతకు ముందే ఐఐఎంలో కూడా విద్యను పూర్తిచేశారు.

# టిటిడి నిధులను కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి పనులకు వినియోగించవద్దు - హైకోర్టు

## - నిధుల మళ్లింపుపై మధ్యంతర ఉత్తర్వులు

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిధులను తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్యం,రహదారుల నిర్వహణ కోసం వినియోగడంపై ఏపీ హైకోరు ట అభ్యంతరం వ్యక్తంచేసింది.దేవాలయ నిధులను ఎందుకు నగరాభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారంటూ ప్రశ్నించింది.దీనిపై ఏపీ విచారణ జరిపింది.టీటీడీ నిధుల మళ్ళించవద్దంటూ మధ్యాంతర ఉత్తర్వులు జారీ చేసింది.భారతీయ జనతా పార్టీ నాయకుడు,టీటీడీ బోర్డు మాజీ సంచాలకుడు భానుప్రకాశ్‌రెడ్డి టీటీడీ నిధులను తిరుమతి కార్పోరేషన్‌కు మళ్ళిస్తున్నారని,ఆ ప్రయత్నాన్ని నిలిపివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేసారు.టీటీడీ నిధులను మళ్ళించడం దేవాదాయ చట్టం సెక్షన్ 111కు విరుద్ధం మని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.అందుకు విరుద్ధంగా రూ.100కోట్లు తిరుపతి నగర పాలక సంస్థకు మళ్ళించారని పిటిషనర్ ఆరోపించారు.గతంలో ఇటువంటిది ఎన్నడు జరుగలేదని పేర్కొన్నారు.టీటీడీ నిధులను ఆ పరిధిలో అభివృద్ధిక,థార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు న్యాయస్దానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.నిధుల మళ్ళింపు మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ, కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టీటీడీ పాలకమండలి దేవస్దానం నిధుల నుంచి తిరుపతి నగర పాలక సంస్ద ఏటా 1శాతం నిధులపై చేసిన తీర్మానాన్ని తిరస్కరించింది.

# తహాశీల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

## - లంచం తీసుకుంటూ పట్టుబడిన వీఆర్వో రవిశంకర్

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి** ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం తహాశీల్దార్ కార్యాలయంపై బుధవారం ఒంగోలు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా లంఛం తీసుకుంటూ వీఆర్వో రవిశంకర్ పట్టుబడిన ఘటనజరిగింది. మండలంలోని నాయుడుపాలెంలో వీఆర్వోగా పనిచేస్తున్న రావూరి రవిశంకర్‌ని ఇటీవల కాలంలో పోలవరం ఇన్‌ఛార్జి వీఆర్వోగా నియమించగా పోలవరం గ్రామ సర్వేనెంబరు 738/1లో 66 సెంట్లు, 739/2లో 22 సెంట్లు పై నెంబర్‌కి చెందిన నారాయణ సత్యవతి, పి.మనోహర్లు కొనుగోలు చేసి ఎర్రచందనం మొక్కలు నాటారు. ఈ పొలానికి తమ పేరుతో పాస్ పుస్తకాలు పంపిణీ చేయమని వీఆర్వోని కోరగా రూ.40వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడానికి ఇష్టం లేని రైతులు ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బుధవారం ఏసీబీ అధికారులు రైతులు వేషాలతో వచ్చి భూ యజమాని దగ్గర నుండి లంచం తీసుకుంటున్న వీఆర్వో రవిశంకర్‌ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఒంగోలు ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసులు, సీఐలు సీహెచ్ శేషు, అపర్ణ, టీవీ శ్రీనివాసరావు, ఎస్సై నాగేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే నిమ్మల

# 27 దళిత పథకాలను ప్రభుత్వం అమలు చేయడం లేదు

## జగన్ మళ్లీ వస్తే గాలికి పన్ను- ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**ప్రభాతవార్త: పాలకొల్లు.** రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం 27 దళిత స్కీములను అమలుచేయడంలో విఫలమైందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నిరసన వ్యకం చేసారు. తన కార్యలయంలో ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. దళిత స్కీములను రద్దు చేయడమే కాకుండా దళితులపై ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అత్యాచారాలు, హత్యలు, శిరోమండలం వంటివి దారుణంగా పెరిగాయన్నారు. గత ప్రభుత్వంలో పాలకొల్లు నియోజక వర్గంలో 285 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు దళిత వాడల్లో జరిగాయని జగన్ ప్రభుత్వంలో ఒక్క రూపాయి రాలేదన్నారు. ఎస్సీ ఉప ప్రణాలిక నిధులను కూడా విడుదల చేయడంలేదన్నారు.

కార్యక్రమంలో తాళ్ళ నాగరాజు, ఎం. రత్నరాజు పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వం మళ్ళి అధికారంలోకి వస్తే గాలికి కూడా పన్ను వేస్తారని ఎద్దెవా చేసారు. స్థానిక 31వ వార్డులో బాబు షూరుటి, భవితకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా బాండులను పంపిణి చేసారు.



# అంగన్‌వాడీలపై కక్ష కట్టిన సిఎం

## టిడిపి నేత అచ్చెన్నాయుడు

**అమరావతి ,డిసెంబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోగా, నిరసనలు చేస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించటం జగన్‌రెడ్డి అధికారమదానికి నిదర్శనమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. ఒక్కఛాన్స్ ఇస్తే తెలంగాణ కంటే ఎక్కువ జీతమిస్తానని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఐదేళ్లవుతున్నా ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. పొరుగు రాష్ట్రంతో సమానంగా జీతంపెంచకపోగా ఆదాయ పరిమితి అస్త్రంతో అంగన్‌వాడీలకు సంక్షేమంలో కోత పెట్టారన్నారు. జీతాలు పెంచక, సంక్షేమం అందించక అంగన్‌వాడీలు ఎలా బలకాలి? అంటూ సర్కారును నిలదీశారు. ఇదేనారాజన్న పాలనంటే? అని దుయ్యబట్టారు. టిడిపిఅధికారంలో తమ పార్టీ అధినేత చంద్రబాబు రూ.4,200గా ఉన్న అంగన్‌వాడీల జీతానిన రూ.10,500 పెంచితే జగన్‌రెడ్డి వారిని మోసం చేశారన్నారు. అంగన్‌వాడీలపై జగన్‌రెడ్డి కక్ష కట్టారన్నారు. వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులతో లాఠీ చార్జి చేయిస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే మెమో ఇచ్చి బెదిరిస్తున్నారన్నారు.

# 20లోగా మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలి

## రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్

**అమరావతి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఖాళీగాఉన్న 25వేల ప్రభుత్వ ఉపాధ్యాయుల పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్ విడుదలచేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం చుట్టుగుంటలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్‌రెడ్డి గత ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోయగ యువతకు ఇచ్చిన మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలని, ఎపిపిఎస్సీ ఉద్యోగాల వయోపరిమితిని 47ఏళ్లకు పెంచాలని, గ్రూప్2 2వేల పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 897 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వటం దారుణమని అని కూడా అధికారంలోకి వచ్చిన 4ఏళ్లతర్వాత రావటం అన్యాయమని అన్నారు.తాజాగా విడుదల చేసిన గ్రూప్1, గ్రూప్2 నోటిఫికేషన్లు కేవలం ఎన్నికల స్టంట్‌గా మాత్రమే ఉన్నాయన్నారు. కానీ ఓట్లు వేసిగెలిపించిన నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా ఈ నోటిఫికేషన్లు లేవని అన్నారు. ఈనెల 20 లోగామెగా డిఎస్సీ విడుదలచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం,నిరుద్యోగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 20 తర్వాత నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, యువజన విభాగంప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు,యువకులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని వలంటీర్లకు, ఐప్యాక్‌కు దోచిపెడుతున్న సర్కార్

## - మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శలు

**అమరావతి, డిసెంబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల సొమ్మును వలంటీర్లకు, ఐప్యాక్‌కు దోచిపెట్టటమే వైకాపా ప్రభుత్వం తన పనిగా చేస్తోందని, జగన్‌రెడ్డికి ఆయన పార్టీకి ఉన్న అజెండా దోపిడీ చేయటమేనని తెదేపా సీనియర్ నేత,పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. వైకాపాలో దళిత, బిసి ఎమ్మెల్యేలు ఎవరికైనా స్వేచ్ఛ ఉందా? అని నిలదీశారు. బుధవారం పార్టీజాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గెటిచినప్పటి నుంచ ఎంత మంది బిసి,దళిత ఎమ్మెల్యేలు నేరుగా జగన్‌రెడ్డిని కలిసి తమ నియోజకవర్గ సమస్యలు చెప్పుకున్నారు? అని ప్రశ్నించారు.. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను బదిలీ చేసినట్టు జగన్‌రెడ్డి తన పార్టీ ఎమ్మెల్యేలు ,మంత్రుల్ని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని అనానరు. ఒకచోట పనికిరాని వారిని మరోచోటకు పంపుతుంటే ప్రజలేమో ఎవరైనా ఒకటే కదా అని అంటున్నారని అన్నారు. తనపార్టీ ఎమ్మెల్యేలతోపాటు, ఆయనపై కూడ ప్రజల్లో అదే దురభిప్రాయం ఉందనే వాస్తవాన్ని జగన్‌రెడ్డి గ్రహించాలన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము కొన్ని సద్విమర్శలు చేస్తున్నాంకానీ,జగన్‌రెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి ఏ నియోజకవర్గం మారినా, ఎక్కడ పోటీచేసినా, మాకేమీ నష్టం లేదన్నారు. ఓడిపోయే వారు ఎక్కడ పోటీచేస్తే మాకేంటి? అని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో ఓటమి చవిచూసిన వ్యక్తి వచ్చే ఎన్నికల్లోఅంతకంటే దారుణమైన పరాజయం చవిచూస్తారన్నారు. జగన్‌రెడ్డి ఒకవైపు లోలోన ఓటమి బాధతో కుమిలిపోతూ, పైకి మాత్రం ఇంకా వైనాట్ 175 అంటున్నారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో ఓటమి మూటగట్టుకున్న జగన్‌రెడ్డి .వచ్చే ఎన్నికల్లో అంతకంటే దారుణమైన పరాజయం చవిచూడటం ఖాయం అన్నారు. 40ఏళ్లకు పైగా టిడిపి ప్రజల అభిమానంతో గొప్ప స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకుందని గ్రహించాలని, వైకాపా స్ట్రక్చర్ వలంటీర్లు,ఐప్యాక్ సంస్థే అన్నారు. వేలకోట్ల ప్రజల సొమ్మును వలంటీర్లకు, ఐప్యాక్ సంస్థకు దోచిపెడుతూ, ఆ వ్యవస్థల్ని నమ్ముకుని జగన్‌రెడ్డి మిడిసిపడుతున్నారని అన్నారు.



# వైఎస్సార్ సుజల ధారతో ఉద్దానం భవిష్యత్తు భద్రం

**శ్రీకాకుళం, డిసెంబర్ 13 ప్రభాతవార్త** దశాబ్దాలుగా కిడ్నీ సమస్యలతో బాధ పడుతున్న ఉద్దానం ప్రజలకు ఈ ప్రాజెక్టు ఒక వరంలా మారనుంది. ఎంతో మంది నాయకులు వచ్చి వెళ్లారు కానీ ఇదంతా కేవలం జగన్‌కు మాత్రమే సాధ్యమైందని, కనుక జగన్ చేయగలిగారని ప్రజల యువాచా. శ్రీకాకుళం ప్రజలకు అంకితం ఇస్తూ ఈ నెల 14న ఈ ప్రాజెక్ట్ సిఎం జగనన్న ప్రారంభించనున్నారు. ఇక వాటర్ ప్రాజెక్ట్ వివరాల్లోకి వెళితే మొత్తం ప్రాజెక్టుకు 700 కోట్లు ఖర్చు పెట్టి భారీస్థాయిలో 1045.639 కిలోమీటర్ల పైపులైన్‌లతో 53 సంపులు, 27 సర్ఫేస్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 18 అండర్ గ్రౌండ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 249 ఓవర్‌హెడ్ ట్యాంకులు కట్టి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న హిరమండలం వంశధార రిజర్వాయర్ నుంచి నీరు పంప్ చేస్తూ 807 గ్రామాలు, 6.78 లక్షల మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. దశాబ్దాలుగా కిడ్నీ సమస్యలతో బాధ పడుతున్న ఉద్దానం ప్రజలకు ఈ ప్రాజెక్ట్ ఒక వరంలా మారనుంది. ఈ ప్రాజెక్టు మరియు వైఎస్ జగన్ పేరు ఉద్దానం ప్రాంతంలో చిరస్థాయిగా నిలిచిపోనుంది.

# వైఎస్సార్సీ కాంగ్రెస్ యువజన విభాగం

## రాష్ట్ర అధ్యక్షునిగా బైరెడ్డి సిదార్ధరెడ్డి



**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సా ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా బైరెడ్డి సిదార్ధరెడ్డి నియమితులయ్యారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ఈ నియామకం జరిగింది.ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్షులుగా కొండా రాజీవ్‌గాంధీ, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని నియమించారు. వీరితో పాటు మొత్తం 64మందితో నూతన కమిటీని నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. పార్టీ యువజన విభాగం అధ్యక్షునిగా నియమితులైన బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.ముఖ్యంగా యువజన,విద్యార్థి వర్గాలకు ఆయన అండగా ఉంటున్నారన్నారు.యువత అత్యధిక ఉద్యోగ,ఉపాధి అవకాశాలు గత నాలుగున్నర ఏళ్ళలో కల్పించి చరిత్రకు ఎక్కిన ఘనత సీఎం జగన్‌దన్నారు.రాష్ట్రంలో తమ పార్టీ యువజన విభాగం అత్యంత పటిష్టంగా ఉందన్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్ళీ సీఎం జగన్ అన్నారు.జగన్ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తమ పార్టీ విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్తుందన్నారు.ప్రభుత్వరంగాల్లోను,పారిశ్రామిక రంగాల్లోను పెద్ద ఎత్తున యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు సీఎం జగన్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు.ఎస్సీ ,ఎస్టీ,బీసీ,మహిళలు,అగ్రవర్ణపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.



# చంద్రబాబు సిఎం కావాలి, ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం రావాలి

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మాత్రమే గుర్తుకు వస్తారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని 20, 22 వార్డుల్లో బుధవారం జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ, కరపత్రాలు పంచుతూ ముందుకు సాగిపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్ధత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని విమర్శించారు. ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకు రావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకువస్తారన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కర్రి చిన్నా, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, మారేపల్లి శౌరి, కె శేషగిరిరావు, షేక్ మదార్, గన్నవరపు పుల్లయ్య, ఎం ఉమా, ఎల్లోజీ, ముత్యాల శేషగిరిరావు, బసవోజు శశి, గుగ్గిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా సత్ఫలితాలు : సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై క్రిమినల్ కేసులు: డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి




**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపటంతో రాష్ట్రంలో నేరాలు అదుపులో ఉన్నాయని, మీడియాలో అసభ్యకర పోస్టులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని, ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు సమీపంలో ధర్మవరప్పాడు తండ వద్దగల రాంకో సిమెంట్స్ అతిథి గృహంలో బుధవారం సాయంత్రం విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు ఉన్నతాధికారులతో డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి సమీక్షా సమావేశం (రివ్యూ మీటింగ్) నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నేరాల రేటు తగ్గిందన్నారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని అందువల్లనే అదుపులో ఉన్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టటంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. స్పందన, దిశ యాప్ మహిళలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. వాహనాల దొంగతనాలపై శాఖాపరంగా దృష్టిపెట్టటం వల్లనే నేరాలు తగ్గిపోయాయన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అవమానించే విధమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటున్నామని, వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తున్నామని హెచ్చరించారు.

# వేమన సంక్షేమ సంఘం రెడ్డి కుటుంబ ఆత్మీయ కలయికకు ముఖ్యఅతిథిగా కాయల



11లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 14 డిసెంబర్, 2023





# యువగళం పాదయాత్రకు పోటెత్తిన జనసందోహం



11లో

## నాయకులు వ్యక్తిగత స్వార్థాలు
## ఆదిపత్య పోరు పక్కన పెట్టాలి..!

పార్టీ గెలుపుకు కలిసి పనిచేయాలని వైవి సుబ్బారెడ్డి పిలుపు



11లో

## ఉపాధిహామీ బకాయిలు 122 కోట్లు

ఏజెన్సీల్లో డీబీటీ ద్వారా ఉపాధి వేతనాలు -రాష్ట్రంలో కేంద్ర విద్యా సంస్థల క్యాంపస్‌ల పనులు పూర్తి చేయాలి : రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్13, ప్రభాతవార్త ప్రతినిధి

మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో వేతన కాంపోనెంట్ కింద ఈ ఏడాది డిసెంబర్ 1 నాటికి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు 122.75 కోట్లు మాత్రమే ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి వెల్లడించారు. రాజ్యసభలో బుధవారం వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిలు ఈఏడాది ఆగస్టు1 నాటికి 1019 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు ఆమె మిగతా 11లో



## 47, 48వ వార్డులలో పర్యటించిన కెకె రాజు



11లో

## విశాఖ పశ్చిమ క్రికెట్ లీగ్ ర్యాలీ ప్రారంభం

-పాల్గొన్న ఆడారి, కెకె రాజు



11లో

## ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవాలు ప్రారంభం



11లో

## విశాఖ నుంచి
## బ్యాంకాక్ కొత్త విమానం!



విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నం నుంచి మరో విదేశీ విమానం ప్రారంభం కానుంది. ఇక్కడి నుంచి సింగపూర్ విమానం ఒక్కటే నడు స్తోంది ఏప్రిల్ నుంచి మొదలయ్యే కొత్త షెడ్యూల్‌లో విశాఖ బ్యాంకాక్ సర్వీసు ప్రారంభించనున్నట్లు ఎయిర్ ఆసియా వెల్లడించింది. ఏప్రిల్ 9నుంచి ప్రారం భయ్యే ఈ విమానం వారానికి మూడు రోజులు (సోమ, బుధ, శుక్రవారం) నడు స్తుందని విమానాశ్రయం అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు ఓ.నరేశ్ కుమార్ తెలిపారు.

## వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌ప్లే చేస్తుంది

మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



గాజువాక డిసెంబర్13, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో వైకాపా ఓటమి పాలవుతుందని తెలిసి ప్రత్యర్థులపై డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. తాను పార్టీ మారుతున్నట్లు ప్రచార మాద్యాలలో వైరల్ అవుతున్న విషయం పై బుధవారం మాజీ ఎమ్మెల్యే పల్లా స్పందిస్తూ తాను ప్రాణం ఉన్నంతవరకు తెలుగుదేశంపార్టీతోనే కొనసాగుతానని, పార్టీని వీడే ప్రసక్తే లేదని అన్నారు. ఇది కేవలం వైకాపా ఆడుతున్న డ్రామా అని అన్నారు. ఇటువంటి వాటిని చిల్లర మిగతా 11లో

## అడగాలే గాని ఏదైనా చేసే
## అన్నయ్యనవుతా అంటున్న ముత్తంశెట్టి



11లో

## వైసీపీ యువజన విభాగం
## రాష్ట్ర కార్యదర్శిగా అంబటి శైలేష్

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అంబటి శైలేష్ నియమితులయ్యారు మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో విడుదల చేసిన యువజన విభాగం కార్యవర్గంలో అంబటి శైలేష్‌కు చోటు దక్కింది నాపై నమ్మకంతో ఈ బాద్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె రాజుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అంబటి శైలేష్ తెలిపారు.



## ఆదివాసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడదాం



ఏ.ఆర్.పురం, డిసెంబర్ 13,(ప్రభాతవార్త)

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆదివాసీ ఉద్యోగులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని, ఐక మత్యంతో పనిచేస్తు ఆదివాసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించు కుందామని, ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కమిటీ సభ్యులు టి.జోగారావు పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆ సంఘం సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న జోగారావు ఆదివాసీ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. 17వ తేదీ ఆదివారం కూనవరం మండలంలోని కోతులగుట్ట గ్రామంలో జరిగే జిల్లా స్థాయి సభకు, అసోసియేషన్ సభ్యులు అందరూ హాజరు కావాలని జోగారావు పిలుపు నిచ్చారు. 17న జరిగే సభలో వైద్య శాఖలో నెలకొని ఉన్న సమస్యలు, కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్, రెగ్యులర్ ఉద్యోగుల సమస్యలపై చర్చ, అసోసియేషన్ భవిష్యత్తు కార్యాచరణ, రాష్ట్ర, జిల్లా, డివిజన్ కమిటీల ఏర్పాటు ఉంటుందన్నారు. సమావేశంలో చంద్రమ్మ, ఎం.పున్నమ్మ సోడి.సత్యనారాయణ, కె పార్వతి,పి మీనా, ఎం.ప్రియాంక, కె.సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బంగారు పతకాలు

మాధవధార, డిసెంబర్ 13, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల గ్రౌండ్స్‌లో కోచ్ సంతోష్ అధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇటీవల విశాఖపట్నంలో జరిగిన జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ మేయర్ కప్ -2023లో పాల్గొని అనేక పతకాలు సాధించారు. ఎస్. శ్రీకాంత్, కాటా, కుంటీలో బంగారు పతకాలు, పీ.హేమంత్, కాటా, కుంటీలో బంగారు పతకాలు, బీ.యోచన, కాటాలో బంగారు పతకం, కుంటీలో రజిత పతకం, ఎం.హర్షవర్ధన్, కాటాలో బంగారు పతకం, కుంటీలో కాంస్య పతకం, కె.శివ గణేష్, కాటాలో బంగారు పతకం, కుంటీలో కాంస్య పతకం, బీ.హస్వంత్, కాటాలో రజిత పతకం, కుంటీలో కూడా రజిత పతకం, జీ.తిరుమల, కాటా మరియు కుంటీలో రజిత పతకం, విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ కెన్యు ర్యు ప్రెసిడెంట్, ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతులు మీదుగా పతకాలు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సత్య డిగ్రీ కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్య వేణి, కోచ్, జిల్లా కరాటే అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సంతోష్ విద్యార్థులను అభినందించారు.

## పిళ్ళా వెంకటరమణ గురుస్వామికి ఘన సన్మానం



పీఎం పాలెం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నం మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో పిళ్ళా వెంకటరమణ గురుస్వామి అధ్వర్యంలో గత నెల తేదీ 3/11/2023న అయ్యప్ప స్వామి మాలలు ధరించి అమ్మవారి ఆలయంలో పీఠం ఏర్పాటు చేసి ఆ రోజు నుండి శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం, అయ్యప్ప స్వామి వారి పీఠం ఆధ్వర్యంలో స్వాములకు, భవానీలకు మధ్యాహ్నం భోజనం (బిక్ష) ప్రారంభించి (మండల కాలం) నలభై ఒక రోజులు పెట్టడం జరిగింది. ప్రతీ రోజు సుమారు 400 వందలు నుండి 500 వందలు మంది భక్తులు వరకు భోజనాలు చేసేవారు, నేటితో స్వామి వారి దీక్ష పూర్తి కావడంతో ఇరుముడులు కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరారు, ఈ సందర్భంగా గురు స్వామి వెంకటరమణ స్వామిని, పిళ్ళా శ్రీను స్వామిని, పిళ్ళా సతీష్ స్వామిని, నాగోతి అప్పారావు స్వామిని, ఈది అమర్‌నాథ్ స్వామిని, పిళ్ళా సూరిపాత్రుడు స్వామిని, ఈ నలభై రోజులు వంటలు చేసిన రామారావు స్వామిని శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణ గురు స్వామి మాట్లాడుతూ మా పీఠం స్వాములు, భక్తులు, అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు అందరి సహాయ సహకారాలతో నలభై ఒక రోజులు అన్నదానం పూర్తి చేశామని తెలిపారు, అలాగే గత పదహారు సంవత్సరాలనుండి ప్రతీ సంవత్సరం ఈ విధంగా జరిపిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిళ్ళా చంద్రశేఖర్, ఆలయ నిర్వాకులు పిళ్ళా సూరిబాబు, పిళ్ళా వెంకటరమణ, పిళ్ళా లక్ష్మణ, పి.వి.జి.అప్పారావు, ఎస్.ఎన్.మూర్తి, నాగోతి తాతారావు, పిళ్ళా శ్రీనివాసరావు, దుక్క వరం, పీస రమణ, పోతిన పైడిరాజు, గూడెల రాజు, పిళ్ళా మోహన్ శివ కృష్ణ, నాగోతి అప్పలరాజు, బంక వాసు, యస్.ఆర్.బాబు, పిళ్ళా శ్రీను, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్ళా సత్యనారాయణ, జగపిల్లి నానీ, భోగవిల్లి నాని, ముఖ్య సభ్యులు పిళ్ళా పోతారాజు, పిళ్ళా అప్పన్న, పోతిన వెంకటరమణ, రాంపిల్లా శ్రీను, ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ, అధిక సంఖ్యలో స్వాములు, భావానీలు, భక్తులు పాల్గొన్నారు.

## పాకలపాడులో మళ్లీ జగనే కావాలి..

గొలుగొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త



మళ్లీ జగనే కావాలి...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అధికా రకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పాకలపాడు సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్య నారాయణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరించారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరల సీఎంను చేసేందుకు ప్రజలంతా పట్టుదలతో పనిచేయాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎన్ని కుట్రలు చేసినా మాకు జగనే సీఎం గా కావాలనే దృఢ సంకల్పంతో ప్రజలంతా జగన్ వెంట నడిచేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా నూరు శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఇంతటి సంక్షేమ పాలన ఇంత ప్రజాదరణ మునిపెన్నడు ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. ప్రజలంతా గమనించాలని ఇటువంటి దళారీలు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతుందని తెలిపారు. అలాగే గ్రామ వాలంటీర్ల ద్వారా వివరాలు సేకరించి సచివాలయాలకు అందజేస్తున్నారని అన్నారు. ఏమైందిప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ కోరుప్రోలు ఫణి శాంతా రాం, సర్పంచ్ రాజాన పద్మ, ఎంపీటీసీ యాళ్ళ లక్ష్మీ దుర్గ, పత్తి రమణ,ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డి రఘురాం, కార్యదర్శి తో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ బాగుండాలి : ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు ముత్యాల వెంకటేశ్వరరావు



మునగపాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త

ఎం.వి.ఆర్ ఆధ్వర్యంలో ఉచిత నిత్య తీర్థ యాత్రలు జోరుగా కొనసాగుతున్నాయి.కార్తీక మాసం చివరి రోజు ఆయన బుధవారం యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం చూచు కొండ గ్రామానికి చెందిన భక్తులతో ట్రస్ట్ బస్సులు బయలు దేరాయి. ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్)కు శాలువా కప్పి, రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలైన సింహాచలం, అన్నవరం, కనకమహాలక్ష్మి మున్నగు ఆలయాల దర్శనములకు భక్తులను సకల సౌకర్యాలతో ఉచితంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా భక్తులకు ఉదయం ఆల్పాహారం, మధ్యాహ్నం భోజనం సదుపాయం, అదేవిధంగా రాత్రికి ఆల్పారంతో పాటు త్రాగునీరును అందిస్తున్నారు. అలాగే, ఎక్కడికక్కడ తాగు నీటి సదుపాయాలను కూడా ట్రస్ట్ సభ్యులు కల్పిస్తూ భక్తులను దైవ దర్శనానికి తీసుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంవిఆర్ చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ తనకు డబ్బు సంపాదించాలని యావ లేదని ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. నాతోపాటు నా చుట్టుపక్కల ఉన్న వాళ్ళందరూ బాగుండాలని కోరుకుంటాను అన్నారు.ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, సంజు యువసేన,ముత్తుర్తి నాగ శంకర్ పాల్గొన్నారు.

## అడ్డతీగల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌పి వార్షిక తనిఖీ



### పలు రికార్డులు తనిఖీ ...వృద్ధులకు రగ్గులు పంపిణీ

అడ్డతీగల, డిసెంబర్13, ప్రభాతవార్త

వార్షిక తనిఖీల్లో భాగంగా అడ్డతీగల పోలీస్ స్టేషన్‌ను ఏఎస్ పి జగదీష్ అడహళ్లి తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్లో నిర్వహించే పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో గల ఆయుధ గదిని, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వస్తువులు క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్లోని సిబ్బందితో మాట్లాడి వారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రంపచోడవరం నియోజవర్గంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలన పూర్తయిందని సమస్యాత్మక ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో రంగురాళ్ల తవ్వకాలు, నాటు సారా తయారీ, పేకాట, గంజాయి అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఎస్ సిజిడి పోలీస్ శాఖలో కానిస్టేబుల్ పోస్టులకు రంపచోడవరం డివిజన్ నుండి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కోచింగ్ అందిస్తామని తెలిపారు. తగిన వివరముల కొరకు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.అడ్డతీగల సిఐ, ఎస్ఐలకు శాంతిభద్రతలు పరిరక్షణకై తగిన సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.అడ్డతీగల సిఐ వై. రాంబాబు, ఎస్ఐ అప్పలరాజు, కానిస్టేబుల్స్, హోంగార్డులు పాల్గొన్నారు.

### ....వృద్ధులకు రగ్గులు పంపిణీ...

అడ్డతీగల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ జగదీష్ అడహళ్లి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలకు వివిధ రూపాల్లో సేవ చేయడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్వాడీలు ఆందోళన



పెదబయలు, డిసెంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ మేనిఫెస్టోస్టలో అంగన్వాడీ అండ్ హెల్పర్స్‌లకు ఇచ్చిన హామీలు తక్షణమే పరిష్కరించాలని డా.బి.ఆర్ అంబేద్కర్ కూడలి జంక్షన్ వద్ద బుధవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం మండుటెండలో చంటి పిల్లలను చెంకలో పెట్టుకొని సుమారు 400 మంది అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్ల సాధనకు రెండవ రోజు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెకు అల్లూరి జిల్లా గిరిజన సంఘం సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. అంగన్వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు టి రాజమ్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఈసమ్మె కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మన్న పడల్ ముఖ్య అతిధిగా హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు పరచాలని తెలంగాణ రాష్ట్రము అంగన్వాడీ లకు ఇచ్చే వేతనం కన్నా అతి తక్కువ చెల్లిస్తూ పనిభారం ఒత్తిడి తెస్తున్నారని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీస వేతన్సమ్ 26 వేలకు పెంచి చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని విధులలో ఉంటూ లేదా అనారోగ్యంతో మరణిస్తే ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని కుటుంబసభ్యులకు వైద్య సహాయం ఉచింతంగా అందించాలని బకాయిపడ్డ ఇంటి అద్దె చెల్లించాలని రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలకు ముందే అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్ ఫర్స్ డిమాండ్స్ పరిష్కరించాపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాట మరువను మండపతిప్పను ఒట్టి కబుర్లేనా వట్టిమాటలు మూతగట్టి అంగన్వాడీ లకు ఇచ్చిన హామీ తక్షణమే నెరవేర్చాలన్నారు. మధ్యాహ్నం నడిరోడ్డుపై వంటవార్పు నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా మండల మహిళా అధ్యక్షురాలు టి కౌసల్య సిపిఎం గిరిజన సంఘం నాయకులు కె శరబన్న అంగన్వాడీ నాయకురాలు సిహెచ్ పద్మ లొట్టి మంగ సుశీలనిక్కుల రూప అధికసంఖ్యలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు

## యలమంచిలి మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా ఎర్రయ్య దొర ప్రమాణ స్వీకారం...



యలమంచిలి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

వైయస్సార్సీపీ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త నుండి నాయకుడు వరకు గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. బుధవారం ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోద్దపు ఎర్రయ్య దొర ప్రమాణస్వీకారం స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలోని ప్రతి కార్యకర్త నుండి నాయకుడు వరకు అధిష్టానం గుర్తిస్తుందని ఏ ఒక్కరిని విస్మరించదని అన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ ఎల్లవేళలా చూసుకుంటుందని తెలిపారు రాబోయే రోజుల్లో జరుగునున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎఎంసి కమిటీ చైర్మన్గా డైరెక్టర్లను ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంపీపీ బోదుపు గోవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించుకుంటారని అదే విధంగా తనకు మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరావు గుప్త చిన్న ఇలా నియోజవర్గంలోని 4 మండలాలలో ప్రతి కార్యకర్తను ఒక నాయకుడు కింద తయారు చేసిన ఘనత ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్తా కర్రి శివ, యలమంచిలి మండలం వైసిపి పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ కౌన్సిలర్లు నాలుగు మండలాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి : ఆర్‌సిపిఐ రాష్ట్ర నాయకులు డిమాండ్

రంపచోడవరం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులు సమస్యల వలయంలో పరిష్కారం నోచుకోక కొట్టుమిట్టాడు తున్నారని ఆర్‌సిపిఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అన్నారు. పోలవరం నిర్వాసితులకు అందాల్సిన నష్టపరిహారం నేటికీ అందలేదని దేవీపట్నం మండలంలో గ్రామాలు మొత్తం ఖాళీ చేయించారు. కానీ వాళ్లకు నివాసాలు మాత్రం ఏర్పాటు చేయలేదని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా చెల్లించలేదని సతీష్ అన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా కల్పించడంలో ఐటిడిఏ పిఓ పూర్తిగా వైఫల్యం చెందారని అధికారుల పనితీరు అస్తవ్యస్తంగా ఉందని పేరుకు మాత్రమే గ్రీవెన్స్ నడుపుతున్నారు తప్ప పరిష్కారాలు మాత్రం చూపడం లేదని అన్నారు. గిరిజనులు బస్సులపై ప్రయాణం చేసి పక్క ప్రాంతాల్లో పని చేసుకుంటూ జీవిస్తున్నారని చాలా దారుణమైన పరిస్థితులు ఈ ప్రాంతంలో నెలకొన్నాయని అన్నారు. నేటికీ వైద్యం అందక డోలేమోతలు శిశు మరణాలు ఆగలేదని క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లి సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చూపాలని తెలియజేశారు రాష్ట్ర కమిటీ సభ్యులు జుత్తుకుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి విద్యాలయాల్లో విద్యార్థులకు అందించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని పూర్తిస్థాయిలో టీచర్లు కూడా భర్తీ చేయలేదని అన్నారు తుఫాను వల్ల నష్టపోయిన కౌలు రైతులను కూడా పట్టించుకోకుండా గాలికి వదిలేసారని ప్రభుత్వాలే రైతులను ఆదుకోకపోతే ఇంకెవరు ఆదుకుంటారని ప్రశ్నించారు ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలన వెళ్లి పరిష్కరించాలని లేని పరిస్థితిలో ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు.అనంతరం 24 25 తేదీల్లో జరగబోయే జిల్లాస్థాయి విస్తృత స్థాయి సమావేశం కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి పి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి నారాయణమూర్తి అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు కంగల్ అబ్బాయి దొర బాబురావు లలిత బాల్ దొర తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి ముగింపు వేడుకలు



పాడేరు, డిసెంబర్13, ప్రభాతవార్త

పాడేరు శ్రీ ఉమనీలకంటేశ్వరస్వామి వారి దేవాలయంలో ముగింపు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అఖండ దీపారాధనలో పాడేరు భక్తులు పాల్గొన్నారు. శివ లింగం, వినాయకుడు,శంకు, చక్రం,నామాలు, మహాసర్పకు రాలతో, రంగువల్లిలతో దీపోత్సవాని అఖండంగా నిర్వహిం చారు. సివోహంతో స్వామివారి ఆలయం నిండినది కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాడేరు శాసన సభ్యులు డా.తమర్బ నరసింగరావు ఆలయ ఆధ్యాత్మిక సేవబృందం సభ్యులు, ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఉప్పల వెంకటరత్నం,సిద్దనాటి కొండలరావు ,కొట్టగుల్లి రామారావు, రమేష్ నాయుడు, పాలసీ బాలన్న, పోతురాజు, శివరాత్రి శ్రీను, బొడ్డుముకుందరావు ,కొనే, శివ, నాగు ,దిలీప్, ప్రసాద్ రావు, సూర్యనారాయణ పాదాల ,ధర్మారావు ,మీచర్ల సన్యాసి రావు కుసుమ కుమరి, బ్రహ్మకుమారీస్ పాడేరు విజయ అక్కయ్య ఆధ్యాత్మిక ప్రవచనం కార్తీక మా విశిష్టతను తెలియహేశారు. శారదా అక్కాయ్ పాల్గొన్నారు. పాడేరు శ్రీ ఉమనీలకంటేశ్వరస్వామి వారి దేవాల యంలో ముగింపు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.అఖండ దీపారాధనలో పాడేరు భక్తులు పాల్గొన్నారు. శివలింగం, వినాయకుడు, శంకు, చక్రం, నామాలు ,మహాసర్పకురాలతో ,రంగువల్లిలతో దీపోత్సవాని అఖం డంగా నిర్వహించారు. సివోహంతో స్వామివారి ఆలయం నిండినది కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాడేరు శాసన సభ్యులు డా తమర్బ నరసింగరావు ఆలయ ఆధ్యాత్మిక సేవబృందం సభ్యులు, ధర్మకర్త కొట్టగుల్లి సింహా చలం నాయుడు,ఉప్పల వెంకటరత్నం,సిద్దనాటి కొండలరావు,కొట్టగుల్లి రామారావు,రమేష్ నాయుడు, పాలసీ బాలన్న, పోతురాజు,శివరాత్రి శ్రీను ,బొడ్డుముకుందరావు,కొనే,శివ,నాగు,దిలీప్, ప్రసాద్ రావు, సూర్యనారాయణ పాదాల,ధర్మారావు,మీచర్ల సన్యాసిరావు కుసుమ కుమరి,బ్రహ్మకుమారీస్ పాడేరు విజయ అక్కయ్య ఆధ్యాత్మిక ప్రవచనం కార్తీక మా విశిష్టతను తెలిపారు. శారదా అక్కాయ్ పాల్గొన్నారు.

## పరీక్షలకు.... విద్యార్థులను సన్నద్ధం చేయాలి

పాడేరు, డిసెంబర్13, ప్రభాతవార్త

విద్యార్థుల సామర్థ్యలను అంచనా వేసి... త్వరలో జరగబోయే పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఎం ఈ ఓ -రామచంద్రరావు పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణ పురం ఆశ్రమ పాఠశాలలో నియోజకవర్గ స్థాయి, మండల విద్యాశాఖధికారులు, ఉన్నత పాఠశాల హెచ్ఎంఎస్ తో... సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని, విద్యార్థుల రాస్తున్న వర్క్ బుక్స్ పరిశీలించాలని, ఉపాధ్యాయులు లెషన్ ప్లాన్స్‌తో పాటు వర్క్ బుక్స్ కరెక్షన్ చేస్తున్నారో లేదో తనిఖీ చేయాలన్నారు. జి.మాడుగుల ఎంఈఓ బాబూరావు మాట్లాడుతూ స్లో లెరనర్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కనీస సామర్థ్యాలు అయిన ఎక్కాలు, కూడికలు, తీసివేతలు, గుణకరాలు పిల్లలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. తలారిసింగి హెచ్ఎం జూన్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు తేదీలు డిక్లేర్ అయినందున విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహారించాలన్నారు. ఈ మూడు నెలలు విద్యా వ్యవస్థ కు ఎంతో కీలకమైన సమయమన్నారు. పాడేరు నియోజకవర్గ పరిధిలో ఎంఈఓలు, ఉన్నత పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు

## సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు ప్రదర్శన బోర్డు ఆవిష్కరణ

పాడేరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త




పాడేరు మండలం వంట్లమామిడి సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు ప్రదర్శన బోర్డు ఆవిష్కరణ చేయటం జరిగిందనీ వైసి పీ పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, స్థానిక సర్పంచ్ పాంగి రాంబాబు, కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, మోదపల్లి సర్పంచ్ కొర్ర సూరిబాబు, సీనియర్ నాయకులు వంతాల చిట్టిబాబు, పాంగి ఈశ్వరరావు, ఉల్లి దేముడు, గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 87వ వార్డులో ఘనంగా అన్న సమారాధన



గాజువాక డిసెంబర్ 13,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డ్ వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీ కణితి సంత మామిడి తోటలో కొలువైఉన్న శివాయలంలో కార్తీక మాసం చివరిరోజు బుధవారం పోలి పాడ్యమి పురస్కరిం చుకొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ అన్న సమారాధన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని శివాలయంలో జలాభిషేకం పాలాభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధనను ప్రారంభించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు వార్డ్ ఇంచార్జ్ కోమటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, సిహెచ్ వి రమణ, ప్రగడ శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## గాజువాకలో 'సౌత్ షాపింగ్ మాల్' ప్రారంభం : సినీ నటి సురభి సందడి

గాజువాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త



వస్త్ర ప్రియుల మనస్సు దోచే సరికొత్త షాపింగ్ మాల్ 'సౌత్ షాపింగ్ మాల్'ను కొత్త గాజువాకలో సినీ నటి సురభి బుధవారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. క్యాష్ కౌంటర్ ను తిప్పల ప్రణీతా నితేష్ ఓపెన్ చేశారు. హను ఫిలిమ్ ఫ్యాక్టరీ ఈ ఈవెంట్ నిర్వహించింది. ఈ సందర్భంగా సినీ నటి సురభి మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరలకు అందజేస్తూ వినియోగదారుల ఆదరాభిమానాలు చూరగొనాలని పేర్కొన్నారు. ఈ షాపింగ్ మాల్ మరెన్నో బ్రాంచ్ లతో ముందుకు సాగాలని అభిలషించారు. విశాఖపట్నం అంటే ఎంతో ఇష్టమన్నారు. ఈ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే పండగ సీజన్‌లో వినియోగదారుల మనస్సును దోచే విస్తృత కలెక్షన్లతో ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ సౌత్ షాపింగ్ మాల్ ను పారిశ్రామిక ప్రాంతం గాజువాకలో ఏర్పాటు చేయడం సంతోషించ తగ్గ విషయమన్నారు. అత్యంత సరసమైన ధరలకు వస్త్రాలను అందించి వినియోగదారుల అభిమానాన్ని చూరగొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు మహమ్మద్ ఇమ్రాన్, పల్లా శ్రీనివాసరావు, నరసింహ పాత్రుడు, పురుకూటి చందు, ఏజే స్టాలిన్, స్టేట్ మైనారిటీ సెక్రటరీ ఎస్ఎండీ గౌష్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, క్లాత్, మర్చంట్ అసోసియేషన్ మెంబర్ ఆర్ సుబ్బారావు, బలిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

గాజువాక డిసెంబర్ 13,ప్రభాతవార్త



స్టీల్ ప్లాంట్ బి సి గేట్ వద్ద స్టీల్ అఖిలపక్ష కాంట్రాక్టు కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో నందికి తాతారావు అధ్యక్షుతన బుధవారం బ్లాస్ట్ ఫర్నిచ్-3 లో పని చేస్తున్న 97 మంది కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకీ తీసుకోవాలనీ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం నాయకులు పిట్టా రెడ్డి, నమ్మి రమణ, డి వి రమణ, నోల్లి యల్లాజీ,ధర్మల అప్పలరెడ్డి మాట్లాడుతూ బ్లాస్ట్ ఫర్నిచ్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు కష్టపడి పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను విధుల నుంచి అపుచేయుటం వలన 97 మంది కార్మికులు కుటుంబాలతో రోడ్డున పడ్డారని, రెక్కఆడితే డొక్కా ఆడని కార్మికులను రోడ్డు పాలు చేయడం అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమని అన్నారు. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోపోతే కాంట్రాక్టు కార్మికులు అందరు అన్ని డిపార్ట్మెంట్ లలో విధులు బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోటి 30 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక డిసెంబర్ 13,ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డు బాపూజీ కోలనీలో కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడుతో కలిసి గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి రూ.కోటి 30 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. వార్డులో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని చెప్పారు. కల్వర్టులు,రోడ్లు, కాలువల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిశెట్టి శ్రీనివాస్,మంగునాయుడు,ఎల్వి రమణ,గొల్లపల్లి రాంబాబు, జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలి పాడ్యమి వేడుకలు

గాజువాక డిసెంబర్ 13,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60 వ వార్డు అశోక్ నగర్ లో కొలువై ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం వేకువ జామునే కార్తీకమాస పోలు స్వర్గం మహోత్సవాల సందర్భంగా మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గౌరీ పరమేశ్వరుల ఆలయం ప్రాంగణంలో చిన్నపాటి సరస్సును నిర్మించి వాటిలో కార్తీక దీపారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు పాల్గొని పూజల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళా భక్తులు తమ తమ కుటుంబ సభ్యులతో జీవనం సాఫీగా సాగాలని గౌరీ పరమేశ్వరులను భక్తి భావాలతో ఆరాధించారు. ఈ కార్యక్రమంలో బీసెట్టి నాగలక్ష్మి, రత్నం, కాసులమ్మ, దాడి నాగరాజు విల్లురి మహేష్ సరగడం సూరిబాబు ఆళ్ల నాయుడు, కాళ్ల గణేష్ మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సీఎం జగన్తోనే మహిళా సాధికారత

గాజువాక డిసెంబర్ 13,ప్రభాతవార్త



సంక్షేమ, అభివృద్ధి పథకాలను అవినీ తికి తావులేకుండా పారదర్శకంగా ప్రజల చెంతకే చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాక 67వ వార్డు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్న తల్లి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాల ద్వారా మహిళా సాధికారితకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా 67 వ వార్డులో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. వ్యవసాయంతో పాటు అనేక వృత్తుల్లో పనిచేస్తున్న వారందిరికీ ఈ ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. నవరత్నాలతో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మనమంతా మద్దతుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్ఎండి గౌస్, కామి నాయుడు, అన్నపూర్ణ,లక్ష్మి,సూర్య,సయ్యద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పెడితే

## క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం : గాజువాక టిడిపి

గాజువాక, డిసెంబర్ 13,ప్రభాతవార్త



సోషల్ మీడియాలో తెదేపా పై తప్పుడు వార్తలు పెడితే క్రిమి నల్ కేసులు నమోదు చేస్తాం అని గాజువాక తెదేపా శ్రేణులు హెచ్చిరించారు. బుధవారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 ప్రారంభంలో జరిగే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేస్తారని ఉద్దేశంతో సోషల్ మీడియాని వేదిక చేసుకుని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేరుతో నకిలీ లెటర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బ కొట్టాలని వైసీపీ నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారని అన్నారు. విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పి గణబాబు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అనగాని సత్యప్రసాద్ లను వారి వారి నియోజకవర్గ ఇన్చార్జ్ భాద్యతల నుంచి తొలగించినట్లు సోషల్ మీడియాలో నకిలీ లెటర్ సృష్టించి వికృతి ఆనందం పొందుతున్న వైసిపి నాయకులు పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని గాజువాక తెదేపా సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ హెచ్చరించారు. గాజువాక నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు తమిరి శివప్రసాద్. కర్ణాటక గోపి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం

పాడేరు, డిసెంబర్13, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే కార్యక్రమము ను ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా క్రమశిక్షణతో మెలుగుతూ ఉన్నత విద్యను అభ్యసించాలని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్. రసూల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సమయాన్ని వృధా చేయకుండా కళాశాలకు సమయపాలన పాటిస్తూ ప్రతిరోజు కళాశాలకు హాజర అవుతూ చదువులో బాగా రాణించాలని సూచించారు.



## లోకేష్‌తో అడుగులు వేసిన గోపాల్‌రెడ్డి

విశాఖసిటీ డిసెంబర్ 13, ప్రభాతవార్త

యువగళం పాదయాత్ర లో టీడీపీ నాయకులు గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం నారా లోకేష్‌ను గోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఉత్తరాంధ్రలోకి స్వాగతం పలికారు. అనంతరం ఆయన లోకేష్‌తో కలసి కొంత దూరం పాదయాత్ర చేశారు.

## నిబద్ధతకు మారుపేరు కామ్రేడ్ నీలం : సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాఖసిటీ డిసెంబర్ 13, ప్రభాతవార్త



నిజాయితీ, నిబద్ధతకు మారు పేరు కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు కొనియాడారు.సిపిఐ జాతీయ కార్యదర్శి స్వర్గీయ నీలం రాజశేఖర్‌రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా బుధవారం సాయంత్రం సీపీఐ జిల్లా కార్యాలయంలో నీలం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ మానవునికున్న ఆస్తిలో కెల్లా ప్రియమైనది జీవితమేనని అలాంటి జీవితాన్ని గడిపే అవకాశం మనిషికి ఒకసారి మాత్రమే లభిస్తుందని మానవజాతి విముక్తికోసం నా జీవితాన్ని వినియోగిచాను అని సంతృప్తి పడగల జీవితాన్ని ప్రతి మానవుడూ గడపాలని అన్నలేనిన్ మాటలు ఆదర్శంగా తీసుకున్న రాజశేఖరరెడ్డి పార్టీ కార్యదర్శిగా జాతీయ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ఎంత గానో కృషి చేశారని కార్యకర్తలకు నాయకులకు సైద్ధాంతిక శిక్షణ ఉంటేనే పార్టీఎదుగుతుందని నమ్మి అందుకు కృషి సల్పిన మహానీయుడని ఆయన బాటలో కమ్యూనిస్టులందరూ నడినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిఎన్‌జె అత్యుతరావు,పి.చంద్రశేఖర్,సిఎన్ క్షోతపాల్ , నాయకులు ఎండిబేగం, బి.పుష్పలత, భాస్కర్, జి.కాసులరెడ్డి, ఎన్.అప్పన్న కె.చిరంజీవి,సీహెచ్ కాసుబాబు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మహిళా విభాగ కమిటీ ఏర్పాటు

### -అందులో భాగంగా విశాఖకు చెందిన మల్ల దేవి విశాలాక్షి నియామకం



విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగానికి సంబంధించిన వైయస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్ర మహిళా విభాగ కమిటీ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా విశాఖ కు చెందిన మల్ల దేవి విశాలాక్షి (శ్రీదేవి) ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగాల్లో జనరల్ సెక్రటరీగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి మూడు జిల్లాల ఇన్చార్జ్ వై వి సుబ్బారెడ్డి కి రాజ్యసభ సభ్యులు ఎంపీ విజయసాయిరెడ్డికి ఎమ్మెల్సీ వరుదు కళా ్యణి, s ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి కె కె రాజు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వచ్చే ఎన్నికల్లో వైఎస్‌ఆర్సిపీ పార్టీ పురోభివృద్ధికి తన వంతు సాయిశక్తుల కృషి చేస్తామన్నారు. మహిళలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రతి నియోజకవర్గాల వారిగా సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## యువగళం విజయవంతం చేద్దాం

### పార్టీ సమావేశంలో తెదేపా నాయకులు

ఆరిలోవ, డిసెంబర్ 13, ప్రభాతవార్త



తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా ఈ నెల 20వ తేదీన ఉత్తరాంధ్ర మూడు జిల్లాలకు సంబంధించి పోలిపల్లి గ్రామంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ సభకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ విచ్చేస్తున్న సందర్భంగా యువగళం ముగింపు కార్యక్రమం దిగ్విజయం చేయాలని 12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక 12వ వార్డు పార్టీ కార్యలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అదే విధంగా 10వ వార్డులో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్య ంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెదేపా, జనసేన పార్టీలను భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువగళం ముగింపు కార ్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జు మద్దిల రాజేష్, మహిళ నాయకురాలు కందూరు కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విమ్స్‌లో వైద్యుల పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

విశాఖసిటీ డిసెంబర్ 13, ప్రభాతవార్త



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేసేందుకు శుక్రవారం వాక్‌ఇన్ ఇంటరూ ్వ నిర్వహిస్తున్నాట్లు విమ్స్ డైరెక్టర్ కే.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూలకు ఎటువంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఉత్తీర్ణతశాతం అలాగే రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు అని పేర్కొన్నారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 26 వైద్య పోస్టులను భక్తీకు అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరుకావచ్చని పేర్కొ న్నారు. స్పెషాలిటీ వైద్యులు రూ.92.000, సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ.1,60,000 వేతనంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం హనుమంతవాక వద్ద గల విమ్స్ ఆస్పత్రిలో ఉదయం 10 గంటలకు నుంచి ప్రారంభమయ్యే ఇంటర్వ్యూకు ఆసక్తిగల వైద్యులు తమ ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావలసిందిగా కోరారు.

## విశాలాంధ్ర విశాఖ పుస్తక మహోత్సవ గడుపుపెంపు

విశాఖసిటీ డిసెంబర్ 13, ప్రభాతవార్త



విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవం ఈనెల 17 వరకు కొనసాగుతుందని మేనేజర్ పిఎ రాజు బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. గత వారం తుఫాను కారణంగా మూడు రోజులపాటు ప్రదర్శనకు స్వల్ప అంతరాయం ఏర్పడిందని పుస్తక మహోత్సవ ప్రదర్శన గడువు పెంచాలని పాఠకులు, సాహిత్య అభిమానులు, కవులు, రచయితల వద్ద నుంచి వచ్చిన అభ్యర్ధనల నేపథ్యంలో మరో రెండు రోజులు అనగా 17 వరకు కొనసాగించాలి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### 14న విద్యార్థులకు క్విజ్‌పోటీలు...

విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచి తద్వారా వారిలో సామాజిక చైతన్యం పెంపొందిచేందుకు వీ డెంటల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ నెల 14న విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో క్విజ్‌పోటీలు నిర్వహించనున్నామని రాజు తెలిపారు. 6 నుండి పదో తరగతి చదవుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు అని తెలిపారు.విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్, వి డెంటల్ ఫ్యామిలీ హెల్త్ కార్డు అందజేయడం జరుగుతుందన్నారు.

## కృష్ణ ప్రభుత్వ కళాశాలలో గాంధీ తత్వంపై సదస్సు

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త



డాక్టర విఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రాజనీతి శాస్త్ర వి భాగం, గాంధీ సెంటర్ విశాఖ వారు సంయుక్తంగా గాంధీజీ మానవత్వం అనే అంశంపై ప్రసంగాన్ని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు గాంధేయవాది కెఎస్ శాస్త్రా జ్ఞాపకార్ధం నిర్వహించారు ఈకార్యక్రమానికి అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ కె బాలమోహన్ దాస్ అధ్యక్షత వహించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొ.కె బాలమోహన్ దాస్ అధ్యక్షత వహించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం మాజీ ఉపకులమపతి ప్రొఫెసర్ ఆర్ సుదర్శనరావు ముఖ్యవక్తగా ప్రసంగిం చారు. గాంధీ తత్వంలోని మానవతా విలువలను విద్యార్థులు గ్రహించి మంచి పౌరులుగా సమాజం పట్ల తమ బాధ్యతలను నిర్వహించాలని వివరించారు ఈకార్యక్రమంలో కృష్ణ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబుతో పాటు కృష్ణ విశ్వవిద్లాయయం మాజీ ఉపకులపతి ప్రొ. ఎస్ రామకృష్ణరావు కళాభారతి సెక్రటరీ డాక్టర్ జి ఆర్ కె ప్రసాద్, శాస్త్రి భార్య రమణమ్మ వి అంతర్వేది ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి ధనలక్ష్మి ఎస్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ విశాఖ నుంచి పోటీచేసి గెలవాలి.. లేదంటే పులివెందుల వచ్చి ఓడిస్తా

### బెయిల్ పై ఉన్న జగన్ పరిపాలనలో రాష్ట్రంలో పిచ్చోడి చేతిలో రాయిలా మారింది... త్వరలోనే వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయం -రాబోయే ఎన్నికలలో జనసేన టీడీపీ ఘన విజయం ఖాయం : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



విశాఖసిటీ డిసెంబర్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఉత్తరాంధ్ర పై నిజంగా ప్రేమ ఉంటే విశాఖ నుంచి తన పై పోటీ చేసి గెలవాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సవాల్ చేశారు. ఒకవేళ జగన్ విశాఖ నుంచి పోటీ చేయకపోతే తానే పులివెందుల వచ్చి జగన్ పై పోటీ చేసి గెలుపొందుతానన్నారు. ఇదే విషయమై బుధవారం ఉదయం వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన పది సంత్సరాలకు పైడా బెయిల్ పై ఉన్న వ్యక్తి వైఎస్ జగన్ పరిపాలనలో రాష్ట్రంలో పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు. రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృష్టమైన ఈ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. మరోవైపు ఎన్నికలలో ఓటమి భయం నేపథ్యంలో అక్రమంగా ఓటర్లు జాబితా నుంచి పేర్లను తొలగించే దుర్మార్గపు చర్యలకు వైఎస్ జగన్ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. అ క్రమాలకు పాల్పడిన జగన్‌మోహన్‌రెడ్డి పై సెక్షన్ 124(ఎ), 409, 420 ప్రకారం కేసులు నమోదు చేయలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితులలో తెలుగు శక్తి ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకురాలు కేదార్‌లక్ష్మి, డాక్టర్ పపూర్ నికుంజ్, జనసేన పార్టీ నాయకులు జి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ఎస్ టార్మగ్లి కమిషన్

విశాఖసిటీ డిసెంబర్ 13, ప్రభాతవార్త



భారతనావికాదళం బుధవారం నేవల్ డాక్‌యార్డ్ జరిగే కమిషన్ వేడుకల్లో ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్, ఐఎన్ఎస్ టార్ముగ్రీని ప్రవేశపెట్టనుంది. ఇండియాన్ నేవీలో ట్రింకాట్ క్లాస్ ఫిప్ అయిన ఐఎన్ఎస్ తిల్లాన్ చాంగ్‌గా నియమించబడింది. ఆమె 2006 వరకు చురుకుగా సేవలు అందించి తరువాత మహాసముద్ర ప్రాంతంలో దౌత్యపరమైన విస్తరణలో భాగంగా భారత ప్రభుత్వం ద్వారా మాల్దీవుల జాతీయ రక్షణ దళానికి (ఎమ్ఎన్‌డిఎఫ్) బహుమతిగా ఇచ్చింది.



## రైతుల బాధలు వైసీపీకి పట్టావా

### టీడీపీ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బుద్ధవెంకన్న

విశాఖసిటీ, డిసెంబర్ 13, ప్రభాతవార్త

సామాజిక బస్సు యాత్రపేరు తో ప్రయాణిస్తున్న వారికి తుఫాన్ కారణంగా రైతులు పడుతున్న బాధలు పట్టావా అని టీడీపీ ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధవెంకన్న అన్నారు. బుధవారం ఎన్‌టీఆర్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ వచ్చినప్పటి నుండి టీడీపీ నాయకులు అంతా బాధిత రైతుల వద్దకు చేరుకున్నారని అన్నారు. అధికారంలో ఉన్న జగన్ ఎవరు ఏమైనా పట్టించుకోకుండా ఇంకెన్నాళ్ళు అని రోజులు లెక్కపెట్టుకుం టున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఇంటికి ఆ పార్టీ బంగాళఖాతంలో కలవడం ఖాయమని తెలిపారు. ఒక సారి వెళ్ళిపో మెరుపుతీగా అని రైతులు కోరుతున్నాట్లు ఆయన చెప్పారు. జగన పాదం ఒక ఐరన్ లెగ్ అని ఆయన పదవి స్వీకరించినప్పటి నుండి ఏదోఒక దారుణం జరుగుతుందని అన్నారు. జగన్‌రెడ్డి ఉద్ధరించినట్లు వాలెంటీర్లు, బయభ్రాంతులకు గురి చేసి వైసీపీ కార్యక్రమాలకు ప్రజలను తీసుకొని రావాలని సూచిస్తూన్నారని ఆయన తెలిపారు.జగన్ దోచుకున్న సోమ్ములు ఇప్పటి కైనా బయటకు తీయ్యాలని ఆయన డిమాండ్ చేసారు. జగన్‌రెడ్డి పది శాతం అయినా ఇస్తే రైతులు ఎంతో సంతోషించేవారని ఆయన తెలిపారు. తమ అధినేత చంద్రబాబునాయుడు రైతుల వద్దకు వెళ్ళితే అప్పుడు జగన్‌రెడ్డికి ఉలుకు వచ్చి గాలిలో తిరిగి వెళ్ళిపోయారని ఆయన తెలిపారు. వైసీపీ వాళ్ళ ఎమ్మెల్యేలు నాయకులు రాజీనామాలు చేస్తూన్నారని , దీనిని పై ప్రజల దృష్టి మళ్ళించడానికి తమ పార్టీ నాయకులు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు పార్టీ మారుతున్నారని ఫేక్ న్యూస్ ఒకటి గ్రూప్ లో తిప్పారని తెలిపారు. విశాఖ నుండి పరిపాలన చేస్తానని ఎన్నిసార్లు చెప్పారని ఇప్పటి వరకూ విశాఖ ఎందుకు రాలేదని జగన్‌రెడ్డి విశాఖ రావటం భూములు ఎక్కడ ఉన్నాయని ఎవరు ఎన్నిదోచుకుంటున్నారని లెక్కలు చూసేందుకే వస్తున్నారని ఆయన తెలిపారు.

## ఆరిలోవలో యువకుడిపై చాకుతో దాడి

### పరారీలో దాడికి పాల్పడిన వ్యక్తి -కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న యువకుడు

ఆరిలోవ, డిసెంబర్ 13, ప్రభాతవార్త

ఆరిలోవలో రోజు రోజుకు అకతాయిలు అలర్లకు, తగదాలకు అడ్డులేకుండా పోతుంది. తాజాగా నడి రోడ్డుపై ఓ యువకుడిపై చాకుతో దాడి జరిగిన ఘటన అక్కడ ప్రాంతా వాసులను భయభ్రంతులకు గురిచేసిం ది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఆరిలోవ సూర్యతేజనగర్ బ్రిడ్జ్ వద్ద బుధవారం ఉదయం 11 గంటలకు కొంత మంది యువకులు గ్రుప్‌గా చేరి ఘర్షణకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు కొట్లాడుకున్నారు. ఈ కొట్లాటలో రవితేజ అనే యువకుడ్ని మోహన్ అనే వ్యక్తి చాకుతో వెనుభాగంలో బలంగా పొడిచి అక్కడ నుండి పరారయ్యాడు. దీంతో రవితేజ అక్కడికక్కడే పడిపోయాడు. తన స్నేహితుడు సహాయంతో గాయాల పాలైన రవితేజను కె.జి.హెచ్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. తగదాలో ఉన్న కొంతమంది యువకుల్ని అదుపులో తీసుకున్నట్లు సమాచా రం. మోహన్ మాత్రం పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్నాడు. మోహన్ కోసం ఆరిలోవ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఈ తగదాలో ఎవరైవరు ఉన్నారు... తగదాకు గలకారణాలపై విచారణ చేపట్టారు. ఈ కేసు సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

విద్యుత్ శాఖ జోన్ 2 డివిజన్ లో మోయిన్‌టెన్స్ 33/11 కె వి న్యూ ఫీడర్ బ్రేకర్ ఎరాషన్ ఈనెల 15వ తారీఖున ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని జోన్ 2 ఈవో తెలిపారు. వడ్లపూడి 55, 11కెఆర్ యపిరల్ పార్క్ లో కూడా అంతరాయం వుంటుందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలు వడ్లపూడి, గణేష్‌నగర్, ఈ బ్లాక్ ఇండస్ట్రియల్ ఏరియా, సిద్ధార్ధ నగర్, ఆర్‌హెచ్ కోలనీ లో వుంటాయని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 2 బి కె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం

### -సిజిఆర్‌ఎఫ్ ఛైర్మన్ డా బి సత్యనారాయణ



అగనంపూడి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

ఆర్ఈసీఎస్ సెక్షన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల వేదిక ఏర్పాటు చేయడం జరిగింది. ఛైర్మన్, విశ్రాంతి న్యాయమూర్తి డా బి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులను తమ ప్రాంత పరిధిలో ఉన్నా అధికారులను సంప్రదించాలి అలాగే 1912టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫిర్యాదు చేయ్యాలి ఆలా చేసిన తరువాత సంస్థ సిబ్బంది నిర్లక్ష్యం వహించి వినియోగదారులను ఇబ్బంది కల్గించే విధంగా సమస్యను పరిష్కరించకుండా కాల యాపన చేసిన పుడు ఆ వినియోగదారులు సిజిఆర్‌ఎఫ్ దృష్టికి తీసుకువచ్చి నట్లయితే సత్వరమే న్యాయం చేస్తామని అన్నారు ఈ వేదిక 2003 సంవత్సరంలో ప్రారంబించడం జరిగింది. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, జిల్లాలోని తూర్పు పశ్చిమ జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యేసేవా లోపాలను పరిష్కరిస్తామని అన్నారు. పై జిల్లాలు నుంచి 7713 పిర్యాదులు అందాయని వాటిలో 7583పరిష్కరించామని పెండింగ్ 130ఉన్నాయని అన్నారు. ఏపీఈపీడీసీఎల్ కశింకోట డివిజన్ ఇఇ రామకృష్ణ మాట్లాడుతూ మెరుగైనసేవలు అందించడమే మా ధ్యేయం అని మా సిబ్బంది నిర్లక్ష్యం గాని విద్యుత్ వినియోగదారులకి సరిగ్గా సేవలు అందని పక్షంలో వారుసీజిఆర్‌ఎఫ్ కిఫిర్యాదు చేయ్యడానికి విద్యుత్ వినియోగదారులు సౌలభ్యం కోసం ఇ వేదిక అగనంపూడి పునరావాస కొలనిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలనిలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని సోలార్ పవర్ ఏర్పాటుకి తగు చర్యలు వేయ్యడం వలన వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారని కశంకోట డివిజన్ లో ఉన్నా అన్ని క్యాటగిరీల ఉద్యోగాలును ప్రక్షాళన చేయ్యాలని కోరారు. అగనంపూడి సెక్షన్ డిపిఈ దాసరి శివ శంకర్ ప్రసాద్ సభాధ్యక్షుతన జరిగిన ఈకార్యక్రమంలో సిజిఆర్ ఎఫ్ మెంబర్స్ ఎస్ హరిబాబు, వై.శ్రీధర్‌కుమార్, ఏఈ జయంతి, లక్ష్మన్‌కుమార్, బిఎల్ వి నాయుడు, వి శివ,షిర్డీ సాయి ఆలయ కమిటీ చైర్మన్ కొయ్య రమణారెడ్డి వైస్సార్సీపీ నాయకులు కొలిపాక అప్పారావు, ధర్మాల వ్యాస శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోజనాలపై హామీతో హెడ్డీఎఫ్సీ లైఫ్ క్లిక్ 2 అచీవ్

ఆరిలోవ, డిసెంబర్ 13, ప్రభాతవార్త

జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్‌ఎఫేసీ లైఫ్, కొత్త ప్రొడక్టిహెడ్డీఎఫ్సీ లైఫ్ క్లిక్ -2 అచీవ్ ని ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలపారు. ఇది హామీ ప్రయోజనాలను అందించే పొదుపు జీవిత బీమా పథకమని త మ ప్రియమైనవారి భవిష్యత్తును కాపాడేందుకు, వారి ఆర్ధిక లక్ష్యాలను అందుకోవడం కోసం ఈ ప్లాన్ రూపొందించబడిందన్నారు. ఈ కొత్త ప్లాన్ లాంచింగ్ సందర్భంగా హెచ్‌ఎఫ్సీ లైఫ్ ప్రొడక్ట్స్ అండ్ సెగ్మెంట్స్ హెడ్ అనీష్ ఖన్నా మాట్లాడుతూ ప్రతి విషయం ఒక కలతో మొదలవుతుందని, ఎంత పెద్ద కల అయినా దానిని సాకారం చేసుకోవడం కోసం, సురక్షితమైన అడుగుతో మొదలుపెట్టాలని, అదేవిధంగా సాధారణ పొదుపు ఇంకా ప్రణాళికల ప్రకారం జీవిత లక్ష్యాలు నెరవేరుతాయని, ఇప్పుడు హెడ్డీఎఫ్సీ లైఫ్ క్లిక్ 2 అచీవ్ ప్రొడక్టో కలలను నెరవేర్చుకునే ప్రయాణంలో భాగంగా మొదటి అడుగును సురక్షితంగా వేయవచ్చని, ఇది హామీ గల రాబడులు అందించే సౌలభ్యంతో, కలలను సాధించుకోవడానికి అపరిమిత కాంబినేషన్లను అందించే ప్లాన్ అని అన్నారు.





ఏఐసిసి అధ్యక్షులు పార్లమెంట్లో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేతో ప్రత్యేక హోదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జేప నారాయణరావు నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ప్రత్యేక హోదా అంశానికి ఖర్గే పూర్తి మద్దతు హామీ ఇచ్చారు అనంతరం సమావేశ అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా పోరాట సమితి నాయకులతో మల్లికార్జున ఖర్గే కలిసారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## అడుగడుగునా లోకేష్‌కు స్వాగతం

నక్కపల్లి,డిసెంబర్13,ప్రభాతవార్త



యువగళం పేరుతో బుధవారం ఉదయం కృష్ లేఅవుట్ సారిపల్లివాని పాలెం నుంచి మొదలైన పాదయాత్ర అడుగడుగునా మహిళలు, విద్యార్ధిని విద్యార్థులు, జీడిపిక్కల కార్మికులు స్వాగతం పలికారు. ముందుగా లోకేష్‌ను శిభిరం వద్ద మాజీ మంత్రి చింతకాయల



అయ్యన్నపాత్రుడు, ఎమ్మెలీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు గవిరెడ్డి రామానాయుడు, బుద్దా నాగజగదీష్, చింతల రామకృషా రెడ్డి, చింతకాయల విజయ్, బైరా ఫౌండేషన్ ఛైర్మన్, బైరా దిలీప్ చక్రవర్తి, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, వినోద్ రాజు, నల్లల వెంకట రాజు, కురందాసు నూకరాజు, కోన అప్పలరాజులు కలిశారు. అనంతరం అడుగులో అడుగువేస్తూ, వంగలపూడి అనితమ్మ నాయకత్వంలో పాదయాత్ర కొనసాగింది.

## లోకేష్‌కు శ్రీకృష్ణుడి చిత్రపటం అందజేసిన యాదవులు

నక్కపల్లి,డిసెంబర్13,ప్రభాతవార్త

లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా మండలంలోని యాదవ సంఘాలకు చెందిన యువకులు కోన అప్పలరాజు, కురందాసు నూకరాజు, గొనగాల రామకృష్ణ, నాగరాజు, కురందాసు సింహాచలంలు శ్రీకృష్ణుడి చిత్రపటాన్ని అందజేశారు. వారితో పాటు మాజీ సర్పంచ్ వంగలపూడి గోవింద ఉన్నారు.

## లోకేష్‌తో పాదయాత్రలో శివదత్తు



నక్కపల్లి,డిసెంబర్13,ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు లోకేష్‌తో పాటు పాదయాత్రలో నడిచారు. జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులను లోకేష్‌కు పరిచయం చేశారు.

## ఆకట్టుకున్న బైరా ఫ్లెక్సీలు

యలమంచిలి,డిసెంబర్13,ప్రభాతవార్త

లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం ముగించుకొని యలమంచిలి నియోజకవర్గంలో అడుగుపెడుతున్న సందర్భంలో బైరా ఫౌండేషన్ ఛైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి ఏర్పాటు చేసిన భారీ స్వాగత ద్వారాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మాజీ ఎంపి పప్పల చలపతిరావు, పార్టీ నాయకులు ప్రగడ నాగేశ్వరావు, జనసేన నాయకులు సుందరపు విజయ్‌కుమార్, బైరా ఫౌండేషన్ సభ్యులు బ్రహ్మానాయుడు, బషీర్‌లు ఆధ్వర్యంలో జరిగిన ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



## గింజాలను అభినందించిన లోకేష్

నక్కపల్లి,డిసెంబర్13,ప్రభాతవార్త

యువగళం పాదయాత్ర సందర్భంగా బీసీ వర్గాలకు ఏర్పాటు చేసిన సదస్సును అనితమ్మ నాయకత్వంలో విజయవంతం చేసిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావును అభినందించారు. కురందాసు నూకరాజు, వైబోయిన రమణ, కాశీ విశ్వనాథ్, గోసల చినతాతారావు, గింజాల శ్రీనులు ఉన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Padagadi Krishna S/O Pedagadi Surya Rao R/O Plot No. 54/55, Mahadevapuram Colony, Kanuru, NTR District changing my name from Padagadi Krishna to Pedagadi Krishna S/O Pedagadi Surya Rao henceforth being called as Pedagadi Krishna for all purposes. (Ro.No.40133)

★ I, Duvvada Lakshmi W/O Duvvada Vijaya Kumar R/O Plot No. 18, Dolanagar, Visakha (A) Colony, Srikakulam, changing my name from Duvvada Lakshmi to Duvvada Lakshmi Bhargavi W/O Duvvada Vijaya Kumar henceforth being called as Duvvada Lakshmi Bhargavi for all purposes. (Ro.No.40206)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



మహా విశాఖ నగర పాలక సంస్థ

పబ్లిక్ నోటీసు

Rc.No.696/2023/ACP-III/G1 Dt. 13-12-2023

మహా విశాఖ నగర పాలక సంస్థ, , విశాఖపట్నం వారు నార్త్ ఎక్స్టెన్షన్ నుండి నరసింహానగర్ వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 24.00 మీటర్ల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించియున్నారు. ప్రతిపాదిత రహదారి అభివృద్ధిని చూపుతూ రోడ్డు అభివృద్ధి ప్రణాళికను నిబంధనలు అనుసరించి ప్రతిపాదిత 80' రోడ్డు నార్త్ ఎక్స్టెన్షన్ నుండి నరసింహానగర్ వరకు రేసపువానిపాలెం గ్రామంలోని సర్వే నెం. 6P, 7P మరియు అల్లిపురం గ్రామంలోని సర్వే నెం. 1P, 2P రహదారి అభివృద్ధి ప్రణాళిక (RDP) No.13/2023/ACP-III/GVMC ఆమోదించియున్నారు. ఆమోదింపబడిన మాస్టర్ ప్లాన్-2041 నందు సదరు రోడ్డు 24మీ. జి.వో. ఎం. ఎస్. నెం.136, తేది. 08.11.2021. ఈ కార్యాలయము తరపున ప్రస్తుతము 18 మీ. (60 అడుగులు) రహదారి అభివృద్ధి చేయుచున్నారు మరియు ప్రభుత్వము వారు నూతనముగా జారీచేసిన Govt Memo.No.2250050/M2/2023, dt.30.10.2023 ప్రకారము నార్త్ ఎక్స్టెన్షన్ నుండి నరసింహానగర్ వరకు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులకు టి.డి.ఆర్. ఇచ్చుటకుగాను సంబంధిత జాబితాను జి.వి.యమ్.సి. ప్రధాన కార్యాలయము నందు, జోన్-3, ఆశీలమెట్ట జోనల్ కార్యాలయమునందు ప్రదర్శించడమైనది మరియు జి.వి.యం.సి. వెబ్ సైట్ నందు పొందుపరచడమైనది.

కావున ఈ జాబితా ప్రతి నందు ఎటువంటి అభ్యంతరములు / సూచనలు ఉన్న యెడల జి.వి.యం.సి. ద్వారా వెలువడిన ఈ నోటిఫికేషన్ తేది నుండి 15 రోజులలోపు జి.వి.యం.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు / సూచనలు మొదలగునవి లేని యెడల నిబంధనల ప్రకారం జాబితాను ఆమోదించబడునని తెలియజేయడమైనది.

Sd/- కమీషనర్, జి.వి.యం.సి.

# దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్..



ప్రముఖులు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు.. తమ వ్యక్తిగత, కుటుంబ రక్షణ కోసం బాడీగార్డ్స్‌ని నియమించుకోవడం తెలిసిందే! అనుక్షణం వెన్నంటే ఉంటూ యజమాని ప్రాణాలకు తన ప్రాణాలను పణంగా పెట్టే ఈ సాహసోపేతమైన/ప్రమాదకర వృత్తిలో సాధారణంగా పురుషులే కనిపిస్తుంటారు. కానీ మహిళలకూ ఆ సత్తా ఉందని నిరూపించారు గురుగ్రామ్‌కు చెందిన వీణా గుప్తా. దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్‌గా పేరుగాంచిన ఆమె.. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతోమంది ప్రముఖులకు ఎస్కార్ట్ సేవలందించారు. ఈరంగంలో మరింతమంది మహిళల్ని తీర్చిదిద్దడానికి ఓ సంస్థను స్థాపించారామె. ప్రస్తుతం ఓ వైపు అంగరక్షకురాలిగా సేవలందిస్తూనే.. మరోవైపు మహిళలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పుతూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నారు వీణ. శారీరక దృఢత్వం ఉంటే సరిపోదు. సమయస్ఫూర్తితో ఆలోచించే నేర్పూ కావాలంటోన్న ఈ లేడీ బాడీగార్డ్ అసలు ఈ రంగంలోకి ఎలా వచ్చారో తెలుసుకుందాం...

హరియాణాలోని ఓ పల్లెటూళ్లో పుట్టిపెరిగారు వీణ. ఆమెకు నలుగురు అక్కచెల్లెళ్లు. అమ్మాయిలు ఇంటి పట్టునే ఉండాలన్న సంప్రదాయ కట్టుబాట్లున్న కుటుంబం ఆమెది. అయితే ఇలాంటి ఆంక్షలు ఆమెకునచ్చేవికావు. చిన్నతనం నుంచి రెబల్‌గా, టామ్‌బాయ్‌లా పెరిగిన ఆమె. ఎవరితోనూ మాట పడేవారు కాదు. అమ్మాయిల్ని తక్కువ చేసి మాట్లాడితే.. ఎదురు సమాధానమిచ్చేవారు వీణ. నేను మా అక్కచెల్లెళ్లతో కలిసి బయటికి వెళ్లినప్పుడల్లా ఎవరో ఒకరు ఏదో ఒక మాట అనేవారు. అబ్బాయిలు ఏడిపించేవారు. అలాంటి వారికి మాటలతో కాదు.. చేతలతో సమాధానం చెప్పాలనుకున్నా. అందుకే ఆత్మరక్షణ విద్యలు నేర్చుకున్నా. ఆపై ఇలాంటి వేధింపులనుంచి నన్ను నేను కాపాడుకోవడంతో పాటు.. మా గ్రామంలో ఈవ్‌టీజింగ్‌కు గురయ్యే అమ్మాయిలకూ అండగా నిలవడం మొదలుపెట్టా. అంటున్నారు వీణ.

**పోలీసు కాలేకపోయా !...** ముక్కుసూటిగా మాట్లాడే నైజం లాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే నేర్పు ఉన్న వీణ.. చిన్నతనం నుంచి పోలీసు ఉద్యోగంలో చేరాలనుకున్నారు. కానీ ఎత్తు తక్కువగా ఉండడం, తన కుటుంబం నుంచి తగిన ప్రోత్సాహం అందకపోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారామె. హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో డిగ్రీ, మాస్టర్స్ పూర్తిచేశాక.. సుమారు ఎనిమిదేళ్ల పాటు ప్రముఖ హోటల్స్‌లో అతిథ్య రంగంలో సేవలందించారు. ఇదే సమయంలో పెళ్లే. ఓ పాపకు తల్లయ్యారామె.

**దెప్పిపొడుపులు భరించా !** ఇలా తాను ఎంచుకున్న ఈ రంగం తన కుటుంబ సభ్యులకే కాదు. ఆమె భర్తకూ నచ్చలేదు. ఒకానొక సమయంలో నేను కావాలో, ఈ ఉద్యోగం కావాలో తేల్చుకో అంటూ సవాలు విసిరిన తన భర్తకు.. 'నేను దేన్నైనా త్యాగం చేస్తాను..కానీ నా వృత్తిని కాదం'టై మొండిగా సమాధానమిచ్చారు వీణ. ఈ మొండితనంతోనే తానెందుకు సొంతంగా ప్రముఖులకు ఎస్కార్ట్ సేవలందించ కూడదు? అని ఆలోచించిన ఆమె.. 2008లో గురుగ్రామ్ వేదికగా సీమ్ రిస్క్ సొల్యూషన్స్ పేరుతో ఓ సంస్థను ప్రారంభించారు. ప్రముఖులు ఆయా, ప్రత్యేక సందర్భాలకు పెద్ద ఎత్తున రవాణా చేసే సరుకులకు.. రక్షణ సేవలంధించే సంస్థ ఇది.



సాధారణంగా భాడీగార్డ్ అంటే పొడవుగా, చక్కటి దేహదారుఢ్యం కలిగి ఉంటారనేది చాలామంది భావన. సంస్థ ప్రారంభించిన మొదట్లో ఈ రెండు లక్షణాలూ నాకు లేవు. మగాళ్ల బట్టలేసుకున్నా పొట్టిగా, అణకువ గల అమ్మాయిగా కనిపించేదాన్ని. దాంతో చాలామంది నన్ను చూసి.. ఓ మహిళవి.. నువ్వేం మాకు రక్షణ కల్పించగలవు? అని దెప్పిపొడిచేవారు. అయితే నా దృష్టిలోబాడీగార్డ్ అయినా, సెక్యూరిటీ ఆఫీసర్ అయినా.. శారీరక దృఢత్వం ఉంటే సరిపోదు. పరిస్థితులకు అనుగుణంగా సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకునే నేర్పు ముఖ్యం. అందుకే వాళ్లలా అన్నప్పుడు ఆ నేర్పునాలో ఉంది. ఈ వృత్తికి నేను పర్‌ఫెక్ట్ అనుకునేదాన్ని.. అంటూ తనకెదురైన పలు అనుభవాల్ని పంచుకున్నారు వీణ.

**చీరే.. ఆయుధం..** తన సంస్థను అభివృద్ధి చేసే క్రమంలో మార్షల్ ఆర్ట్స్, కరాటే, బాక్సింగ్ , కత్తిసాము పిస్టల్ వాడకం వంటి విద్యలెన్నో నేర్చుకున్నారు వీణ. సుమారు 15 ఏళ్ల నుంచీ ఈ రంగంలో కొనసాగుతోన్న ఈ లేడీ బాడీగార్డ్.. తన సంస్థ ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతోమంది ప్రముఖులకు, సంస్థలకు ఎస్కార్ట్ రక్షణ సేవలందించారు. అమెరికన్ బలియనీర్ 'సామ్ జెల్'తో పాటు అమెరికాలో ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన సంస్థ 'నోవెలిస్', ఆమ్‌వే, అడోబ్, గాగుల్స్, బార్‌క్లేస్ బ్యాంక్.. వంటి ప్రతిష్టాత్మక సంస్థల రక్షణ కోసం విచేశారామె. అంతేకాదు.. పలు ప్రముఖ విమానయాన సంస్థలు, సరుకు రవాణా చేసే కంపెనీలూ వీణ సేవల్ని వినియోగించుకున్నాయి. ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త అరుణ్ నాయర్ పెళ్లి సమయంలో హంగరీ దేశ రాకుమారుడు ఆయన భార్యకూ బాడీగార్డ్‌గా వ్యవహరించారామె. తన సంస్థ వేదికగా ఎంతమంది యువతీ యువలకులకు ఆయా రక్షణ విద్యల్లో శిక్షణనిస్తూ.. వారందరినీ ఓ బృందంగా తయారుచేసుకొని తన వ్యాపారాన్ని మరింతగా విస్తరించారు వీణ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన నగరాల్లోనూ తన సంస్థ శాఖల్ని తెరిచిన ఆమె. మహిళల్ని పురుషుల్ని సెక్యూరిటీ ఆఫీసర్లుగా తీర్చిదిద్దుతున్నారు. ఇలా దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్‌గా పేరు తెచ్చుకొని.. ఈ రంగంలోకి మరింతమంది మహిళలు రావడానికి స్ఫూర్తిగా నిలిచారామె.

అందరూ నన్ను లేడీ బాడీగార్డ్, దబాంగ్ సింగ్ అని పిలుస్తుంటే గర్వంగా అనిపిస్తుంటుంది. కొన్ని ఈవెంట్లకు ప్రొఫెషనల్ డ్రెస్సింగ్‌లో కాకుండా చీరకట్టులోనే హాజరవుతుంది. దీనివల్ల అందరితో కలిసిపోయి.. ప్రమాదకర వ్యక్తుల్ని పట్టుకోవడం సులభమవుతుంది. ఇలా అప్పుడప్పుడూ చీరకట్టునూ ఆయుధంగా మలచుకుంటా. అయితే నేను ఏ వేషధారణలో ఉన్నా, ఎక్కడున్నా.. నా కళ్లు నా క్లైంట్ రక్షణ పైనే ఉంటాయి. అంటారు వీణ.

**అమ్మాయిలకు.. ఆత్మరక్షణ !.......** ఓవైపు మహిళా బాడీగార్డ్‌గా బిజీగా ఉన్నప్పటికీ.. మరోవైపు అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్యలూ నేర్పుతున్నారు వీణ. విమెన్ ఇన్ సేఫ్టీ, మై సెక్యూరిటీ, మై రెస్పాన్సిబిలిటీ పేర్లతో వారికి ప్రత్యేక తరగతులు, వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారామె. అంతేకాదు.. జుంబా డ్యాన్స్‌తో ఫిట్‌నెస్‌ను పెంచుకోవడం, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల్ని ఎదుర్కోవడం, స్కూల్లో పిల్లల రక్షణ, పిల్లలపై వేధింపులు–నివారణ చర్యలు.. తదితర అంశాల పైనా అవగాహన కల్పిస్తున్నారు వీణ. ❑

# పాదాలు వాస్తున్నాయా ?



గర్భిణుల్లో, ఎక్కువసేపు కూర్చున్న వారిలో పాదాల వాపు సహజమే. పాదాల్లో నీరు చేరడమే ఇందుకు కారణం. సాధారణంగా ఇది ఒకట్రెండు రోజుల్లో తగ్గినా.. కొన్నిసార్లు శరీరం బరువుగా అనిపించి.. అడుగు ముందుకు వేయలేని పరిస్థితి ఎదురవుతుంటుది మరి, ఇంతకీ పాదాల్లో వాపు ఎందుకొస్తుంది? దీన్నుంచి బయటపడాలంటే తీసుకోవాల్సి జాగ్రత్తలేంటో తెలుసుకుందాం.

**కారణాలివే !...** మన శరీరంలో అణువణువూ నీరు ఉంటుంది. ఈ నీటి శాతం తగ్గినా, ఎరిగినా కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అందులో పాదాల వాపు కూడా ఒకటి. నెలసరికి కొన్ని రోజుల ముందు హార్మోన్లలో వచ్చే మార్పులూ ఈ సమస్యకు కారణమవుతాయి. మూత్రపిండాల్లో సమస్యలు, కాలేయ సమస్యలు, హృద్రోగాలు, మొదలైన వాటి వల్ల కూడా పాదాల్లో నీరు చేరడం సహజం. దీంతో శరీరం బరువుగా అనిపిస్తుంది. కీళ్లు, కండరాల్లో నొప్పులు వస్తాయి. నీటి శాతం మరింత పెరిగితే పాదాలు, కాళ్లు ఉబ్బుతాయి.

**ఇలా చేసి చూడండి ! .....**

- పాదాల వాపు సమస్యను తగ్గించుకోవాలంటే ముందుగా ఉప్పు వినియోగాన్ని తగ్గించాలి.
- కారం, మసాలాలు మితిమీరి తీసుకోవడం. తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాన్ని ఎంచుకోవాలి.
- బార్లీ, అల్లం, ఆకుకూరలు, అరటిపండ్లు, మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.



టొమాటొ రసం తాగితే మంచిది.

- . పడుకునేటప్పుడు పాదాల కింద దిండు పెట్టుకోవడంతోపాటు నడక, సైకిల్ తొక్కడం.. వంటి వ్యాయామాలు, కాళ్లు పైకి ఎత్తి చేసే అసనాలు సాధన చేయాలి.

**మునగాకుతో...** మనగాకు రెమ్మలను తీసుకుని ఆకులు తూచేయ్యాలి. ఆ కడలను చిన్న ముక్కలుగా తరిగి, అందులోంచి గుప్పెడు తీసుకొని రెండు గ్లాసుల నీటిలో వేసి



మరిగించాలి. నీరు సగం అయ్యాక ఆ కషాయాన్ని వడకట్టి, అందులో అరచెంచా మిరియాల పొడి, కొద్దిగా ఉప్పు వేసుకొని వేడివేడిగా తాగాలి. ఈ కషాయం శరీరంలో ఉన్న అధిక నీటిని మాత్రం రూపంలో బయటికి పంపింఏస్తుంది. తద్వారా వాపు సమస్య చాలా త్వరగా అదుపులోకి వస్తుంది. అలాగే బార్లీ గింజలు ఉడికించిన నీటిని రెండు పూటలా తాగిన సమాన ఫలితం ఉంటుంది. ❑

# కొప్పుని పంజరంలో పెట్టేదామా !





'జుట్టున్నమ్మ ఏ కొప్పయినా పెడుతుందన్నది పాత సామెత.. ఎలాంటి కొప్పు పెట్టినా ఈ హెయిర్ బన్ కేజ్‌తో దాన్ని అందంగా కనిపించేలా చేయొచ్చన్నది నేటి యువత మాట. మరింకెందుకాలస్యం నచ్చిన స్టైల్‌లో కురులను ముడి వేసి.. ఈ యాక్సెసరీని పెట్టి జతగా ఇచ్చిన పిన్నులతో లాక్ చేస్తే సరి. వేడుకైదైనా అందరితోనూ వారెవ్వా అనిపించేయొచ్చు.





# పైనాపిల్ స్వీట్

అనాసకాయ ముక్కలు – 2 కప్పులు (మెత్తగా గుజ్జులా చేసుకుని, వడకట్టుకోవాలి)
జీడిపప్పు– పావుకప్పు (నానబెట్టి, మెత్తగా మిక్సీ పట్టుకోవాలి)
పంచదార పొడి – అరకప్పు,
చిక్కటి పాలు – కప్పులు, కొబ్బరి పొడి – అరకప్పు (అభిరుచిని బట్టి)
ఫుడ్ కలర్ – కొద్దిగా (నచ్చిన కలర్), ఏలకుల పొడి– అర టీ స్పూన్,
డ్రైఫ్రూట్స్ ముక్కలు – కొద్దిగా.

తయారీ : ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని, పాత్రలో పాలు పోసుకుని, గరిటెతో తిప్పుతూ.. చిన్న మంటపైన కాచాలి. తర్వాత అనాస గుజ్జు, జీడిపప్పు పేస్ట్, కొబ్బరి పొడి వేసుకుని గరిటెతో ఉండాలి. కాస్త దగ్గర పడిన తర్వాత పంచదార, ఏలకుల పొడి, ఫుడ్ కలర్ వేసుకుని బాగా కలుపుకుని.. దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నచ్చిన షేప్‌లోఎ బర్ఫీలు చేసుకుని.. డ్రైఫ్రూట్స్ ముక్కలతో వాటిపై ఒత్తుకుని సర్వ్ చేసుకోవాలి. ❑



# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

**సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్,లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com**

# బాలింతలకు ఈ జాగ్రత్తలు అవసరం

ప్రశ్న : మా అమ్మాయి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. చాలా ఏళ్ల తరువాత వారి ఇంట్లో మగబిడ్డ పుట్టడంతో ఇంటిల్లిపాది చాల ఆనందపడుతున్నారు. మా అల్లుడుకి ఉన్న ఇద్దరు అన్నలకు ఇద్దరేసి అమ్మాయిలు ఉన్నారు. ఇప్పుడు ఆ ఇంట్లో మగపిల్లాడు పుట్టడంతో ఆనందిస్తున్నారు. అయితే మా అమ్మాయిలో సంతోషం ఏకోశానా కనిపించడం లేదు. చాల నీరసం, నిరాశ వ్యక్తం చేస్తున్నది. అప్పుడప్పుడు కన్నీళ్ళు పెట్టుకుంటున్నది. ఏదో తెలియని ఆందోళన, వ్యాకులత వ్యక్తం చేస్తున్నది. రాత్రుల్లో సరిగ్గా నిద్రపోవడంలేదు. గతంలో ఉన్న చాలాకీతనం ఇసుమంతైనా కనిపించడం లేదు. సహజంగా ప్రతి తల్లి ప్రసవానంతరం కొంత నీరసంగా ఉంటారు. ఒకటి రెండు రోజుల్లో కోలుకుంటారు. అయితే మా అమ్మాయి వారం రోజులు అవుతున్నా అలాగే ఉంది. మా అమ్మాయికి ప్రసవం చేసిన డాక్టరును అడిగితే ప్రసవానంతర మానసిక సమస్య వల్ల అలా ఉందని, ఇంకో వారంలో కోలుకుంటుందని చెప్పారు. నా స్నేహితురాలు ఒకామె ఒకసారి మానసిక వైద్యుని సంప్రదిస్తే మంచిదని సలహాఇచ్చింది. ఈ మధ్యకాలంలో ప్రసవానంతర సమస్యలు ఎక్కువ అయ్యాయని చెప్పారు. మా అమ్మాయి డిప్రెషన్‌తో బాధపడుతుండవచ్చుని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే అది సైకోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉందని చెప్పారు. అలాగే బాలింతను చాలా జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ పరిస్థితులలో మేము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న దానిపై కొంత అవగాహన కల్పించగలరు. అలాగే ప్రసవానంతరం వచ్చే మానసిక సమస్యలు వాటి పరిష్కారమార్గాలు సూచించగలరు.

**- లక్ష్మీప్రసన్న, విశాఖపట్నం**

**జవాబు :** అమ్మా, తల్లికావడం ప్రతిమహిళకు ఆనందమే. ఒక విధంగా చెప్పాలంటే జీవితం సార్థకం అయినట్టే భావించాలి. మాతృత్వానికి మించిన మాధుర్యం ప్రపంచంలో మరొకటి ఉండదు. అయితే తల్లికావడం అంటే పునర్జన్మలాంటిది అనే నానుడి ఉంది. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి పలు శారీరక మానసిక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. హార్మోన్లలో కలిగే మార్పుల వల్ల ఇవి సంభవిస్తాయి. గర్భంలో మరొక ప్రాణం ప్రవేశించగానే కొన్ని మార్పులు సంభవిస్తాయి. అలాగే కొన్ని రసాయనాల మార్పువల్ల మనసులో ఆందోళన కలుగుతుంది. దీని వల్ల ఒత్తిడి, డిప్రెషన్, సైకోసిస్ లాంటి రుగ్మతలు తలెత్తే అవకాశం కొందరిలో ఉంటుంది. కొద్దిపాటి దిగులు, భయం, నీరసం, నిస్సత్తువలాంటి అంశాలు లేదా లక్షణాలు అందరిలోను కొద్దో గోప్పో కనిపిస్తాయి. అలాగే ప్రసనానంతరం కూడా ఇలాంటి సమస్యలు కొద్ది మందిలో కనిపిస్తాయి. ప్రసవానంతరం ఒకటి రెండు వారాల పాటు ఉండే మానసిక మాంద్యాన్ని లేదా దిగులు బాధని 'బేబీబ్లూస్' అంటారు. ఈ సమస్య పది, పదిహేను రోజుల్లో తగ్గిపోతుంది. అంటే శరీరం, మనసు తనంకుతానే సర్దుకుని సాధారణ పరిస్థితి వచ్చేస్తుంది. అయితే ఈ లక్షణాలు ఎక్కువ రోజులు కనిపిస్తే మాత్రం డిప్రెషన్‌గా భావించాలి. డిప్రెషన్‌లో ఆత్మహత్యా భావన, స్వీయ నింద, స్వీయ హాని లాంటి లక్షణాలు కనిపిస్తాయి. సైకోసిస్ అయితే మరింత విపరీత ధోరణి, ప్రవర్తన వ్యక్తం చేస్తుంటారు. ఇలాంటి మానసిక సమస్యలు తలెత్తనపుడు మానసిక నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది. సమస్య ఒక మోస్తరుగా ఉంటే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించినా లేదా డాక్టరు అవగాహన కల్పించినా సరిపోతుంది. తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అలాగే ఆహారం, నిద్ర, ఇతర అంశాలలో జాగ్రత్త వహించాలి. కాగా ప్రసవం తరువాత కొందరు మహిళల్లో వెన్ను నొప్పి, కాళ్ళు నొప్పులు, తొడలు, పిరుదుల్లో నొప్పులు ఎక్కువగా ఉంటాయి. గర్భిణుగా ఉన్నప్పుడు గర్భాశయం బరువు వెన్నుపూసపై పడటం వల్ల కండరాల పటుత్వం తగ్గి వెన్నునొప్పి వస్తుంది. ప్రసవ సమయంలో కాన్పు కష్టమైనపుడు వెన్నుపూస కింది భాగంలో నరాలపై ఒత్తిడి పడటం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ప్రసవం తరువాత మూత్రాశయంలో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రసవం తరువాత కొందరు రెండు మూడు రోజులు ఆహారం సరిగా తీసుకోరు. తగినంత నీరు త్రాగరు. దీనివల్ల మలబద్ధకం వస్తుంది. కొంతమందికి ఆపరేషన్ తర్వాత పొట్టపై వేసేకుట్లతో చీము పట్టి కొన్ని సమస్యలకు దారితీయవచ్చు. కొందరికి రొమ్ముల్లో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రసవం తర్వాత మహిళల్లో రక్తస్రావం కూడ సహజమే. అతికొద్ది మందిలో ఫిట్స్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే బాలింతలకు జ్వరం రావడం, జననాంగాలలో ఇన్ఫెక్షన్‌లు రావడంలాంటివి జరుగుతుంటాయి. కొందరిలో పాలు పడక పోవడం జరుగుతుంటుంది. బిడ్డ పాలు తాగక పోవడం కూడా సమస్యగా ఉంటుంది. కాబట్టి ఇలాంటి సమస్యల పట్ల అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటించడం మంచిది. బాలింతలకు కూడా తమ సమస్యల మీద అవగాహన కల్పించి తట్టుకునేలా వారిలో ఆత్మ విశ్వాసం పెంచాలి. అయితే స్వంత ఆలోచనల కంటే డాక్టరు సలహాలు పాటించడం ఉత్తమం. మానసిక సమస్యలు తలెత్తినపుడు మరింత జాగ్రత్తలు పాటించాలి. అవసరం అయితే మానసిక చికిత్స చేయించాలి. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె బేబీ బ్లూస్‌తో బాధపడుతున్నదని భావించాల్సి ఉంది. డాక్టర్ చెప్పినట్టు మరొక వారంలో కుదుట పడుతుంది. ఇంకా కొనసాగితే మాత్రం సైకియాట్రిస్టును సంప్రదించండి. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



వ్యథ

# తొందరవద్దు



స్వప్నాలను తన మహిమలను చాటుకోవటానికి కాకుండా, భక్తుల ఈతి బాధలను తీసివేయడానికి సాయిబాబా ఉపయోగించాడు. సాయి భీమాజీ పాటిల్‌కు స్వప్నంలో వ్యాధిని నిర్మూలించాడు. మానవుని నీతిపరునిగా చేయటానికి స్వప్నాన్ని ఉపయోగించారు గోవిందభావు విషయంలో భక్తి భావాన్ని పెంపొందింప చేయటానికి కూడా సాయి స్వప్నాలను వాడుకున్నారు. ఒకసారి బాబా, రామచంద్ర వాసువేగైసాస్ అనే భక్తునికి స్వప్నంలో కనిపించి 53నాకు బిక్షగా ఇవ్వు అని అడిగారు. సాయి తాను బీదవాడు కాబట్టి 53రూపాయలు కాక 53 కాసులను సమర్పిం మన్నారని భావించి, 53 కాసులను సమర్పించాడు. హేమాడ్‌పంత్, సాయి భావన అది కాదని, 53 అధ్యాయాలున్న ప్రామాణిక గురుచరిత్ర పారాయణ చేయమని అర్థమని తెలుపగా, గైసాస్ దానానా పారాయణ చేసాడు. ఇంకను సాయి తన భక్తుడైన సాఠేకి స్వప్నములో గురుచరిత్రను చేతిలో పట్టుకుని, దానిలోని విషయములను బోధపరచునటు చేసినారు. ఈ విషయమై సాఠే కాకాకు తెలుపగా, సాయిని దాని భావమేమని అడిగెను. సాయి దానిని మరల సాఠే చదువవలెనని చెప్పెను. హేమాడ్‌పంత్ సాయిబాబా ఏప్రియల్ 2న బి.వి.దేవుకు స్వప్నములో కనిపించారని సాయి సచ్చరితలో వ్రాశారు. లోగడ సాయిబాబా దేవుకు జ్ఞానేశ్వరుడు రచించిన జ్ఞానేశ్వరిని పారాయణ చేయవలసినదని ఆదేశించారు. ఆ ఆదేశం ప్రకారం దేవు పారాయణ ప్రారంభించాడు. ఏప్రియల్ 2న సాయి బి.వి.దేవునకు స్వప్నములో కనిపించి 'భగవద్గీత బోధపడుచున్నదా? లేదా? అని ప్రశ్నించాడు. దేవు 'లేదు' అన్నాడు. సాయి 'ఇంకా ఎప్పుడు తెలిసికొనెదవు? అన్నారు. దేవు కన్నీరు కారుస్తూ 'నీ కృప వర్షించనిదే బోధపడుట కష్టముగా ఉన్నది అన్నాడు. సాయి చదువునపుడు నీవు తొందరపడుచు చదువుతున్నావు. నా ముందర చదువుము నా సమక్షమున చదువుము అన్నారు. దీనిని బట్టి పారాయణ చేయునపుడు సాయియే మన ఎదురుగా ఉన్నారని, నెమ్మదిగా పారాయణ చేయవలెనని దేవుకే గాక మనందరకూ తెల్పినట్లయినది. **- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం

## యువగళం పాదయాత్రకు పోటెత్తిన జన సందోహం

నక్కపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. బుధవారం ఉదయం లోకేష్ విడిది చేసిన క్రిష్ గోకులం నుంచి బయలుదేరిన లోకేష్‌కు అడుగడునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, మాజీ ఎంపీపీ వినోద్ రాజు నేతృత్వంలో లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. లోకేష్ పాదయాత్ర అడ్డురోడ్డు వచ్చేసరికి జంక్షన్ జనసంద్రమైంది. తిమ్మాపురం తెదేపా నాయకుడు కర్రి చంద్రశేఖర్ గజమాలతో లోకేష్‌కు స్వాగతం పలికారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన గీత కార్మికులు లోకేష్‌కు తమ సమస్యలను వివరించారు. పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన విశ్వనాథ శాస్త్రి వేద మంత్రాలతో లోకేష్‌ను ఆశీర్వదించగా, పాస్టర్‌ల బృందం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చెల్లాపురం నుంచి వచ్చినముస్లిం సోదరులు సమాజం ద్వారా ఆశీస్సులు అందించారు. అన్ని వర్గాల ప్రజలను పలకరిస్తూ లోకేష్ కరచాలనం చేశారు. లోకేష్‌ను చూసేందుకు ప్రజ్ఞ కాలేజ్ విద్యార్థినులు పెద్ద ఎత్తున రాగా వారితో సెల్ఫీ తీసుకుని వారిని ఆనంద పరిచారు. అనంతరం గోకులపాడు మీదుగా పెనుగొల్లు వద్ద మధ్యాహ్న భోజన విరామం చేశారు. ఈయన వెంట నాలుగు మండలాలకు చెందిన తెదేపా మండలశాఖ అధ్యక్షులు అమలకంటి కొప్పిశెట్టి వెంకటేష్ లాలం కాశీ నాయుడు పెద్ది రెడ్డి చిట్టిబాబు, మాజీ ఎంపీపీ వినోద్ రాజు, జనసేన నాయకులు బోడపాటి శివదత్, స్థానిక నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వేమన సంక్షేమ సంఘం రెడ్డి కుటుంబ ఆత్మీయ కలయికకు ముఖ్యఅతిథిగా కాయల

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ సీతమ్మధార కెవిఆర్ ఏస్టేట్స్ ఆఫీసు వద్దకు వేమన సంక్షేమ సంఘం (రెడ్డి సంక్షేమ సంఘం) రెడ్డి కుటుంబ ఆత్మీయ కలయిక మహోత్సవం ఈనెల 31న ముడసర్లోవ జరుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ , కెవిఆర్ ఏస్టేట్స్ చైర మ్ న్ మేనేజింగ్ పార్టనర్ కాయల సురారెడ్డి ని వేమన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఆహ్వానించడం జరిగింది.

## నాయకులు వ్యక్తిగత స్వార్థాలు

విశాఖపట్నం, డిసెంబర్ 13,ప్రభాతవార్త

మూడు జిల్లా ఇన్చార్జి వై.వి.సుబ్బారెడ్డి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పారిశ్రామికి ప్రాంతం 60వ వార్డు కార్పొరేటర్ మాజీ స్టాండింగ్ సభ్యులు పీవీ సురేష్ గతంలో చిన్న చిన్న విభేదాలు వలన పార్టీకి దూరమవడం బాధకరమని తదుపరి పార్టీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చొరవ తీసుకుని పారిశ్రామిక ప్రాంతంలో పార్టీ నిబద్ధత తో పనిచేసే పి వీ సురేష్ లాంటి వ్యక్తి మన పార్టీకి అవసరమని పార్టీ పెద్దలకు తెలియజేసి ఆయనపై ఉన్న సస్పెన్షన్ తొలగించి పార్టీలోకి తిరిగి ఆహ్వానించడం జరిగింది. పార్టీ పెద్దలు ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా పార్టీ కండువాను వేసి రాబోయే కాలంలో ఆనంద్‌కుమార్ గెలుపు బాధ్యతలు పీవీ సురేష్ భుజస్కందాల మీద వేసుకొని మనస్ఫూర్తిగా అంకుటిత దీక్షతో పార్టీ సైనికుడులా పనిచేయాలని పీవీ సురేష్ ని వై వి సుబ్బారెడ్డి కోరారు. తదుపరి జిల్లా మంతి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పీవీ సురేష్ లాంటి వ్యక్తి మన ఆనందన్నకు అండగా నిలిచి ఎటువంటి మనస్పర్థలకు అవకాశం లేకుండా మరల వైఎస్సార్ కుటుంబంలోకి పునరాగమనం చేయడం చాలా ఆనందంగా ఉందని జగనన్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రతి గడపగడపకు, చేసిన మేలుంటే తెలియజేసి జగన్ అన్నను ముఖ్యమంత్రిగా మరల చేసుకొనుటకు సమిష్టి కృషితో కార్యకర్తలు అందరూ కూడా ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది. 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ మాట్లాడుతూ మరల నా పునరాగామనానికి కృషిచేసిన ఆనంద్‌కుమార్ కి పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేసి నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆశయాలను ఖచ్చితంగా క్రమశిక్షణ నిబద్ధత, కలిగిన కార్యకర్తలా శక్తివంచన లేకుండా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆనంద్ అన్న గెలుసునకు కృషి చేస్తానని వై వి సుబ్బారెడ్డి అమర్నాథ్ సమక్షంలో పివి సురేష్ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ పార్టీ స్థానిక నాయకుల సమన్వయం చేసి పనిచేసి గెలుపు తీరాలకు చేర్చే విధంగా నా ప్రయత్నం ఖచ్చింతంగా ఉంటుందని మనస్ఫూర్తిగా తెలిపారు.

## ఉపాధిహామీ బకాయిలు 122 కోట్లు

7వ పేజీ తరువాయి..

వివరించారు. ఉపాధి హామీ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నిధులు విడుదల చేయనున్నదని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపుల్లో జాతీయ ఉపాధి హామీ పథకం అమలుకు 60వేల కోట్లు కేటాయించారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అదనంగా మరో పదివేల కోట్ల కేటాయించినట్లు తెలిపారు. అయితే గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక మ ంత్రిత్వ శాక నుంచి నిధులు మంత్రి వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి వేతనదార్లకు డీబీటీ విధానంలో వేతనాలు చెల్లించేందుకు ఎన్ఈ ఎఫ్ఎంఎస్ ను ప్రవేశపెట్టినట్లు కేంద్ర గిరిజవ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు వేతనదార్లు తమ వెసులుబాటును బట్టి బ్యాంకులు, ఏటీఎం, బిజినెస్ కరస్పాండెంట్స్ నెట్‌వర్కుల ద్వారా నగదును విత్‌డ్రా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖ అమలు చేస్తున్న ప్రీ మెట్రిక్ ఉపకారవేతనాలు, పోస్టు మెట్రిక్ ఉపకారవేతనాలుకూడా డీబీటీ విధానంలో నేరుగా గిరిజన విద్యార్థుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో నెలకొల్పిన కేంద్ర విద్యా సంస్థలకు శాశ్వత క్యాంపెస్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఎంపీ విజయసాయి రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. సెంట్రల్ యూనివర్శిటీ సవరణ బిల్లుపై బుధవారం ఆయన రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఏపీ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయంతోపాటు దాదాపుగా అన్ని కేంద్ర విద్యా సంస్థలను ప్రారంభించిందన్నారు. అయితే వాటికి శాశ్వత క్యాంపెస్‌ల నిర్మాణంలో మాత్రం జాప్యం జరుగుతోందన్నారు. దీనివల్ల కోర్సులు, ఇతర అకాడమిక్ కార్యకలాపాల విస్తరణకు అవకాశం లేకుండా పోతోందన్నారు. శాశ్వత క్యాంపెస్‌ల నిర్మాణం పూర్తయితేనే ఈ విద్యాసంస్థలు పూర్తిస్థాయిలో ఈ అకాడమిక్ కార్యకలాపాలను నిర్వహించుకోగలవన్నారు. కాబట్టి ఆయా విద్యాసంస్థల శాశ్వత క్యాంపెస్‌ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసే వాటిలో ఉన్నత విద్యా ప్రమాణాలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ మంత్రిని విజయసాయిరెడ్డి కోరారు.

## దేశంలో పెరుగుతున్న కొత్త తరం సీఎంల సంఖ్య

### 1960ల్లో పుట్టిన సీఎంలు ఇప్పుడు అధికారంలో 11 మంది : ఎంపీ విజయసాయి రెడ్డి

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 ఏళ్ల నిండుతున్న నేపథ్యంలో దేశంలో 28 రాష్ట్రాలు , రెండు కేంద్ర పాలిత ప్రాంతాల సీఎంల వయస్సుపై దృష్టి సారిస్తే ...ఆసక్తికర విషయాలు కనిపిస్తాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఐదు రాష్ట్రాల్లో కొత్త సీఎంలలో నలుగురు ప్రమాణస్వీకారం చేయగా, రాజస్థాన్ సీఎంగా భజన్‌లాల్ శర్మ శుక్రవారం ప్రమాణం చేస్తారు. ఈ సందర్భంగా 30 మంది సీఎంల (కేంద్రపాలి ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి సీఎంలతో కలిపి) ఏ దశాబ్దాల్లో పుట్టారో వివరాల్లోకి వెళ్తే, దేశంలో స్వాతంత్ర్యం రావడానికి ఒకటిరెండు ఏళ్ల ముందు పుట్టిన సీఎంలు ఇద్దరే కనిపిస్తారు. పినరయి విజయన్ (కేరళ) 1945 లో, నవీన్ పట్నాయక్ (ఒడిశా) 1946లో జన్మించారు. సిద్దరామయ్య (కర్ణాటక) స్వాతంత్ర్యం రావడానికి కొద్ది రోజులు ముందు 1947 ఆగస్టు 3న జన్మించారు. వీరితోపాటు 1940 దశకంలో పుట్టిన సీఎం ఇటీవల మిజోరంలో అధికారంలోకి వచ్చిన జడ్‌పీఎం పార్టీ నేత లాల్దుహోమా. ఆయన 1949 ఫిబ్రవరి 22న పుట్టారు. అంటే 70 ఏళ్లు దాటిన సీఎంలు దేశంలో ఈ నలుగురు మాత్రమే. స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటిన సమయంలో మనం కుణ్ణంగా పరిశీలిస్తే, భారతదేశంలో 60 ఏళ్లు లేదా 50 సంవత్సరాలు నిండకుండానే సీఎం పదవి చేపడుతున్న నాయకుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని అర్థమవుతుంది. 1980ల్లో పుట్టి యువ నాయకులు ఇంకా ఎక్కువగా ఈ రాష్ట్రాలలోనూ సీఎంగా ఉన్నారు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ మరణించిన ఏడేళ్ల తర్వాత 1970ల్లో జన్మించిన నాయకులు 8 మంది ఇప్పుడు వివిధ రాష్ట్రాల సీఎంలుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగానే మొదటి పదవీకాలం దిగ్విజయంగా పూర్తిచేసుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో ఏడుగురు సీఎంలు, పేమా ఖాండూ, ప్రమోద్ సావంత్, హేమంత్ సోరెన్, కాన్రాడ్ సంగ్మా, యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామీ, భగవంత్ సింగ్ మాన్ (వరుసగా అరుణాచల్ ప్రదేశ్, గోవా, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల సీఎంలు). 1940, 1950,1970 ల్లో పుట్టిన సీఎం సంఖ్యతో పోల్చితే 1960ల్లో జన్మించిన ప్రస్తుత సీఎంలు ఎక్కువ మంది ఉన్నారు. దేశ నిర్మాణం వేగం పుంజుకోవడం , 1960ల్లో పుట్టిన సీఎంలు ఇప్పుడు 11 మంది ఉన్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు అలాంటి సీఎంలు , ఎనుముల రేవంత్ రెడ్డి , హిమంత బిశ్వశర్మ (ప్రమాణంచేయాల), (సెంసింగ్ తమాంగ్, విష్ణుదేవ్ సాయ్ (వరుసగా తెలంగాణ, అస్సాం, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మేఘాలయ, రాజస్థాన్, సిక్కిం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సీఎంలు) . ఇక స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని సంవత్సరాలకు అంటే 1950ల్లో జన్మించిన నేతలుసీఎంలుగా ఏడుగురు ఉన్నారు. ఈ తరహా సీఎంల్లో వయస్సులో అందరికన్నా పెద్ద కేంద్ర పాలితప్రాంతమైన పుదుచ్చేరి సిఎం ఎన్.రంగస్వామి (1950 ఆగస్టు4).ఆ 1950ల్లో జన్మించిన మిగిలిన సీఎంలు, నెయిఫియా రియో, నితీష్ కుమార్ ,మనోహర్ లాల్ ఖట్టర్, ఎంకె స్టాలిన్, మాణిక్ సాహా, మమతా బెనర్జీ (వీరు వరుసగా నాగాలాండ్, బీహార్, హర్యానా, తమిళనాడు (త్రిపుర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల సీఎంలు).ఇక భవిష్యత్తులో 1980ల్లో జన్మించిన నాయకులు కొన్ని రాష్ట్రాల్లో నైనా సీఎం పదవి చేపట్టే రాజకీయ పరిస్థితులు దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. నవంబర్ చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాజస్థాన్ సీఎం పదవికి బీజేపీ యువ ఎంపీ మహంత్ బాలక్ నాథ్ పేరు కూడా మొదట పరిశీలనలో ఉంది. 1984లో జన్మించిన బాలక్ నాథ్ కిందటి పార్లమెంట్ ఎన్నికల్లో అల్వార్ స్థానం నుంచి బీజేపీ టిక్కెట్‌పై మొదటిసారి ఎన్నికయ్యారు. చదువుకున్న యువకులు 30ఏళ్ల నిండకుండానే రాజకీయాల్లో ప్రవేశిస్తున్న కారణంగా రాష్ట్రాల సీఎంలు సగటు వయస్సు తగ్గుతోందని గణాంకాలు చెబుతున్నాయి.

## వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌ చేస్తుంది

7వ పేజీ తరువాయి..

చేష్టలు అని అంటారని ఈ విషయాలలో వైకాపాకు పెట్టింది పేరని అన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపా ఓడిపోతుందని తెలిసి ఇటువంటి చర్యలకు దిగిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని అన్నారు.

## ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి మార్గశిరమాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 13నుంచి జనవరి11 వ తారీఖు వరకు మార్గశిరమాసోత్సవములు జరుగునని, భక్తుల పాలిటి కల్పవృక్షమై వెలసియున్న శ్రీ అమ్మవారు బుధవారం నుంచి ఉదయం 8.01 నిమిషాలకు స్థానిక శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి మార్గశిరమాసోత్సవములు ప్రారంభించారు. ఈ పూజలో ఆలయ ఉపకమిషనర్ కార్యనిర్వాహణాధికారిణి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కె సింహాచలం, ధర్మకర్తల బొదిలపాటి సత్య రూపవాణి ఎం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సరేష్, పాల్గొన్నారు. ముందుగా సీఎంఆర్ గ్రూప్స్ అధినేత మావూరి వెంకటరమణ, కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్ వి వెంకటరమణ, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె తిరుమలేశ్వరరావు కె ఎస్ ఎన్ మూర్తి, సహాయ ఇంజనీరు సిబ్బంది పాల్గొన్నారు. బుధవారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 14మంది ఉభయదాతలు పాల్గొన్నారు. భక్తులు మార్గశిర లక్ష్మివారంలలో రూ. 7500 మినహా మిగతా రోజులలో రూ.2500 చెల్లించి పూజలో పాల్గొనవ చ్చును. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డు అకౌంట్ నెంబర్ 06081001100 6691, ఐఎఫ్ఎస్ కోడ్ యుబిఐఎన్0806081లో చెల్లించవచ్చును అని వివరాలు తెలిపారు.

## 47, 48వ వార్డులలో పర్యటించిన కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 47, 48వ వార్డులలో పరిధి కప్పారాడ, రాంజీ ఎస్టేట్ శ్రీనివాసనగర్ కొండవాలు ప్రాంతాలలో బుధవారం 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి తో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈసందర్భంగా కెకె రాజు కొండవాలు ప్రాంతాలలో రక్షణ గోడలు, మెట్లు మార్గాలు డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు కొలాయులు సామాజిక భవనాలు పరిశీలించారు స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, గురువోజి, కర్రి రామారెడ్డి, రాజాన గసంగరాజు సత్యనారయాణరెడ్డి, సుకుమార్ సురేష్, రాఘవులు, సుధాకర్ అప్పారావు, ఏ సురేష్ రమేష్, రవి, నరేష్, సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడగాలే గాని ఏదైనా చేసే ..

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో భీమిలి నియోజకవర్గం వాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో 1వ వార్డులో త్రాగునీటి సౌకర్యార్థం పైపు లైన్ నిర్మాణం కై 1కోటి 40లక్షలు నిధులు మంజూరు చేయించి బుధవారం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 20సంవత్సరాలు నుంచి ఉనన దీర్ఘకాలిక సమస్యను గతంలో పాలించిన ప్రజా ప్రతినిధులు కి ఎన్నిమార్లు చెప్పుకున్నా వినతులు సమర్పించిన చిన్నదైనా సమస్యకు పరిష్కారం చూపలేదు నేటి వైసీపీ ప్రభుత్వ పాలనలో స్థానిక ఎమ్మెల్యే గా మీ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోన్‌రెడ్డితో మాట్లాడి ఇది చాలా దీర్ఘకాలికంగా ఉన్న సమస్య అని దృష్టిలో పెట్టడం జరుగడంతో ఆయన వెంటనే స్పందించి పైపు లైన్ నిర్మాణం కై 1కోటి 40లక్షలు రూ. నిధులు మంజూరు చేయడంతో బుధవారం శంకుస్థాపన చయడం చాలా సంతోషంగా ఉందని జగన్‌మోమన్‌రెడ్డి పాలన ఆలోచన ఎప్పుడూ ప్రజాహతమే మీకు తెలుసు గత ప్రభుత్వాలు మీకు సున్నం పెడితే వైసీపీ ప్రభుత్వం సంక్షేమం ద్వారా అన్నం పెడుతుందని ఇలాంటి పాలన మీకు మళ్ళీ కావాలి అంటే రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని నాకు అదికారం కంటే ప్రజల్లో నిరంతరం తిరుగుతూ ప్రజా సమస్యలు పరిష్కారం చేయడమే నాకు తెలుసని అంచె అంచెలు గా భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి సమస్యలు పరష్కారం కి కట్టుబడి ఉన్నానని రాష్ట్రంలో మళ్ళీ జగనన్న వస్తేనే మీకు సుభిక్షమైన పాలన అందుతుంది కనుక ఓటేసే ముందు మీకు మేలు చేసే వైసీపీ పాలనకై పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. మా త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ముత ్తంశెట్టి శ్రీనివాసరావుని అడిగాను వెంటనే మాటిచ్చిన విధంగా ఆయన చేసి చూపించడం చాలా సంతోషం గా ఉందని 1వ వార్డు ప్రజలు సంతోషంతో ముత్తంశెట్టి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ నాయకులు, సచివాలయ కన్వినర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పశ్చిమ క్రికెట్ లీగ్ ర్యాలీ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం క్రికెట్ లీగ్‌కు సంబంధించి ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర వై వి సుబ్బారెడ్డి మంత్రి గుడివాడ అమర్నాథ్, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఈ ర్యాలీని ప్రారంబించారు ఈసందర్భంగా వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న యువకుల కోఉరిక మేరకు విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 21న ప్రారంభమయ్యే ఈ లీగ్ మ్యాచ్‌లు జనవరి 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మ్యాచ్‌లు అన్ని టెన్నిస్ బాల్‌తో నిర్వహించబడుతుందని తెలియజేశారు. నియోజకవర్గం పరిధిలోని జింక్‌గ్రౌండ్స్‌లో, షిఫ్ యార్డ్ గ్రౌండ్ చంద్ర నగర్ గ్రౌండ్సు లో అన్నిమ్యాచ్‌లు జరుగుతాయని అన్నారు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 16ఏళ్ళు వయస్సు పైబడిన యువకులు మాత్రమే ఈ మ్యాచ్ లకు అర్హులన్నారు. నియోజకవర్గం లో ప్రతి వార్డు నుంచి 4టీములను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ లీగ్‌లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన పశ్చిమ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అప్లికేషన్స్ కొరకు వార్డు కార్పొరేటర్ లేదా వారు ఇంచార్జి ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. అదేవిధంగా మర్రిపాలెం ఉడా లేఔట్ పారిశ్రామిక ప్రాంతం కొత్త నక్కవానిపాలెం లోని పార్టీ కార్యాలయాల్లో తమ టీం పేర్లను డిసెంబర్ 16వ తేదీ లోపు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్‌నకు సంబందించి మరింత సమాచారం కొరకు ఫోన్‌నంబర్లు 9000818 467, 9000938467 సంప్రదించగలరని తెలియజేశారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న క్రికెట్ క్రీడాకారులు ఈసదవకాశాన్ని వినియోగించుకోవాలని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు కోరారు.

## 15న పాడేరు సెబ్ స్టేషన్‌లో సీజ్ వాహనాలకు బహిరంగ వేలం పాట

పాడేరు,డిసెంబర్13,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు ఎస్ఈబి స్టేషన్‌లో సారాయి నేరాలు యందు సీజ్ చేయబడిన వాహనాలు సెబ్ డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వులు ద్వారా పాడేరు ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకుఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు వాహనాలు బహిరంగ వేలం నిర్వహించనున్నామని పాడేరు సెబ్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో వాహనాలు బహిరంగ వేలం పాట ఉంటుందన్నారు. వేలం పాటలో పాల్గొనదలచిన వ్యక్తులు ముందుగా ఐదు వేల రూపాయలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు.అత్యధిక బడ్డరు పూర్తి సొమ్మునుజిఎస్‌టితో పాటు అదేరోజున తప్పని సరిగా చెల్లించాలని సిఐ సంతోష్ స్పష్టం చేసారు. వేలంకు హాజరైన అభ్యర్థులు తప్పని సరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని సిఐ సంతోష్ తెలిపారు.

## 2024 జాబ్ క్యాలెండర్ ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి

### సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి అప్పలనర్స డిమాండ్

పాడేరు,డిసెంబర్13,ప్రభాతవార్త

రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం భర్తీ చేసే ఉద్యోగాలు కోసం ఎదురు చూస్తూ వయస్సు మీరిన వారు చాలా మంది ఉన్నారని వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7వ తేదీన గ్రూప్-2 897 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందని ఈ నోటిఫికేషన్ చూసి లోగలాది మంది నిరుద్యోగులు నిరాశ చెందారని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ఆవేధన వ్యక్తం చేసారు. మెగా డిఎస్సీ ప్రకటిస్తామని ఊరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ ఆ ఊసే లేదన్నారు. రాష్ట్రంలో 18వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.విద్యా హక్కు చట్టం ప్రకారం 40వేల ఖాళీలు ఉన్నాయని కేంద్ర ప్రకటించిందనాన్నరు.వచ్చే ఏడాది 12 వేల మంది రిటైర్ కానున్నారన్నారు.ప్రత్యేక డిఎస్సీ ప్రకటిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. భాషా వాలంటీర్లను రెగ్యూలర్ చేయకుండా జీతాలు పెంచకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. పోలీస్ శాఖలో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ఎస్ఐ 411, కానిస్టేబుల్స్ 6100 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు.కాబట్టి ప్రభుత్వం తక్షణమే 2024 జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఫిబ్రవరి నాటికి పోస్టులన్నీ భర్తీ అయ్యేటట్లు టైమ్ టేబుల్ ప్రకటించి భర్తీ చేయాలని అప్పలనర్స డిమాండ్ చేసారు.ప్రభుత్వం స్టడీ సర్కిల్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స డిమాండ్ చేసారు. జిఒ నెంబర్ 3 రద్దుపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మౌనం వీడాలని ఆయన కోరారు.

## దూసరపాములో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చేతిపంపు ఏర్పాటు

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామంలో గల బిసి కాలనీలో త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడటం జరిగేదని సర్పంచ్ చీడి శివ తెలిపారు. బుధవారం ఆవీధిలో చేతిపంపు నిర్మాణ పనులకు సర్పంచ్ శివ, ప్రజాప్రతినిధులు పూజలను చేసి డ్రిల్లింగ్ చేయడం జరిగింది. త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన సర్పంచ్ శివకు ప్రజలు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ అధికారి సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్లు మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, గృహసారధులు రాయుడు అర్జునుడు, నక్కా సత్తిబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గాజువాక జోన్‌లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి



### -జీవీయంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ

గాజువాక డిసెంబర్ 13, ప్రభాతవార్త

జీవీయంసీ జోన్-6 గాజువాక పరిధిలో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని, జరుగుతున్న పలనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీవీయంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం జోన్-6లోని పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. ముందుగా జీవీయంసీ 65వ వార్డులోని రాజీవ్ క్రీడా ప్రాంగణం, వికాస్‌నగర్‌లో కల్వర్టు, జగ్గు జంక్షన్‌లో కణితి 100ఫీట్ రోడ్డు, సుందరయ్యకాలనీ హెడ్ వాటర్ వర్క్స్ పంపింగ్ స్టేషన్, బిసిరోడ్డు, నడుపూరు 100ఫీట్ రోడ్డు, గాంధీనగర్ బ్రిడ్జ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జోన్-6 కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ క్రీడా ప్రాంగణంలో చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్, స్పోర్ట్స్ కోర్ట్స్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, కాంపౌండ్ వాల్ చుట్టూ నీడ నిచ్చే మొక్కలను వేయడానికి సంబంధించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే డిసెంబర్ 31నాటికి కణితి రోడ్డును పూర్తి చేయాలని,విద్యుత్ స్తంబాలకు పెయింటింగ్ వేయాలని, వికాష్ నగర్ బ్రిడ్జ్ వద్ద వర్షాలకు కాలువ నీరు పొంగి పోర్లుతుండడంవలన అక్కడ రోడ్డు వేసి వంతెనను మరమత్తులు చేయాలని ఆదేశించారు. సిద్దేశ్వరం రోడ్‌లో డ్రైన్‌లను, ఫుట్‌పాత్‌లను డిసెంబర్ 25లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. జోనల్ కార్యాలయం నుంచి 100అడుగుల రోడ్డులో ఒక లేయర్ బి.టి.రోడ్డు వేసి డ్రైన్‌లను వెడల్పుచేయాలని ఆదేశించారు. తుంగ్లాంలో ఇండోర్ స్టేడియం, పెదగం ట్యాడ, గాజువాక శ్మసానవాటిక, 75వ వార్డు పోలమాంభ గుడివద్ద కల్వర్ట్ నిర్మించుటకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. కల్వర్టుల క్రింద ఉన్న మంచినీటి పైపులను ప్రత్యేకంగా వేరు చేసి పైపులైనులను వేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఎస్.ఇ.కె.వి.ఎన్.రవిని ఆదేశించారు. రోడ్డు విస్తరణలో ఆక్రమణలు తొలగించాలని, పోస్టర్స్ ఎక్కడ కూడా అంటిస్తే వాటిపై చర్యలు చేపట్టాలని సిసిపి సురేష్‌ని ఆదేశించారు. ఇకపై ప్రతి వారం గాజువాకలో జరిగే అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలిస్తానని, మంజూరుకోసం ప్రతిపాదనలను తనవద్దకు తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇ.ఇ. ప్రసద్‌బాబు, ఎ.ఎం.ఓ.హెచ్ కిరణ్ కుమార్,సి.పి.దొర, టిపిఒ రేవతి, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్‌నాథ్‌ని ఎమ్మెల్యే నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గాజువాక వైకాపా సమన్వయ కర్త చందు

గాజువాక డిసెంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను, స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి తదితర గాజువాకలోని ప్రముఖ వైకాపా నేతలను గాజువాక వైకాపా సమన్వయ కర్త, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావు (చందు) బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. పార్టీ అధిష్ఠానం తనకు అప్పజెప్పిన బాధ్యలను సక్రమంగా నెరవేర్చేందుకు తనకు అన్నివిధాలుగా సహకరించాలని, సలహాలు, సూచనలు ఇవ్వాలని, పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. పార్టీ శ్రేణులను అందరిని కలుపుకుంటూ గాజవాకలో రానున్న ఎన్నికలలో విజయం సాధిస్తామని చందూ తెలిపారు. ఆయన వెంట మాజీ కౌన్సలర్, వైకాపా నేత ఉరుకూటి అప్పారావు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## తుంగ్లాం గ్రామంలో వైభవంగా పోలిపాడ్యమి వేడుకలు



గాజువాక డిసెంబర్ 13, ప్రభాతవార్త

జీవీయంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో కార్తీక మాసం చివరి రోజైన బుధవారం తెల్లవారు జామున పోలి పాడ్యమి వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ విజయ రాఘవ స్వామి కోనేరువద్ద పోలి పాడ్యమి సంధర్భంగా వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులతో పాటు భక్తులు గంగా పూజలను చేసి కార్తీక దీపాలను కోనేరులో వదిలారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏడాది పోలి పాడ్యమి సంధర్భంగా కోనేరులో కార్తీక దీపాలు వదలడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. పోలి పాడ్యమి వేడుకలకు కోనేరును అత్యంత సుందరంగా విద్యుత్‌దీపాలంకరణతో ముస్తాబు చేస్తామని, అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు కమిటీ ఆద్వర్యంలో చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు రామ్మోహన్‌నాయుడు

గాజువాక డిసెంబర్13, ప్రభాత వార్త



పాయకరావు పేటలో కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఉత్తరాంధ్ర జోన్-1 యువత కోఆర్డినేటర్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సి.హెచ్.రామ్మోహన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. పలు విషయాలను నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. యువగళం యాత్రతో నారా లోకేష్ కోట్లాది ప్రజల మనసును దోచుకున్నారని, ప్రత్యర్థుల గుండెలలో రైళ్ళు పరుగెత్తుస్తున్నారని రామోహన్ నాయుడు అన్నారు. రానున్న ఎన్నికలలో తెదేపా ప్రభంజనాన్ని వైకాపా తట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలని వైకాపాను హెచ్చరించారు. ఆయన వెంట యువత తదితరులు పాల్గొన్నారు.

## లోచలిపుట్టు బాలురు గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల

### గిరిజన విద్యార్ధులకు ఉలేన్ రగ్గులు పంపిణీ: గిరిజన సంక్షేమ శాఖుప సంచాలకులు కొండలరావు



పాడేరు,డిసెంబర్13,ప్రభాతవార్త

చలికాలంలో గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఉలేన్ రగ్గులను బాలురు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు (లోచలిపుట్టు) సరఫరా చేస్తున్నామని పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు పేర్కొన్నారు.పాడేరు బాలుర ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 430 మంది గిరిజన విద్యార్థులకు ఉలేన్ రగ్గులను డిడి కొండలరావు చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువుగా ఉన్నందున ఉలేన్ రగ్గులను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివివి ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పి.చిట్టిబాబు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు పంచాయతీల్లో వైఎస్ భీమా సొమ్ములు అందజేత

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం, గడుఓకుర్తి పంచాయతీల్లో గల రెండు గ్రామాల్లో మరణించిన రెండ్డు కుటుంబాల వారికి వైయస్ఆర్‌భీమా పథకంలో మట్టి ఖర్చులు నిమిత్తం ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు నగదుని సర్పంచ్‌లు అందించారు. చెరుకుంపాలెం గ్రామానికి చెందిన గొల్లేపల్లి రాజు మరణించడం జరిగింది, అతని భార్య వీరరత్నంకు రూ.10 వేలు చెరుకుంపాలెం పంచాయతీ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు బుధవారం అందించారు. వార్డుమెంబర్లు పిప్పల వెంకటరమణ, అనుపోజు రాజా, నెల్లిపూడి ప్రసాద్, బర్రె వెంకటరమణ పాల్గొన్నారు. గడుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం గ్రామానికి చెందిన బూడిద గంగరాజు ఈనెల 9తేదీన మరణించడం జరిగింది, మృతుని భార్య సత్యవతికి రూ.10 వేలు నగదుని సర్పంచ్ సవిరాల చంద్రుడు అందించారు. ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, సచివాలయ కన్వీనర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

## మండల మహిళా సమైఖ్య సమావేశం

రాజవొమ్మంగి, డిసెంబరు 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం బుధవారం మండల సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన జరిగింది.అన్ని అప్పులు రికవరీపై ఏపియం ఆదినారాయణ చర్చించారు. బాల్యవివాహాలను ప్రోత్సాహించరాదని సిసి నిర్మల అన్నారు. బాలికల విద్యాభివృద్దిని ప్రోత్సాహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, మండల సమైఖ్య లీడర్లు కొనకం వరలక్ష్మి, పూసం లింగమ్మ, చీరబోయిన జోగారత్నం, చిర్లం దేవి, తిర్రి వరలక్ష్మి, పల్లాల సత్యవతి, సిసిలుచ సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, విజయరాజ్, విఓ లీడర్లు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల మార్పునకు సన్నాహాలు

## వైఎస్ జగన్ మార్కు రాజకీయంతో టెన్షన్..టెన్షన్!

## రాయలసీమలో 15 నుంచి 20 స్థానాల్లో మార్పులు

**అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను వైసీపీ తరుపున మార్పులకు ఆ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేగంగా పావులు కదుపుతున్నారు. తాజాగా 11 శాసనసభ స్థానాల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చి చెంబేలు పెట్టించారు. ఆ 11 స్థానాలకు రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరుపున బరిలో దిగేందుకు దాదాపు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే. ఇదే సమయంలో రాష్ట్రంలో మరికొన్ని నియోజకవర్గల్లో కూడా వివిధ కారణాల వల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చేందుకు, రాబోయేఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉండటం, కొన్ని నియోజకవర్గాల్లో సామాజిక సాధికారత బస్సు యాత్రలో వచ్చిన నివేదికల ఆ ధారంగా ఇతర సామాజిక వర్గాలకు అవకాశం ఇవ్వాలని ఆలోచన రావడం తదితర కారణాల వల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మారుస్తున్నట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్పుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయంతో వైసీపీ ఎమ్మెల్యేలు షాకకు గురవుతున్నారు. తమతో సన్నిహితంగా ఉన్నవారిని కూడా రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కొన్ని నియోజకవర్గాల్లో మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చే ముందు ఆయా వైసీపీ ఎమ్మెల్యేలతో చర్చలు కూడా జరుపుతున్నట్లు సీఎంఓ కార్యాలయంకు పిలిపించి సూచన ప్రాయంగా సర్దిచెబుతున్నట్లు సమాచారం. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వలేను, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ తదితర పదవులను ఇస్తామని చెబుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా రాయలసీమ జిల్లాల్లో 15 నుంచి 20 శాసనసభ స్థానాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చి కొత్త అభ్యర్థులను బరిలో దింపాలని యోచిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో ఇప్పటికే హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని మార్చి వేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ, కదిరి, మడకశిర, రాయదుర్గం నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌చార్జ్‌లను ఎంపిక చేసే విషయాన్ని వైసీపీ అధిష్టాన వర్గం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, నందికొట్కూరు, కర్నూలు శాసనసభ స్థానాలకు కొత్త నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను నియమించే విషయంలో వైసీపీ అధిష్టాన వర్గం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఉమ్మడి కడప జిల్లాలో కమలాపురం, రాజంపేట, జమ్మలమడుగు నియోజకవర్గాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తంబల్లపల్లి, పూతలపట్టు, మదనపల్లి, గంగాధర నెల్లూరు శాసనసభ స్థానాలకు కొత్తగా వైసీపీ తరుపున నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను బరిలో దింపే విషయాన్ని వైసీపీ అధిష్టాన వర్గం పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులతో సమాలోచనలు చేస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను కొత్తవారిని పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.





# చంద్రబాబు మళ్లీ అవకాశం అడగడం విడ్డూరం

## రెవెన్యూ మంత్రి ధర్మాన ఎద్దేవా - వైఎస్సార్సీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరు: స్పీకర్ తమ్మినేని

### - పాతపట్నంలో ఘనంగా సాగిన సామాజిక సాధికార బస్సు యాత్ర

**పాతపట్నం (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన సామాజిక సాధికారత యాత్రలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, జెడ్పీ చైర్మన్ పిరియా విజయలక్ష్మి, మాజీమంత్రి కిల్లి కృపారాణి, ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, కళావతి, కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి, జిల్లా నాయకులు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని పథకాలు అమలు చేశారన్నారు. అందుకే సామాన్యు లందరూ జగన్‌వైపే ఉన్నారన్నారు. గతంలో అధికారం చేపట్టిన చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు ఎద్దేవా చేశారు. ప్రజలకు నాడు ఏ మేలు చేయని చంద్రబాబు మళ్లీ ఇప్పుడు తనకు అవకాశం ఇవ్వాలని కోరుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ధరల పెంపును రాష్ట్ర ప్రభుత్వానికి అంటగడుతున్నారన్నారు. నిరుపేదలకు రూ.12,800 కోట్లు ఖర్చు చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. జగన్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలావాలని కోరారు. గాంధీజీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలే వంటి గొప్ప వ్యక్తులు ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం వివరించారు. విద్య, వైద్యం తదితర అన్ని రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. గత టీడీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు కించపరిచారని ఫలితంగా 2019 ఎన్నికల్లో ప్రజలందరూ కలిసి చంద్రబాబును ఇంటికి సాగనంపారని వివరించారు. రాష్ట్ర ఖజానాకు చంద్రబాబుతో కూడిన ముఠా దోపిడీ చేసిందని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను రాష్ట్రానికి నాలుగు దిక్కులుగా సిఎం జగన్ భావిస్తారని జిల్లా అధ్యక్షులు వివిధ నాయకులు తెలిపారు. అలాంటి జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే బాధ్యత అణగారిన వర్గాలు తీసుకోవాలని చెప్పారు. మహిషాసురుని సంహరిస్తే దసరా చేసుకుంటాం, నరకాసురుని వదిస్తే దీపావళి చేస్తాం. తరతరాల అణచివేతను సంహరిస్తే చేసేదే సామాజిక సాధికార యాత్ర అని పేర్కొన్నారు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా కానుకలు ఇస్తున్నామని, కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారయ్యాయని మంత్రి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మూడు వేలకు పైగా వ్యాధులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేశామన్నారు.

# నిరుద్యోగంలో దేశంలోనే ఏపి నెంబర్ 1

## పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వేలో తేటతెల్లం

## ఈ ఘనత సిఎం జగన్‌రెడ్డిదే

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి సెటైర్లు



**అమరావతి, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే తాజా నివేదికలో కొత్త అంశం బయటపడిందని, చదువుకున్న యువతలో అత్యధికంగా నిరుద్యోగులున్న రాష్ట్రంగా దేశంలోనే ఎపి ముందు వరుసలో నిలిచిందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి పేర్కొన్నారు. నిరుద్యోగంలో దేశంలోనే నెంబర్1గా ఎపి ఉందని, పట్టభద్రుల నిరుద్యోగుల్లో బీహార్‌ను ఎపి మించిపోయిందన్నారు. అత్యధికంగా రాష్ట్రంలో 24శాతం నిరుద్యోగిత నమోదైందని అన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో ఈ విషయాలను ప్రస్తావించారు.. ఇలాంటి ఘనతలు మన రాష్ట్రం సాధించినట్టు పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వేలో తేటతెల్లమయ్యాయని చెప్పారు. 24శాతం నిరుద్యోగ రేటుతో ఎపిని దేశంలోనే నెంబర్ 1స్థానంలో నిలిపిన ఘనుడు జగన్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగరేటు 16.6శాతం, తమిళనాడులో 16.3శాతం, కేరళలో 19.8శాతం, బీహార్‌లో 16.6శాతం ఉందన్నారు. మనకంటే ఇతర రాష్ట్రాలు నిరుద్యోగరేటులో తక్కువగా ఉంటే ఎపి మాత్రం దేశంలోనే నెంబర్1గా నిలిచిందన్నారు. ఈవిషయంపై బాధపడటానికి కారణం ఎవరో ప్రజలు గ్రహించాలన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు రాష్ట్రంలో ఉద్యోగాలు సృష్టించబడేవని, దానికి కారణం పుష్కలంగా రాష్ట్రానికి స్వదేశీ,విదేశీ పెట్టుబడులు రావటం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం తగిన చేయూత అందించటం అన్నారు. ఉపాధి ఉద్యోగాలు పొందటానికి అవసరమైన స్కిల్స్, ఇతర యాక్టివిటీస్‌ను నిరుద్యోగులకు ఉచితంగా అందించటం జరిగిందన్నారు. కానీ జగన్ జమానాలో నేడు అలాంటి ఏవీ కన్పించటం లేదన్నారు. ఏటా జనవరిలో ఇస్తానన్న జాబ్ క్యాలెండర్, డిఎస్సీ నిర్వహణ, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలనీనన జగన్‌రెడ్డి విస్మరించటం యువతకు శాపంగా మారిందన్నారు. చంద్రబాబు యువత కోసం నైపుణ్యం, శిక్షణ అందించటానికి ఏర్పాటు చేసిన 40 శిక్షణా సంస్థల్ని జగన్‌రెడ్డి కక్షసాధింపులతో మూసేశారన్నారు. టిడిపి ప్రభుత్వం 10లక్షల ఉద్యోగాలు కల్పించిందని పార్లమెంట్ సాక్షిగా స్వయానా కేంద్రమంత్రే చెప్పారని గుర్తుచేశారు. టిడిపి హయాంలో 'యువనేస్తం' పథకం కింద ప్రతినెలా 6లక్షల మంది యువతకు నిరుద్యోగ భృతి అందించి ఉద్యోగాలు కల్పిస్తే, జగన్‌రరెడ్డి అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని రద్దుచేశారన్నారు. జగన్ చేతగానితనంతో ఉద్యోగాలు దొరక్క నాలుగేళ్లలో 1745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. యువతకు ఉపాధి కల్పించలేని జగన్ వారిని గంజాయి, డ్రగ్స్‌కు బానిసల్ని చేయటంలో మాత్రం ముందు నిలిచారని పట్టాభి ఎద్దేవా చేశారు. ఎపి గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని నార్కోటిక్స్ బ్యూరో నివేదికలే చెబుతున్నాయన్నారు. 3నెలల్లో టిడిపి ప్రభుత్వం వస్తుందని, చంద్రబాబు సిఎం కాగానే ప్రభుత్వ ఉద్యోగాలు భార్తచేయటంతోపాటు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పిస్తారన్నారు.

# పార్టీ అభ్యర్థుల టిక్కెట్లు మార్చటం కాదు

## తల్లకిందులుగా తపస్సు చేసినా జగన్మోహనరెడ్డికి ఓటమి తప్పదు

### - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** వైఎస్ జగన్మోహనరెడ్డి చేసిన తప్పులకు తల్లకిందులుగా తపస్సు చేసినా అందలం ఎక్కించే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో లేదని, ఎంఎల్ఏ అభ్యర్థులను నియోజకవర్గాల మార్చినంత మాత్రాన నీ తలరాత మారదు అంటూ ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు కుతంత్రాలు, యుక్తులు పన్నినా ఎలాంటి వ్యూహాలు ఇక పనిచేయవని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బిసి మహిళానేత, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, మాజీ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్‌లతో కలిసి రఘురామ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావటం ఖాయమన్నారు. ఓటమి భయం పట్టుకోవటం వలన ఇప్పటికి 11 మంది అభ్యర్థులను అటూ ఇటూ మార్చారని, ఇంకా దాదాపు 82 మందిని మార్చేందుకు వ్యయప్రయాసలు, పాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. టిక్కెట్లు ఎవరిని ఎటు మార్చినా చివరికి తన టిక్కెట్టుకే ప్రజల నుండి గ్యారెంటీ లేదన్నారు. పాపం పండిందని, దగాకోరు పరిపాలనలో అవినీతి అక్రమాలపై ప్రజలు పీకలదాకా కోపంతో ఉన్నారన్నారు. ప్రజలందరూ బాబూ ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ఆశలు పెట్టుకున్నారన్నారు. జగన్‌రెడ్డి ఐదేండ్ల పరిపాలనలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, వారి పిల్లల భవిష్యత్తు మొత్తం ఛిద్రమైపోయిందన్నారు. రాజధాని మార్పు పేరుతో నాటకాలు ఆడటం, ఎన్నో లక్షల కోట్ల సంపద సృష్టించే పరిసి ్థతిని అడ్డుకోవటం, లక్షల ఉద్యోగాలు వచ్చే పరిస్థితిని దూరం చేయటం వంటి చర్యలతో ప్రజల మరొకసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరన్నారు. సమాజంలోని అనేక వర్గాలపై ప్రేమ నటిస్తూ నా బిసిలు, నా ఎస్‌సిలు, నా ఎస్‌టిలు, నా మైనార్టీలు అని మాట్లాడుతున్న నీవు మొన్న గెలిచిన ఎవరైతే 29 మంది ఎస్‌సి అభ్యర్థులు ఉన్నారో వారిని మారుస్తున్నట్లు తెలుస్తోందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుంటూ మాఫియా ముఠాగా మారిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల్లో మునిగిపోయిందని ఆరోపించారు. జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లకు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ బుధవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో పెంచిన జీతాల కంటే వెయ్యి ఎక్కువ పెంచుతానంటూ వాగ్దానం చేసిన జగన్ రెడ్డి అధికారం అందాక పట్టించుకోవటం లేదన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి కంటితుడుపు చర్యలకు పరిమితం అయ్యాడన్నారు. ఒక మూడు నెలల కాలం మాత్రమే ఉన్నదని, ఇప్పటికైనా కళ్ళు తెరిచి అంగన్‌వాడీలకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చాలన్నారు. లేకుంటే 90 రోజుల్లో నీ కాలం ముగియగానే రానున్న తమ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని అన్నారు. కాగా కార్యక్రమంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్ కంచేటి గీతారాణి, మాజీ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్, సిఐటియు, ఐద్వా, సిపిఎం నాయకురాలు సోమోజు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి వెహికిల్ అండర్ పాస్ సిద్ధం

### - ఆర్‌ఓబి వద్ద పనులు పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే అనంతవెంకట రామిరెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలోని టవర్‌క్లాక్ సమీపంలో రైల్వే ఓబర్ బ్రిడ్జి వద్ద వెహికల్ అండర్‌పాస్ పనులు రానున్న సంక్రాంతి నాటికి పూర్త అవుతాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఓవర్ బ్రిడ్జి కింద ఏర్పాటు చేస్తున్న వెహికల్ అండర్ క్రాస్ పనులను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకుని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నగర ప్రజల సైకర్యం కోసం భవిష్యత్తు తరాల అవసరాల కోసం నగరంలో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నిర్దిష్ట గడువులోపే పనులు పూర్తి అయి ఇప్పటికే ఫ్లైఓవర్ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అండర్ క్రాస్ పనులు కూడా శర వేగంగా జరుగుతున్నాయని, సంక్రాంతి పండుగలోపు అండర్‌క్రాస్ అందుబాటులోకి రానుందన్నారు. అండర్ క్రాస్ వల్ల నగరంలోని కొన్ని ప్రాంతాలకు ప్రయాణం సౌకర్య వతంగా ఉంటుందన్నారు. అదే విధంగా రోడ్డు విస్తరణలో కోల్పోతున్న ప్రైవేట్ స్థలాలకు సంబంధించి నష్ట పరిహారం నిధులు విడుదల



అయ్యాయని, త్వరలోనే వారి అకౌంట్లలో నగదును జమా చేసి పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఓబి పనులపై ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, రైల్వే సిబ్బందితో పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ వసీం,నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, జిల్లా కార్యదర్శి రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మజ్దూర్ యూనియన్ ఎడిఎస్‌గా అశ్విని

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 13 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శిగా అశ్వినీ నియమిస్తూ సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రైల్వే జోన్ పరిధిలో సెంట్రల్, డివిజన్లతోపాటు జోనల్ వరి ్కంగ్ కమిటీ పోస్టులను ఇటీవల ఏర్పడిన ఖాళీలను భర్తీ చేస్తూ మజ్దూర్ యూనియన్ జోనల్ వర్కింగ్ కమిటీ నిర్ణయంతో ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు రైల్వే యాజమాన్యానికి చేసిన సిఫార్సుల మేరకు రైల్వే జోనల్ పారిశ్రామిక సంబంధాల విభాగం సీనియర్ అధజకారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజనల్ సహాయ కార్యదర్శిగా అశజ్వనీని నియమించారు.

# అర్ధమండల దీక్షలు ప్రారంభం

## 26న కలశజ్యోతి ఉత్సవం



**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 13, ప్రభాతువార్త' :** దుర్గమ్మ భక్తులు భక్తితో స్వీకరించే అర్ధమండల దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 17 వరకు మాలధారణలు కార్యక్రమం వుంటుందని ఇఒ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈనెల 26న శివరామకృష్ణ క్షేత్రం నుండి కలశజ్యోతుల ఉత్స వం వేడుకగా నిర్వహిస్తామన్నారు. అలాగే నవంబర్ 23 నుండి 27 వరకు దీక్షధారణ చేసిన భక్తులు, అర్ధమండల దీక్షాధారులు అందరూ జనవరి 3 నుండి 7వ తేదీ వరకు దీక్ష విరమణలుంటాయన్నారు. దుర్గమ్మ ఆలయంలో దుర్గమ్మకు అర్చకస్వాములు నిత్యోత్స వాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, చండీహోమం, శాంతికళ్యాణాలను వేదోక ్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్ధిస్తూ వేదోక ంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.



# రాష్ట్రంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగినుల ఆందోళన

### సదుపాయాలు కల్పించినందున సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం పెంచిన పనిభారానికి అనుగుణంగా తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రెండవ రోజున అంగన్‌వాడీ కార్యకర్తలు కొనసాగిస్తున్నారు. సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని వారు స్పష్టం చేసారు. తమపై గతంలో కన్నా ఎక్కువ పనిభారం పెంచినప్పటికీ, అందుకు తగిన వేతనం ఇవ్వడం లేదని వారు వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన దాదాపు లక్షమంది అంగన్‌వాడీ,కార్యకర్తలు ఆందోళనలో బాటలో ముందుకు సాగుతున్నారు. సీఐటీయు అనుబంధ అంగన్‌వాడీ ఉద్యోగిణీల సంఘం,సీఐటీయు పరిధిలోని ఇతర కార్మి ్మకసంఘాలు, ఏఐటీయూసి, ఐఎఫ్‌టీయు,టీఎన్‌టీయు సంఘాలు ఈ ఆందోళనకు మద్దతునిస్తున్నాయి. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రభుత్వం సానుకూలరీతిలోనే వ్యవహరిస్తోందని సంబంధిత విభాగ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ప్రకటించారు. కార్యకర్తలకు తమ సర్వీసు చివరి నాటికి ఇప్పుడున్న రూ.50వేల లబ్ధి పరిమితి నుంచి రూ.1లక్షకు పెంచేందుకు,హెల్పర ్లకు రూ.20వేల నుంచి రూ.40వేలకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ సహాయకులకు, కార్యకర్తలకు పదోన ్నతికి గరిష్ట వయోపరిమితిన 455 ఏళ్లనుంచి 50 ఏళ్ళకు పెంచేందుకు అంగీకరించి నట్లు తెలిపింది. వారి పదవి విరమణ గరిష్ట వయోపరిమితిని 62 ఏళ్ళకు పెంచినట్లు తెలిపారు. వారికి టీఏ,డీఏలను రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి వివరిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వేతనం రూ.11,500లు ఇవ్వడంతో పాటుగా అనేక నగదు ప్రోత్స హన్ని ఇస్తున ్నట్లు వివరించారు.

# దేశంలో పెరుగుతున్న కొత్త తరం సిఎంల సంఖ్య

### 1960ల్లో పుట్టిన సిఎంలు ఇప్పుడు అధికారంలో: ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 ఏళ్ల నిండుతున ్న నేపథ్యంలో దేశంలో 28 రాష్ట్రాలు , రెండు కేంద్ర పాలిత ప్రాంతాల సీఎంల వయస్సుపై దృష్టి సారిస్తే ...ఆసక్తికర విషయాలు కనిపిస్తాయి.ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన అయిదు రాష్ట్రా ల కొత్త సీఎంల్లో నలుగురు ఇప్పటికే ప్రమాణస్వీకారం చేయగా, రాజస్థాన్ సీఎంగా భజన్‌లాల్ శర్మ శుక్రవారం ప్రమాణం చేస్తారు. ఈ సందర్భంగా 30 మంది సీఎంల (కేంద్రపాలి ప్రాంతాలైన ఢిల్లీ , పుద్దుచ్చేరి సీఎంలతో కలిపి) ఏఏ దశాబ్దాల్లో పుట్టారో వివరాల్లోకి వెళ్తే. దేశంలో స్వాతం త్ర్యం రావడానికి ఒకటిరెండు ఏళ్లు ముందు పుట్టిన ప్రస్తుత సీఎంలు ఇద్దరే కనిపిస్తారు. పినరయి విజయన్ (కేరళ) 1945 లో, నవీన్ పట్నాయక్ (ఒడిశా) 1946లో జన్మించారు. సిద్దరామయ్య (కర్ణాటక) స్వాతంత్ర్యం రావడానికి కొద్ది రోజులు ముందు 1947 ఆగస్టు 3న జన్మించారు. వీరితోపాటు 1940 దశకంలో పుట్టిన నాలుగో సీఎం ఇటీవల మిజోరంలో అధికారంలో వచ్చిన జడ్పీఎం పార్టీ నేత లాల్దుహోమా. ఆయన 1949 ఫిబ్రవరి 22న పుట్టారు. అంటే 70 ఏళ్లు దాటిన సీఎంలు దేశంలో ఈ నలుగురు మాత్రమే. స్వాతం త్ర్యం వచ్చి 76 సంవత్స రాలు దాటిన సమయంలో మనం కుణ్ణంగా పరిశీలిస్తే, భారతదేశంలో 60 ఏళ్లు లేదా 50 సంవత్స రాలు నిండకుండానే సీఎం పదవి చేపడతున్న నాయకుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని అర్థమవుతుంది. 1980ల్లో పుట్టి యువ నాయకులు ఇంకా ఎవ్వరూ ఏ రాష్ట్రంలోనూ సీఎంగా ఎదగలేదు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ మరణించిన ఏడేళ్ల తర్వాత 1970ల్లో జన్మించిన నాయకులు 8 మంది ఇప్పుడు వివిధ రాష్ట్రాల సీఎంలుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగాతన మొదటి పదవీకాలం దిగ్విజయంగా పూర్తిచేసుకుంటున్న వైఎస్సా ్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో ఏడుగురు సీఎంలు, పేమా ఖాండూ, ప్రమోద్ సావంత్, హేమంత్ సోరేన్, కాన్రాడ్ సంగ్మా, యోగీ ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామీ, భగవంత్ సింగ్ మాన్ (వరుసుగా అరుణాచల్ ప్రదేశ్, గోవా, జార్ఖండ్ ఉత ్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల సీఎంలు) .1940, 1950,1970 ల్లో పుట్టిన సీఎం సంఖ్యతో పోల్చితే 1960ల్లో జన్మించిన ప్రస్తుత సీఎంలు ఎక్కువ మంది ఉన్నారు. దేశ నిర్మాణం వేగం పుంజుకోవడం , 1960ల్లో పుట్టిన సీఎంలు ఇప్పుడు 11 మంది ఉనా ్నరు. కేంద్ర పాలిత ప్రాంతమైన ఢీల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు ఇలాంటి సీఎంలు , ఎనుముల రేవంత్ రెడ్డి , హిమంత బిశ్వశర ్మ(ప్రమాణంచేయాలి), ప్రేంసింగ్ తమాంగ్, విష్ణుదేవ్ సాయ్ (వరుసగా తెలంగాణ, అస్సాం, గుజరాత్, హిమచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్, సిక్కిం, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల సీఎంలు) . ఇక స్వాతంత్ర్యం వచ్చిన కొసంవత్స రాలకు అంటే 1950ల్లో జన్మించిన నేతలుసీఎంలుగా ఏడుగురు ఉన్నారు.

# రైతులను మీరైనా ఆదుకోండి

### - పంటనష్టం అంచనాకు వచ్చిన కేంద్రబృందానికి టిడిపి నేతల వినతి



**అమరావతి, డిసెంబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ధాటికి రాష్ట్రంలో జరిగిన పంట నష్టం అంచనా వేయటానికి వచ్చిన కేంద్ర బృందం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బుధవారం పర్యటించింది. వర్షాలకు తడిసిపోయిన పంటను పరిశీలించారు. రైతులను ఆదుకోవటంలో అధికారులు ఉదారంగా వ్యవహరించారని టిడిపి నేతలు తెలిపారు. ఈమేరకు కేంద్ర బృందాన్ని కలిసి వినతి పత్రం అంజేశారు. దెబ్బతిన్న పంటలను దగ్గరుండి అధికారులకు చూపించారు. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతిరైతుని ఆదుకోవాలని విన్నవించారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో మచిలీపట్నం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు దెబ్బతిన్న పంటలను చూపించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బొడె ప్రసాద్, తంగిరాల సౌమ్య, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వేముల శివాజీ పాల్గొన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో పర్యటించిన కేంద్ర బృందాన్ని బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర ఆధ్వర్యంలో పంటలను చూపించారు.

# యువగళం ముగింపు సభ విజయవంతానికి కృషి : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 13 ప్రభాతవార్త



టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన పాదయాత్ర మూడు వేల కిలోమీటర్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ముగింపు సభను విజయవంతం చేసేందుకు తమవంతు కృషి చేసాతమని ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు ఈ నెల 20న తేదీన జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలోని భూమాత లేవుట్‌లో జరగనున్న లోకేష్‌బాబు పాదయాత్ర ముగింపు సభకు ఎస్.కోట నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళ, ఐటిడిపి, టిఎస్ఎస్ఎఫ్ శ్రేణులను భారీ ఎత్తున తరలిస్తామని ఆమె తెలిపారు. నియోజకవర్గం నుంచి మొత్తం ఇరవై వేల మంది పైగా పార్టీ శ్రేణులను సభకు తరలిస్తామని తెలిపారు. ఈ యువగళం ముగింపు సభకు అతిరథ మహారథులు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బాలకృష్ణ, లోకేష్‌బాబులు పాల్గొంటారని అందువల్ల సభను విజయవంతం చేయసేందుకు టీడీపీ పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. లోకేష్‌బాబు పాదయాత్రలో ఇప్పటికే వైసిపి ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమని కోళ్ళ తెలిపారు. అలాగే టీడీపీ జనసేన పార్టీ అధినేతల కలియకతో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ఒకే వేదికపై పెద్దఎత్తున సభను నిర్వహించడం హర్షణీయమని తెలిపారు. ఈ సభతో టీడీపీ జనసేన పార్టీల విజయమాత్ర విజయనగరం జిల్లాలోనే ప్రారంభమవుతుందని కోళ్ళ తెలిపారు.

# తోటపల్లిలో అంగరంగ వైభవంగా పోలిపాడ్యమి వేడుకలు

గరుగుబిల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర, శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానం నందు పోలిపాడ్యమి వేడుకలు అత్యంత ఘనంగా న్విహించారు. ముందుగా శ్రీ స్వామి వారి పల్లకి నాగావళి నదీ తీరమునకు ఊరేగింపుగా తీసుకెళ్ళడం జరిగింది. తదుపరి ఆలయ అర్చకులు వి.వి అప్పలాచార్యుల వారి ఆధ్వర్యంలో నదీ హారతి ఇవ్వడం జరిగింఇ. నదీ హారతి అనంతరం ఆలయం నందు హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో నదీ స్నానాలు చేశారు. స్వామివారిని దర్శనం చేసుకున్నారు. భక్తులకు దాతలు పొడుగు సంజీవరావు, కల్యాణి దంపతులు చింతలబెలగాం గ్రామం వారి సహాయ సహకారాలతో ఉచిత ప్రసాద వివరణ కార్యక్రమం జరిగింది. ట్రైనీ డిఎస్పీ అజీజ్ ఆధ్వర్యంలో చినమేరంగి స్టేషన్ హౌస్ ఆఫీర్ శ్రీ కళాధర్, సిబ్బంది సహకారంతో నాగావళి నది నందు ఆలయ పరిసర ప్రాంతాల నందు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఫైర్ సిబ్బంది నదీ తీరం నందు బందబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్తల మండలి చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, దర్మకర్తల మండలి సభ్యుడు గౌరీశంకర్ పాత్రో, గండేట సింహచలంనాయుడు, కుసుమారూ సాగర్ పాల్గొన్నారు.

# విద్యాశాఖమంత్రిని పరామర్శించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖమంత్రి మంత్రి బొత్స సత్యనారాయణకు శస్త్ర చికిత్స జరిగిన విషయం విదితమే. అందులో భాగంగా విజయనగరం శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి విజయవాడలో ఉన్న మంత్రి బొత్స సత్యనారాయణ స్వగృహానికి వెళ్ళి పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల కోసం కొంత సేపు ముచ్చటించారు. అనంతరం వీరభద్రస్వామి ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని మంత్రి బొత్స సత్యనారాయణకు సూచించారు.

# జయతి గ్రామంలో ఉన్న పురాతన శివాలయాన్ని దర్శించుకున్న జడ్పీ చైర్మన్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



కార్తీకమాసాన్ని అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్న తరువాత కార్తీకమాసం ఆఖరి రోజు పోలిపాడ్యమిని పురస్కరించుకుని మెంటాడ మండలం జయతి గ్రామంలో ఉన్న పురాతన శివాలయంలో పరమేశ్వరునికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో పాటు కుమార్తె సిరిసహాస్ర కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం సర్వతోముఖాభివృద్ధిగా ఉండాలని, అలాగే రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలన మూడు పువ్వులు, ఆరుకాయలుగా ఉండాలని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు పరిచిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయనకు నిండునూరేళ్ళు ఆయురోగ్య ఐశ్వర్యాలను పరమశివుడు ప్రసాదించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కనకల రఘురామారావు, మెంటాడ మండలం వైఎస్సార్ పార్టీ నాయకులు రాయిపల్లి రామారావు, వైస్ ఎంపిపిలు ఈశ్వరరావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు

# యువత సమస్యలపై మరింత పోరాడాలి నారా లోకేష్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త



పాయకరావుపేటలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని విజయనగరం పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు వేమలి చైతన్యబాబు కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో తెలుగు యువత ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలను తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి లోకేష్‌బాబుకు తెలియజేశారు ఇంకా కార్యక్రమాలను విస్తారించాలని ఆయన సూచనలు చేశారు. యువత ముఖ్యంగా నిరుద్యోగులకు అండగా నిలవాలన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగభృతి అందిస్తాన్నారు. అనేక పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు భవిష్యత్ ఇచ్చే విధంగా 20 లక్షల ఉద్యోగులు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు యువత కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరసన శిబిరాన్ని సందర్శించిన టీడీపీ నాయకులు

మక్కువ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



అంగన్వాడీ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరసన దీక్ష శిబిరం వద్దకు టీడీపీ మండల నాయకులు వెళ్ళి బుధవారం పరామర్శించారు. స్థానిక ప్రధాన రహదారి సమీపంలో అంగన్వాడీతో టీడీపీ సీనియర్ నాయకులు మామిడి ప్రసాదరావు నాయుడు మాట్లాడుతూ మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం గుర్తించుకుంటే మీకు సంఘీభావంగా నిరసన తెలిపేందుకు మేము కూడా శిబిరంలో కూర్చుంటామన్నారు. వెంటనే అంగన్వాడీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పి.మల్లేశ్వరరావు పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగం ద్వారా దిగుబడులను నిర్ధారించవచ్చు

గరుగుబిల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని నందివానివలస గ్రామంలో బుధవారం నాడు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే వరిలో పంట కోత ప్రయోగంలో పాల్గొనడం జరిగింది. గోళ్ళు అన్నపూర్ణ రైతు క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా గత నాలుగు సంవత్సరాల నుంచి క్రమం తప్పకుండా పిఎండిఎస్ నవధాన్యాలను వేసిన వరి పంటలో 5.5లో పంట కోత ప్రయోగంలో 12,900 కేజీలు దిగుబడి వచ్చింది. ఎకరాకు 2090 కేజీలు దిగుబడి రావడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా ప్రకృతికి సకల జీవరాశులకు ఉపయుక్తంగా ఉంటుందని, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న భూమిపై నడిచినచో స్పాంజ్ లాగే మెత్తగా ఉంటుందని, రసాయనిక వ్యవసాయం చేస్తున్న భూమిలో నడిచిన గరుకుగా ఉంటుందని, భూమిలోని మేలు చేసి సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, ప్రధాన పంటకు అవసరమైన సూక్ష్మ,స్థూల పోషకాలు లభించడం వలన రైతులకు దిగుబడి ఆశాజనకంగా ఉంటుందన్నారు. రైతులు పెట్టుబడులు తగ్గించకుని, దిగుబడులు, పెంచుకునే విధంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకోవాలని, రైతులు కృషి విజ్ఞాన కేంద్రం, ఏపిసిఎన్ఎఫ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఎ జి.అన్నపూర్ణ, రైతులు జి.లత, త్రినాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలను విజయవంతం చేయడంలో పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్‌లు, హెచ్‌ఎంలు , సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని ఎంపీడీఓ జి.రామారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇందుకు సంబంధించి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రామారావు మాట్లాడారు. జట్ల ఎంపిక, క్రీడా కోర్టుల నిర్వహణ, అంపయిర్ల నియామకం తదితర బాధ్యతలను పాఠశాలల హెచ్‌ఎంలు, ఫిజికల్ డైరెక్టర్‌లు తీసుకోవాలని సూచించారు. పోటీల నిర్వహణకు పంచాయతీ కార్యదర్శులు అన్ని రకాలుగా సహకారమందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంఇఓ 2 ఈపు విజయ్‌కుమార్, పాఠశాలల హెచ్‌ఎంలు ఎ.నగేష్‌కుమార్, దన్నాన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

# తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు పలువురు రైతులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం కొద్ది సేపు ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శైలజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లు, పత్రికా ప్రకటనలకే పరిమితం అయ్యారని విమర్శించారు. క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారికి మేలు చేసే విధంగా అధికారులకు తగిన సూచనలుచేయాలని అన్నారు. రైతులకు తమ సిపిఐ నాయకులు అండగా ఉండి, వారి కోసం పోరాటంచేసేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యుడు ఎస్.నాగభూషణం, నెల్లిమర్ల నియోజక వర్గ కార్యదర్శి తాలాడ సన్నిబాబు,మొయిద పాపారావు,ఎఐటియుసి నియోజక వర్గ కార్యదర్శి బాలి గౌరినాయుడు,ఎస్.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జరజాపుపేట యుపిహెచ్‌సి వైద్యాధికారిగా డాక్టర్ దాక్షరామునాయుడు

నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో ఉన్న అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిగా డాక్టర్ వి.దాక్ష రామునాయుడు బుధవారం విధుల్లో చేరారు. ఆయన ఇంత వరకు పార్వతీపురం పురపాలక సంఘం అర్బన్ పిహెచ్‌సి వైద్యుడిగా సేవలు అందించి ఇక్కడికి బదిలీపై వచ్చారు. విధుల్లో అంకిత భావం ప్రదర్శిస్తూ మంచి సేవలు అందించిన డాక్టర్ దాక్షరామునాయుడుకు పార్వతీపురంలో పలువురి ప్రశంసలు అందుకున్నారు. జరజాపుపేట అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిగా చేరిన డాక్టర్ దాక్షరామునాయుడును నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి తదితరులు కలుసుకుని దుశ్శాలువతో సత్కరించారు. అలాగే పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అర్బన్ పిహెచ్‌సి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాయుడు తండ్రి ,డిఎస్‌పి వి.వెంకటఅప్పారావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలి

## ఎంపీపీ అంబళ్ల సుధారాణి

నెల్లిమర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని ఎంపీపీ అంబల్ల సుధారాణి సూచించారు. మండలంలోని వల్లూరు గ్రామంలో బుధవారం ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు తదితరులు లాంఛనంగా ఆవిష్కరించారు. అలాగే గ్రామంలో పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుధారాణి, జడ్‌పిటిసీ సన్యాసినాయుడు మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా సంక్షేమ పథకాలను సిఎం జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు ఆ గ్రామ పార్టీ నాయకులు పంచాది శ్రీరాములునాయుడు, కంది శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# అణ్వాయుధాల నివారణే లక్ష్యం

## ఐక్యరాజ్యసమితిలో సందేశం -ప్రపంచ దేశాల ప్రతినిధులతో నిరంతర ప్రయత్నం -గుర్తింపు సాధించిన ఎయు ప్రొఫెసర్ కోలవెన్ను

గజపతినగరం, డిసెంబరు 13 ప్రభాతవార్త



విశాఖపట్నం ఆంధ్ర యూనివర్శిటీలో ఆయనో సబ్జెక్టుకు సీనియర్ ప్రొఫెసర్...ఉన్నత విద్యావంతుడు..మిగిలిన ప్రొఫెసర్‌లులా ఆయన యూనివర్శిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్దులకు, రీసెర్చ్ స్కాలర్లకు తరగతులు బోధనకే పరిమితం కాలేదు.సమాజం కోసం, సమాజ ఉద్దరణ కోసం నిరంతరం పరితపించే అరుదైన మేధావిగా గుర్తింపును తెచ్చుకున్నారు.అణ్వాయుధాలు భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు ముప్పులా పరిణమించే ప్రమాదం ఉందని బలంగా నమ్ముతున్న ఆయన అన్వాయుధాల నివారణ కోసం నిరంతరం కృషి చేయడం ఆయన ప్రవృత్తిగా పెట్టుకున్నారు. ఈ విషయంలో ఆయన చేస్తున్న ప్రయత్నాన్ని, కృషిని గుర్తించిన ఐక్యరాజ్యసమితి అధికారులు సైతం ఆయనను ఆహ్వానించి ఆయన సూచనలను తీసుకుంటున్నారు. ఆయనే మన విశాఖపట్నం ఆంధ్రయూనివర్శిటీలో ఎకనామిక్స్ విభాగంలో అంతర్జాతీయ వ్యవహారాలు, వర్తకం, అక్కౌంటెన్సీ అంశాలను బోధించే సీనియర్ ప్రొఫెసర్ కోలవెన్ను కనకకుమార్ చందు.అణ్వాయుధాల వల్ల కలిగే ప్రమాదాన్ని , నష్టాన్ని సమగ్రంగా అధ్యయనం చేసిన ఆయన ప్రపంచ వ్యాప్తంగా దీనిపై ప్రచారం చేసి అణ్వాయుధాల వినియోగాన్ని నివారించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ అంశంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి అధికారులు ఆయనను ఆహ్వానించడంతో 2022లో ఒకసారి,తాజాగా మళ్లీ 2023 నవంబరు 28 నుంచి మూడు రోజుల పాటు మరో సారి ఐక్యరాజ్యసమితికి వెళ్లి తన అభిప్రాయాన్ని థీసిస్ రూపంలో సమర్పించి సందేశం కూడా ఇచ్చారు. అంతటితో ఆగకుండా ప్రపంచంలోని 193 దేశాల్లో నడుస్తున్న సామాజిక సంస్థల ప్రతినిధులతో సంబంధాలను ఏర్పరుచుకుని వారితో మమేకమై అణ్వాయుధాల నివారణ కోసం వారికి అవగాహన కలిస్తున్నారు. గత ఐదేళ్ల కాలంగా ఆయన ప్రయత్నం కొనసాగుతూనే ఉంది.ఆయన ఇంజినీరింగ్ చదువులో గోల్డ్ మెడలిస్ట్. జర్నలిజం, న్యాయ విద్యతో పూర్తిచేసిన ఆయన అంతకు ముందే ఐఐఎంలో కూడా విద్యను పూర్తిచేశారు. బహుబాషాకోవిదుడుగా కూడా చెప్పుకోవచ్చు.అణ్వాయుధాల నివారణ కోసం ప్రపంచ ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితిలో సందేశం ఇచ్చి, ప్రపంచ దేశాలకు చెందిన వందలాది మంది ప్రతినిధులతో చేతులు కలిపి తన లక్ష్య సాధన కోసం ముందుకు వెళ్తున్న మన ప్రాంత, మన తెలుగు ప్రొఫెసర్ కోలవెన్ను కనకకుమార్ చందు మన ప్రాంతానికి, తెలుగురాష్ట్రాలకు గర్వకారణంగా చెప్పుకోవచ్చు, ఆయన ప్రయత్నం విజయవంతం కావాలని ఆశిద్దాం.

# రెండవ రోజు అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మె

సాలూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త



సాలూరు పట్టణ రామాథియేటర్ ఎదురుగా బుధవారం ఉదయం అంగన్వాడీ అధ్యక్షురాలు బలగ రాధ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌వై నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు రెండవ రోజు నిరవధిక సమ్మెకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు టీడీపీ మద్దతు ఎప్పుడు ఉంటూ అండగా ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో అంగన్వాడీ కార్యకర్తలను, ఉద్యోగులను, రైతులను, విద్యార్థులను, కార్మికులను, మహిళలను మోసం చేయడం జగన్మోహన్‌రెడ్డి కొత్తమీ కాదన్నారు. అనంతరం రాధ, నాయుడు మాట్లాడుతూ మూసి వున్న అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టిన వారిపై పోలీస్టేషన్‌లో ఎస్.ఐ నరసింహమూర్తికి ఫిర్యాదు చేశామన్నారు. అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రబుత్వం కుట్రలు చేస్తుందని, సమస్యలు పరిష్కరించకుంటే మరింత ఆందోళనలు చేపడతామన్నారు. టీడీపీ నాయకులు నిమ్మాది చిట్టి, రమణ, అంగన్వాడీ లీడర్లు వరలక్ష్మి, శ్యామల, నారాయణమ్మ, శశికళ, విజయ, పార్వతి పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# పార్వతీపురం వాసికి అరుదైన గౌరవం

పార్వతీపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



పార్వతీపురం పట్టణానికి చెందిన తాడి సతీష్‌కుమార్‌కు రాష్ట్ర ప్రభుత్వం తెలుగు గళా పురస్కారాన్ని ప్రకటించింది. ఈయన గత కొన్ని ఏళ్ళుగా హైదరాబాద్ జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రస్తుతానికి ప్రముఖ యాంకర్, టెన్‌టీవీ అసిస్టెంట్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. సతీష్కుఉ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు గళా పురస్కారాన్ని ప్రకటించింది. మౌళిక బాషాపరంగా తెలుగుకు చేస్తున్న కృషికి గుర్తింపు ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధికార బాషా సంఘం, సాంస్కృతిక శాఖ సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించాయి. విజయవాడలో ఈ నెల 15న శుక్రవారం విజయవాడలో జరిగే కార్యక్రమంలో సతీష్‌ను అవార్డుతో సత్కరిస్తారు. ఈయన గతంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక నంది అవార్డు, అమెరికాకు చెందిన హైరేంజ్, నేషనల్ టెలివిజన్ అవార్డులతో పాటు 27కు పైగా అవార్డులను సొంతం చేసుకున్నారు. రచయిత సతీష్‌కు అవార్డు రావడంపై పట్టణానికి చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ సమ్మెకు టీడీపీ మద్దతు

పార్వతీపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



అంగన్వాడీలా న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకోవడంతో విజయచంద్ర వారిని కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీల సమస్యలు పట్టడం లేదన్నారు. వారు పడుతున్న కష్టానికి తగిన గుర్తింపు ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదని, వారి న్యాయమైన డిమాండ్లను తీర్చే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయటం లేదన్నది నిజమన్నారు. ఈ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల, శ్రమజీవుల పట్ల ఆరాచకంగా ప్రవర్తిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించడం లేదని వారి కష్టాన్ని గుర్తించడంలో విఫలమైందన్నారు. అంగన్వాడీల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని యాప్ల పేరుతో ఉన్న పని భారం తగ్గించాలని వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు, ఐద్వా పట్టణ పౌర సంక్షేమ సంఘం, యుటిఎఫ్, గిరిజన సంఘం, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లె వెంకటరమణ, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మురళీమోహన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోగిశలో ఏపికి జగనే ఎందుకు కావాలి

గజపతినగరం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని లోగిశ గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. తొలుత గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ చార్ట్‌ను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. గ్రామ సర్పంచ్ కొండ్రోతు అనూష, ఉప సర్పంచ్ అప్పల సూరి, తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, మండల పార్టీ అద్యక్షుడు బూడి వెంకటరావు, జెసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, ముల్లు తాతినాయుడు, వైఎస్సార్ సిపి నాయకులు బంగారునాయుడు, ప్రకాష్, అప్పలస్వామి పాల్గొన్నారు.

# ఆడుకుందాం ఆంధ్రను విజయవంతం చేయాలి

వేపాడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ఆడుకుందాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజవంతం చేయాలని ఎంపిపి డి. సత్యవంతుడు కోరారు. వేపాడ మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో ఆడుకుందాం ఆంధ్ర కార్యక్రమంపై 18 గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు ఎంపిపి సత్యవంతుడు అధ్యక్షతన బుధ వారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులకు ఆడుకుందాం ఆంధ్ర కార్యక్రమానికి అవసరమైన కిట్లను పంచాయతీ కార్యదర్శులకు ఎంపిపి చేతుల మీదుగా అందజేశారు. జడ్పీటీసీ శానపతి అప్పలనాయుడు, తహశీల్దార్ ప్రసన్న కుమార్, ఎంపిడిఒ పట్నాయక్, ఈఒపిఆర్‌డి ఉమా, మండల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఆలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా అత్యంత పాదర్శకంగా దాన్యం కొనుగోలు చేసే ప్రక్రియను శ్రీకారం చుటి ందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం మండలంలోని కొట్టక్కి గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంఅ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరాలను గుర్తించి రైతులు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపిపి బెల్లాన ప్రసాద్, ఎంపిటిసి రమణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు పత్తి గుళ్ల సత్యనారాయణ, మండల జెసిఎస్ కన్వీనర్ చింతల సింహచలం, ముల్లు సాగర్ సాయి, వైసిపి నాయకులు పత్తి గుల్ల ఏక్ నాదం లెంక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్‌కు గ్రామస్తుల హర్షం

మెంటాడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని జగన్నాథపురం పంచాయతీ నది తుఫాన్ దాటికి కాజువ కొట్టుకుపోవడంతో రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొట్టుకుపోయింది. రహదారిని ఆ టైంలో జాయింట్ కలెక్టర కూడా సందర్శించి ఉన్నత అధికారులకు తెలియజేయడం జరిగింది. తాత్కాలికంగా గ్రామస్తులు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని గమనించి గ్రామ సర్పంచ్ అయిన బంకపల్లి ప్రసాద్ తన దాతృత్వాని చూపించి తుఫాన్ కొట్టుకుపోయిన రహదారిని జెసిబి ట్రాక్టర్లు ఉపయోగించి గండి కొట్టిన చంపావతి నది కాజ్‌వేపై రహదారి ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తం పరిచారు. పై అధికారులు గమనించి తొందరల్లో సరైన రహదారి ఏర్పాటు చేస్తారని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

# నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గణపతినీడి

విజయనగరం, డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మూడు వేల కిలోమీటర్లు విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో నారా లోకేష్‌ను వాజీ ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. తొండంగి మండలం ఒంటిమామిడి జంక్షన్‌లో కలిసి ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికను నారా లోకేష్‌కు ఆయన అందజేశారు. లోకేష్ పాదయాత్ర విజయవంతంగా ముగియాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కాగా గత కొనేళ్ళుగా గణపతినీడి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా ఉంటూ చేదోడుగా ఉంటున్నారు. పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ కేసులో జైల్లో ఉన్నప్పుడు కూడా గణపతినీడి శ్రీనివాసరావు జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో స్ఫూర్తి నింపారు.

# ప్రేక్షకులను మెప్పిస్తుంది: అవసరాల శ్రీనివాస్

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన తాజా చిత్రం 'పిండం' ఈచిత్రం ఈనెల15న విడుదల కానుంది. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిఆ పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు ముఖ్య పాత్రల్లో నటించారు. ఈనేపథ్యంలో అవసరాల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈసినిమా కథ చెప్పేముందు నాకు దర్శకుడు తీసిన స్మోక్ అనే షార్ట్‌ఫిల్మ్ చూపించారు.. అది నాకు ఎంతగానో నచ్చింది. క్లైమాక్స్ ట్విస్ట్ మెప్పించింది. ఈచిత్రం కచ్చితంగా బాగా చేయగలరనే నమ్మకంతో పిండం చేయటానికి అంగీకరించాను. కథ చాలా బాగుంది.. ఈ కథకు సరిగ్గా టైటిల్ సరిపోతుందని దర్శకుడు టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇందులో నాపాత్ర లోక్ నాథ్ అనే అతీంద్రియ శక్తుల మీద పరిశోధనలు చేసే వ్యక్తిగా కన్పిసానతను. అందులో నిష్ణాతులైన ఈశ్వరీరావు గారి వద్దకు నేర్చుకోవ టానికి వెళ్తాను.. ఆ విధంగానడుస్తుంది నా పాత్ర. నేను మామూలుగా హారర్ సినిమాలను ఇష్టపడను..అయితే అనుకోకుండా ప్రేమకథా చిత్రమ్ థియేటర్‌లో చూస్తున్నపుడు ప్రేక్షకుల స్పందన చూసిఆశ్చర్య పోయా. కొంచెం భయ పెడితే ప్రేక్షకులు శ్రద్ధగా చూస్తారని అర్ధమైంది. కేవలం భయపెట్టటమే కాకుండా ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యే పాయింట్ కూడ ఉండాలనేది నా అభిప్రాయం. అలాంటి సినిమానే ఈపిండం మూవీ. రాయటం బాగా ఇష్టం.. ఎందుకంటే ఎవరి మీద ఆధారపడకుండా స్వేచ్ఛగా రాయగలం..నటన అనేది ఇతరుల కలలో మనం భాగం కావటం లాంటిది.. దర్శకత్వం అనేది క్రియేటివిటీ ఉండటంతో పాటు అందరినీ మేనేజ్ చేయగలగాలి. త్వరలో విడుదల కానున్న ఈగల్ మూవీలో నటించాను. కిస్మత్ అనే సినిమాలో నటిస్తున్నాను. అలాగే కన్యాశుల్కం చేస్తున్నాను.



# 'మాయా ' టీజర్ రిలీజ్

విన్ క్లౌడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై జీరో ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న తాజా చిత్రం మాయ... రాజేష్ గొరిజవోలు నిర్మా సారధ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కింది.. ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. మిస్టీరియల్ థ్రిల్లర్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుందనితాజా టీజర్ రుజువు చేసింది. ఈసందర్భంగా చిత్ర యూనిట్‌మీడియాతో మాట్లాడింది. హీరోయిన్ సిరి చందన మాట్లాడుతూ, దర్శకుడు రమేష్ నానికి థాంక్స్ అని అన్నారు. హీరో కిరణ్ ఆవల మాట్లాడుతూ, దర్శకుడు రమేష్ నాని మొదటిసారి




ఇంటికొచ్చి ఈ స్టోరీ చెప్పిన వెంటనే ఓకే చేసినట్లు తెలిపారు. సినిమాలో విషయం ఉంటే ఎవరూ తొక్కలేరని మా చిత్రం నిరూపిస్తుందన్నారు. టీం మొత్తం చాలా కష్టపడిందన్నారు. కార్యక్రమంలో సురేష్ కొండేటి, హీరోయిన్ ఎస్తర్ నోర్హానా, దర్శకుడు రమేష్ నాని, నిర్మాత రాజేష్ గొరిజవోలు తదితరులు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకులకు ముందుకు రాబోతోందని తెలిపారు.

# 'భరతనాట్యం' మూవీ నుంచి డుగు డుగు.. సాంగ్

కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో సూర్యతేజ ఏలే హీరోగా పరిచయం అవుతున్న యూనిక్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ భరతనాట్యం.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్‌కంటెట్‌కు మంచి స్పందన వచ్చింది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. తాజాగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ఈచిత్రం నుంచి డుగు డుగు సాంగ్‌ను లాంచ్ చేశారు. వివేక్ సాగర్ ఈపాట



కోసం మాస్ ఫుల్ ట్యాపింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉన్నాయి. పిఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో ప్రతిభావంతమైన టీం పనిచేసింది. త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.




# మ్యాజికల్ మాస్ కాంబో రిపీట్!



రవితేజ, దర్శకుడు హరీష్ శంకర్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మించనున్న చిత్రం కోసం మూడోసారి చేతులు కలిపారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత .. ఇంకా టైటిల్ కరారు కాని ఈచిత్రాన్ని బుధవారం అధికారి కంగా ప్రకటించారు. హరీశ్ శంకర్ తన హీరోలను మ్యాసియస్ట్ అవతార్‌లో చూపించటంలో దిట్ట అనే విషయం తెలిసిందే. ఈసినిమా కోసం అభిమా నులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు .ఈసారి మాస్ రీయూనియన్ స్పైసీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించ నున్నారు.

# 'కలశ' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్

చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై బిగ్‌బాస్ ఫేమ్ భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం కలశ... కొండ రాంబాబు దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. ఈనెల 15న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఓ చిట్టి తల్లి.. సాంగ్ ను సీనియర్‌నటుడు మురళీమోహన్ విడుదల చేశారు. కలశ టైటిల్ సాంగ్‌ను దర్శకుడు



వీర శంకర్ విడుదల చేశారు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ అని చెబుతూ, చాలా బాగుంటుందన్నారు. ఈచిత్రం చక్కటి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వీరశంకర్, నిర్మాత రాజేశ్వరి చంద్రజ, చిత్ర దర్శకుడు కొండారాంబాబు, హీరో అనురాగ్, హీరోయిన్ సోనాక్షి వర్మ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# 'దళారీ' రిలీజ్ డేట్ ఫిక్స్

ఆకృతి క్రియేషన్స్ పతాకంపై రాజీవ్ కనకాల, షకలక శంకర్, శ్రీతేజ్ తదితరులు నటిస్తున్న చిత్రం దళారీ. కాచిడి గోపాల్‌రెడ్డి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఎడవెల్లి వెంకట్‌రెడ్డి నిర్మాత.. ఈచిత్రం డిసెంబర్15న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. తాజాగా యూనిట్ సభ్యులు హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. దర్శకుడు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ,



ఈచిత్రం మాస్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని తెలిపారు. ఒక ఊరులో వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి జీవితాన్ని ప్రేరణగా తీసుకుని చేసిన కథ అన్నారు. నేటిసమాజంలో సమస్యలను మాచిత్రంలో చూపించామన్నారు. నిర్మాత దళారి 2 తీయటానికి సిద్ధంగాఉన్నారని తెలిపారు. నిర్మాత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, మా దళారి ఈనెల 15న విడుదల అవుతుందన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో రాజీవ్ కనకాల,షకలక శంకర్ మాట్లాడారు.

# మెలోడియస్ సౌండ్‌ట్రాక్ ఓ..మై బేబీ రిలీజ్....

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం గుంటూరు కారం...హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. అగ్రనిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తునానవరు. సూపర్‌స్టార్ మహేష్ అభిమానులు ఈచిత్రాన్ని థియేటర్లలో చూసేందుకు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. ఈచిత్రం మొదటి టీజర్ వైరల్‌గా మారింది. మహేష్ కొత్తమాస్ లుక్



అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. నవంబర్ 11న యూనిట్‌విడుదల చేసిన తొలిగీతం ధమ్ మసాలా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇపుడు మేకర్స్ మెలొడియస్ సౌండ్‌ట్రాక్ ఓమై బేబీ.ని రెండోపాటగా విడుదల చేశారు. థమన్ సంగీతం అందించారు.. ఈపాటకు అద్భుతమైన స్పందన రాబట్టుకుంటుందని తెలిపారు.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అత్యంత నరపతిభావంతమైన హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. మీనాక్షిచౌదరి మరో కీలకపాత్రలో నటిస్తున్నారు. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సంక్రాంతికానుకగా ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది..

**బేబి చిత్రంతో యువప్రేక్షకులను అలరించిన హీరో విరాజ్ అశ్విన్... ఆయన తాజా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా... పూజిత పొన్నాడ హీరోయిన్‌గా నటించింది.. అనుప్రసాద్ దర్శకుడు. నిరీష్ తిరువిధుల ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 15న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో విరాజ్ అశ్విన్ మీడియాతో మాట్లాడారు.**

**బేబి తర్వాత వస్తున్న చిత్రం కావటంతో ఏమైనా ఒత్తిడికి గురయ్యారా?**

బేబి హిట్ అవుతుందని అనుకున్నాం.. కానీ ప్రేక్షకులు ఇంత పెద్ద బ్లాక్‌బస్టర్ ఇస్తారని అనుకోలేదు.. బేబి తర్వాత చాలా ఆఫర్లు వస్తున్నాయి. కానీ నేను బాధ్యతా, చాలా సెలెక్టివ్‌గావెళ్తున్నాను.. ఒక హిట్ సినిమా తర్వాత వస్తున్న సినిమాకు ఎంత పెద్ద హెల్ప్ అవుతుందనటానికి జోరుగా హుషారుగా మంచి ఉదాహరణ,. బేబి తర్వాత వస్తున్న ఈసినిమాపై అందరిలోనూ మంచి పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. నాకైతే వ్యక్తిగతంగా కాస్త ప్రెజర్‌గా ఉన్నా సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.



**బేబీలో పాత్రకు ఈచిత్రంలో పాత్రకో ఉన్న తేడా ఏంటి?**

ఆ చిత్రంలో ధనిక యువకుడిగా కన్పించాను. ఈచిత్రంలో ఓమిడిల క్లాస్‌అబ్బాయిగా కన్పిస్తాను. చేనేత కుటుంబానికి చెందిన యువకుడిగా నాలో చాలా ఎమోషన్న ఉంటాయి. ఎన్నికష్టాలైనా మనసులో దాచుకుని బయటికి సంతోషంగా కన్పించే యువకుడిగా నా పాత్ర అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది.. పర్సనల్‌గా నాకు నా పాత్ర కనెక్ట్ అయ్యింది.

**ఈచిత్రం ఎలా ఉండబోతుంది?**

ఈచిత్రంలో ముఖ్యంగా ఫాదర్ అండ్‌సన్ ఎమోషన్ అందర్నీ కట్టిపడేస్తుంది. ఒక మిడిల్ క్లాస్ ఫాదర్ తన కొడుకును సక్సెస్‌ఫుల్ చేయటానికి ఎలాంటి త్యాగాలు చేశాడు. ఫ్యామిలీ కోసం కొడుకు ఏంచేశాడు.. అనేది ఎంతోఎమోషన్‌గా ఉంటుంది.

**హీరోగా కంటిన్యూ చేస్తారా?**

ప్రస్తుతానికి హీరోగానే కంటిన్యూచేస్తాను. నచ్చిన పాత్రలు , పవర్‌ఫుల్ పాత్రఅయితే ఇతర హీరోల సినిమాల్లో కూడ కన్పిస్తాను.

# అందరికీ కనెక్ట్ అవుతుంది ..

యంగ్ టాలెంటెడ్ హీరో నరేష్ అగస్త్య భావన, జానేశ్వరి కాంద్రేగుల ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ మాయలో.. మేఘా మిత్ర పేర్వార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ప్రేమ్ టై ఫ్రేం పిక్చర్స్ బ్యానర్‌పై షాలిని నంబు, రాధాకృష్ణ నంబు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం



డిసెంబర్ 15న విడుదల కానుంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను యూనిట్ నిర్వహించింది. హీరో నరేష్ అగస్త్యమాట్లాడారు. ఈచిత్రాన్ని అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. ఇందులో ప్రతిసన్నివేశం హాయిగా నవ్వుకునేలా ఉంటుందన్నారు. మేఘా రాసిన ప్రతిసన్నివేశం వండర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. భావన,జ్ఞానేశ్వరి అద్భుతంగా నటించారన్నారు. డెనిష్ మంచి సంగీతం ఇచ్చారన్నారు. ఈనెల 15న విడుదల అవుతుందని తప్పకుండా అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వరి కాంద్రేగుల, భావన, దర్శకుడు మేఘా మిత్ర పేర్వార్, నిర్మాత షాలినినంబు , రాధాకృష్ణ నంబు తదితరులు మాట్లాడారు.

# వెంకయ్యపేటలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం



ఆమదాలవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఆమదాలవలస మున్సిపాలిటీ 22 వార్డు వెంకయ్యపేట గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930, పిఎంజెజెవై, పిఎంఎస్‌బివై ఇన్సురెన్స్‌ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్స్ వలన కలిగే ఉపయోగాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిఒ నాగమణి, ఆర్‌పి జయశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.

### శ్రీకాకుళం జిల్లా కిడ్నీ బాధితుల పాలిట వరం...

# ఉద్దానం మల్టీస్పెషాల్టీ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్

### -వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆముదాలవలస, డిసెంబర్ 13 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ బాధితులకు శాశ్వత పరిష్కారం దిశగా 800 కోట్లు వ్యయంతో చేపట్టిన త్రాగునీటి ప్రాజెక్ట్ మరియు 200 పడకల మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ మరియు కిడ్నీ రీసెర్చ్ సెంటర్ శ్రీకాకుళం వాసులకు వరమని వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం ఆముదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జగనన్న శ్రీకాకుళం జిల్లాలోని కిడ్నీ బాధితులకు చేసిన గొప్ప మేలు గురువారం పలాసలో ప్రారంభం కాబోయే కిడ్నీ హాస్పిటల్ మరియు మంచినీటి ప్రాజెక్టు అని జగనన్న మిగిలిన నాయకులు పవన్‌కళ్యాణ్, చంద్రబాబునాయుడులా కల్లబొల్లి మాటలు చెప్పేవాడు కాదని పేదల కష్టాలు, బాధలు తెలుసుకుని వాటి శాశ్వత పరిష్కారానికి పాటు పడే మనసున్న నాయకుడని రవికుమార్ అన్నారు. పవన్‌కళ్యాణ్ ఉద్దానం ప్రాంతానికి వచ్చి మొసలికన్నీరు కార్చి నాలుగు సినిమా డైలాగులు చెప్పి వెళ్లిపోయాడే కానీ ఏ రోజూ ఈ ప్రాంతంలో ఉండే కిడ్నీ బాధితులకు మేలు చేసే కార్యక్రమం ఏదీ చేయలేదని, ఎప్పుడూ జగనన్న మీద లేనిపోని మాటలతో విషం చిమ్మడమే కాని ఇంత గొప్ప మేలు చేస్తున్న జగనన్నను ప్రశంసించలేని, చేసిన మంచిని చూసి ఓర్వలేని ఒక మానసిక రుగ్మతతో పవన్‌కళ్యాణ్ ఉన్నాడని రవికుమార్ అన్నారు. ఈ ఉద్దానం ప్రాంతంలో ఇప్పటికే దాదాపుగా 20వేల మంది కిడ్నీ రోగాల బారిన పడి మరణించడం జరిగింది. దశాబ్దాలుగా ఏ నాయకుడు కూడా ఇంత గొప్ప ఆలోచన చేయలేదని ఈ విషయంలో జిల్లా వాసులు జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటారని రవికుమార్ అన్నారు. డాక్టర్ వైఎస్సార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పేరుతో ఈ వైద్య సదుపాయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిసెంబర్ 14న ప్రారంభించనున్నారని, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సహకారంతో ఈ పరిశోధనా కేంద్రం అభివృద్ధి చేయబడిందని శ్రీకాకుళంలోని ఉద్దానం ప్రాంతంలోని 807 గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు 750 కోట్లతో చేపట్టిన వైఎస్సార్ సుజల ధార ప్రాజెక్టును కూడా గురువారం జగనన్న ప్రారంభించనున్నారని దీని ద్వారా ఉద్దానం ప్రాంతంలోని 907 గ్రామాలకు మంచినీరు సరఫరా చేయనున్నారని చింతాడ రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, దానేటి రామ్మోహనరావు, చింతాడ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు.. చంద్రన్నకోసం ఎదురు చూపులు

కంచిలి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

కంచిలి మండలం కత్తివరం పంచాయతీ జన్నిపుట్టుగ గ్రామంలో భారీ చేరికలు జరిగాయి. బుధవారం భవిష్యత్తు గ్యారెంటీ జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ సమక్షంలో 30 కుటుంబాలు చేరాయి. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసుగు చెందారని ఎమ్మెల్యే అశోక్‌బాబు అన్నారు. సంక్షేమ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఎక్కడ చూసినా అభివృద్ధి జాడ లేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధే కనబడుతుందని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. ఇస్తున్న పథకాలు కొంత మందికే చేరుతున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీలో భారీస్థాయిలో చేరికలు ఉంటాయని చెప్పారు. గ్రామానికి చెందిన జన్ని లక్ష్మణమూర్తి, జన్ని జగన్నాయకులు జన్ని జగన్, జన్ని లక్ష్మినారాయణ, హత్తి కేశవరావు, జన్ని మోహనరావు, జన్ని కేశవరావు, జన్ని ఢిల్లేశ్వరరావు, జన్ని చిరంజీవులు, హత్తి సురేష్, జన్ని బాబూరావులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్తులు మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీలో అభివృద్ధి లేక చంద్రబాబు పాలనపై ఇష్టంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య, కత్తివరం గ్రామస్తులు జ్వానారావు, అశోక్, బెందాళం శ్రీను, మాదిన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# పదివేల మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం సేకరణ

కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 13 నుంచి 15లక్షల మెట్రిక్ టన్నుల వరి పంట వచ్చిందని సచివాలయాల ద్వారా ఈక్రాప్ అని అధికారికంగా చెబుతున్నారని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అయితే ధాన్యం సేకరణ మాత్రం పది వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి ప్రారంభంలోనే సాంకేతిక కారణాలు చూపి చేతులు దులుపుకున్న ప్రభుత్వాన్ని మొట్టమొదటిసారిగా చూస్తున్నారని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. వర్షాభావం వలన పంట నష్టం జరిగినప్పటికీ రైతు కష్టంతో పండిన కొద్ది పంటను తుపాను కారణంగా ఆ పంటను కోత జరిగిందని ధాన్యం కొనుగోలు లేక గత నెల రోజులుగా రహదారుల వెంబడి ఆరుబయట వర్షాలకు వృధాగా కొంత ధాన్యం పోతాయని తెలిసి రైతు ఉంచుకున్నాడు. సచివాలయాల ద్వారా కొనుగోలు చేస్తున్నామని చెబుతున్న టెక్కలి నియోజకవర్గంలో ఇంత వరకు ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభం కాలేదని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. అయితే రైతులే నేరుగా మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని కూలీ సొమ్ము అదనంగా భరించి తీసుకు వెళితే తేమ శాతం అధికంగా ఉందని ఐదు కేజీల ధాన్యం తగ్గించి రేటు కదుతున్నారని దానికి తోడు వివిధ సాంకేతిక కారణాలు చూపుతూ రైతులకు నడిరోడ్డుపైన తిప్పుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆరుబయట ఉన్న ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన రైతుల వద్ద మిగిలిన ధాన్యం వారి గ్రామాల్లోనే కొనుగోలు జరిపి రైతులకు ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతన అవర్చుకోవాలని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. దాని వలన ప్రశాంతత, మనశ్శాంతి కలుగుతుందన్నారు. బుధవారం మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళిలో బోయిన సత్య శ్రీనివాస్, బోయిన రుత్విక్ (చిన్ను), బోయిన వెంకటనారాయణలు ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆధ్యాత్మికం వలన పని ఒత్తిడి కూడా అధిగమించవచ్చునని ఆయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఈయనతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, కోరాడ పెద్ద గోవింద, చిన్న గోవింద, కర్రి అప్పారావు, రామ్‌కుమార్, దేవాది సింహాద్రి, అయ్యప్పస్వాములు, భవానీస్వాములు పాల్గొన్నవారిలో ఉన్నారు.



రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజును బుధవారం టెక్కలి వైసీపీ నాయకులు, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు జి.గురునాధ్ యాదవ్‌లు మర్యాదపూర్వకంగా కలిసారు. -ప్రభాతవార్త-టెక్కలి

# బాబుతోనే భవిష్యత్తు



కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అని మండలం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త హనుమంతు అప్పలరాజు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అదే గ్రామంలో టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలు గురించి బుధవారం ఇంటింటా వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీదే విజయమని అందుకు టీడీపీని నారా చంద్రబాబునాయుడును ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు ఎల్.రామప్పడు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు వైసీపీలోనే

కోటబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలోనే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. మానమ్మకం నువ్వేజగన్, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే పల్లె నిద్ర కార్యక్రమాన్ని మండలం తిలారు గ్రామంలో నిర్వహించారు. దాంట్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ గ్రామ వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో పొందిన లబ్ధి గురించి వివరించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కరపత్రాలు లబ్ధిదారుల వద్ద చదివి వినిపించాలన్నారు. ఆ కుటుంబం యొక్క ఆమోదంను నమోదు చేసుకోవాలన్నారు. అంతకు ముందు వివిధ సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు పార్టీ జెండాను ఎగురవేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, వైసీపీకి ప్రజలు ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సర్పంచ్ తర్ర ప్రమీల అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మెట్ట సింహాచలం, పేడాడ వెంకటరావు, నారాయణవలస పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి గొద్దు చిరంజీవి, కామినాయుడు, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, ఉపసర్పంచ్ భాస్కరరావు, ఎంఎల్ఓ తారక్, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, యలమంచిలి ఎంపీటీసీ హనుమంతు గోవిందు, కవిటి రామరాజు, కార్యదర్శి రామకృష్ణ, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# గిరిజన బాలిక వసతి గృహం ఆకస్మిక తనిఖీ



రాజాం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వి.వి.జి. శంకరరావు బుదవారం ఆకస్మికంగా రాజాం గిరిజన వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఆహారం, త్రాగునీరు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే సమాచారాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఎస్టీ చైర్మన్‌తో పాటు స్థానిక మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు డాక్టర్ తలే రాజేష్, పట్టణ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పాలవలస శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న నిరాహారదీక్షలు

రాజాం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మె విచ్చిన్నం చేసే కుట్రను మానుకోవాలి. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం

టెక్కలి, డిసెంబర్ 13 ప్రభాతవార



టెక్కలి ఇన్‌చార్జ్ పార్టీ కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో నియోజకవర్గ ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎంత విస్తీర్ణంలో పంట నష్టం జరిగిందో వివరాలు మరియు పండిన పంట ఎలాంట ఇబ్బంది లేకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పడం జరిగింది. ఇది వరకే నాలుగు మండలాలకు కరువు మండలాలుగా ప్రకటించమని ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగింది. ప్రస్తుత అధికారులు ద్వారా నియోజకవర్గ వ్యవసాయ సమస్యలను తెలుసుకుని మన జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రికి సమస్యలు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏ.డి. మరియు నాలుగు మండలాల ఈఓలు పాల్గొన్నారు.

# పంజావీధి పాఠశాలపై కోతుల స్వైరవిహారం-విద్యార్థికి తీవ్ర గాయాలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త



మున్సిపాలిటీని గత కొద్ది రోజులు పట్టి పీడిస్తున్న కోతుల బెడద ఇంకా తగ్గలేదు. రెండు నెలల క్రితం రెండు రోజులు కోతులను పట్టి సాంకేతిక కారణాలతో మధ్యలో నిలిపి వేశారు. ఇప్పటి వరకు రోడ్లపైన సంచరించే వారిపైన దాడి చేసే కోతులు ఈసారి ఏకంగా పాఠశాలపై దాడి చేశాయి. సుమారు 60 వరకు కోతులు గుంపుగా వచ్చి పంజావీధి మున్సిపల్ పాఠశాలపై స్వైర విహారం చేశాయి. ఉపాధ్యాయిని జగదీశ్వరి 4వ తరగతిలో గణితం బోధిస్తుండగా ఒక్కసారిగా కోతులు దాడి చేయడంతో విద్యార్థులంతా బెంబేలెత్తిపోయారు. చాట్ల తేజ అనే విద్యార్థినిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. కోతుల బెడద నుంచి తప్పించాలని హెచ్ఎం ధనలక్ష్మి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

# ఆపదలో ఉన్న అంగన్వాడీలను ఆదుకునేది తెదేపా హయాంలోనే : కలమట

కొత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త





ఆపదలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలను ఆయాలు ఆదుకునేది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తూరులో మండలానికి చెందిన అంగన్వాడీ సిబ్బంది తమ సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగా కొత్తూరులో అంగన్వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కలమట తన సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్త, ఆయాలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నమ్మించి నట్టేట ముంచిందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం కంటే మెరుగైన జీతాలు ఇస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలకు చేసిన మోసాలు గురించి వివరించారు. అంగన్వాడీలకు జీతాలు పెరిగింది కేవలం తెదేపా హయాంలోనే అని కలమట అనగానే శిబిరమంతా చప్పట్లతో హోరెత్తింది. అలాగే అంగన్వాడీలకు మద్దతు పలికిన సిఐటియు ఇతర ప్రజా సంఘాలకు ఆయన ప్రత్యేకధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో కలమట వెంట కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, తొంపల తిరుపతిరావు, ఇతర తెదేపా నేతలు, కార్యకర్తలు ఉన్నారు.





టెక్కలి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మెలో భాగంగా రెండవ రోజు అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. - ప్రభాతవార్త-టెక్కలి



శ్రీకాకుళం వార్త 25 Glorious years

# బూర్జపాడులో ఆకట్టుకున్న గణిత దశావధానం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

బూర్జపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం రేఖ ఆధ్వర్యంలో గణిత దశావధా నం నిర్వహించారు. కంచిలి మండలం బూరగాంకు చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు విద్యార్థులకు పది అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం తిరుపతరావును సన్మానించారు. వెంకటరమ ణ, రాజారావు, శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, కృష్ణకుమార్, చంద్రమోహన్, గిరిజ, ధనలక్ష్మి, విద్యాకమిటీ చైర్మన్ గణపతి, చంద్రయ్య, పాల్గొన్నారు.

# నాగవల్లి నదిలో గంగా హారతి

బూర్జ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండంలోని డొంకలపర్త పంచాయతీ పరిధిలో ఉన్న వై.పర్ల గ్రామానికి చెందిన భక్తులు పోలిపాడ్యమి సందర్భంగా పవిత్ర నాగావళి నది తీరాన మహిళలు గంగా హారతి కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నెలరోజులు కార్తీక మాసం వేడుకలు నిర్వహించుకుని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు చేసి చివరిరోజుగా నాగవళి నదిలో మహిళలు, పిల్లలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ట్రావెల్ ఫిస్టాను ఆవిష్కరించిన అమెజాన్ డాట్ ఇన్

సరుబుజ్జిలి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

అఖరి క్షణంలో చేసే ప్రయాణ ప్రణాళికల గందరగోళం నుంచి తప్పించుకోవడానికి అమెజాన్ డాట్ ఇన్ ఉపయుక్తంగా మారుతుందని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. అమెజాన్ డాట్ ఇన్ ట్రావెల్ ఫీస్టాతో డిసెంబర్ 12 నుంచి 17, 2023 వరకు విభిన్న అవకాశాలు ఉంటాయన్నారు. విమానం ధరలు హోటల్ బుకింగ్స్, బడ్జెట్ మితమైన ధరలలో 2 రోజుల్లో డెలివరీ చేయబడే ప్రముఖ ప్రయాణ అవసరాలను అన్నింటినీ 4స్టార్ ఎక్కువ ర్యాకింగ్స్‌తో అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. అమెజాన్ పే ద్వారా చెల్లించేటప్పుడు ఉత్తేజభరితమైన ఆఫర్స్ క్యాష్‌బ్యాక్ ఉన్నాయన్నారు. అమెజాన్ పేతో విమాన టిక్కెట్స్‌పై గరిష్టంగా 15 శాతం తగ్గింపు మరియు హోటల్ బుకింగ్‌లపై 40శాతం వరకు తగ్గింపును పొందవచ్చు అన్నారు. రైలు, బస్సు టిక్కెట్లుపై ఆఫర్‌లను హోటళ్ల రిసార్ట్స్, ట్రావెల్ ఫియస్టాతో బడ్జెట్‌ల పరిమితుల నుంచి రాయితీ ధరలతో అమెజాన్ డాట్ ఇన్ అందిస్తుందని చెప్పారు.

# త్వరితగతిన ఓటర్ల జాబితా పూర్తి చేయండి : తహశీల్దార్ చలమయ్య

సంతబొమ్మాళి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



కొత్త ఓటర్ల నమోదు కోసం పెట్టిన స్పెషల్ క్యాంపెన్‌డేలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన జాబితా పూర్తి చేయాలని బిఎల్‌ఓలను తహశీల్దార్ చలమయ్య సూచించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో 73 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఒక్కో కేంద్రానికి కొత్త ఓటర్ల నమోదు కోసం ఎంత మంది ధరఖాస్తులు చేసుకున్నారు వాటిని పరిశీలించి ఎన్ని ఆమోదించారు, చనిపోయిన ఓటర్లు ఎన్ని తొలగించారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించిన ధరఖాస్తులు వెంటనే కార్యాలయానికి అందించాలని బిఎల్‌ఓలకు ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డెప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, హరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, బిఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తుపాన్‌ను జాతీయ విపత్తుగా గుర్తించాలి

రేగిడి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



తుపాన్‌ను జాతీయ విపత్తుగా గుర్తించాలని అలాగే తుపాన్ ప్రభావిత జిల్లాలే కాదు ఉత్తరాంధ్రను కూడా ఆ జాబితాలో చేర్చాలని ప్రభుత్వమే ధాన్యం సేకరణ నేరుగా చేయాలని ఆర్‌బికెలు వెంటనే తెరవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రేగిడి ఆమదాలవలస మండలం సంకిలి సచివాలయం ఎదుట రైతుల సమస్యల పట్ల రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారు జనార్ధనరావు తదితరులు పలు నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు, జనార్ధనరావులు మాట్లాడుతూ బుధవారం సంకిలి గ్రామ ఆర్‌బికె కేంద్రాన్ని సందరి శ్ంచామని ఆర్‌బికె కేంద్రం తలుపులు తెరుచుకోలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వాస్తవానికి మీచౌంగ్ తుపాన్ ముందే కోతలు కోసి కుప్పలు వేసి, నూర్పులులకు సిద్ధంగా రైతులు ఉండగా ఆర్‌బికె కేంద్రం తెరుచుకోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతన్నారని జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మిల్లర్లు ధాన్యం సేకరణకు అనేక అభ్యంతరాలను తెలుపుతున్నారని దీని వల్ల సేకరణ ఆలస్యం అవుతుందని తెలిపారు. వాస్తవానికి తుపాన్ ప్రభావిత జిల్లాలకు ఇచ్చిన ఆదేశాలు ఉత్తరాంధ్ర జిల్లాలో కూడా వర్తింపజేయాలని వారు కోరారు. ఎందుకంటే తుపాన్ తీవ్రత లేకపోవచ్చు కాని కురిసిన వర్షానికి ఓవులు, కుప్పలు తడిసాయని రంగు మారే అవకాశం ఉందని పేరు చెప్పి ఎఫ్‌సిఐ వారి నిబంధన చూపి రైతులను దోచుకునే పన్నాగాలు పన్నుతున్నారని కనుక ఎఫ్‌సిఐ వారి నిబంధనలను సడలించి జాతీయ విపత్తులో భాగంగా రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా తీసుకుని రైతులకు తమ అకౌంట్‌లో డబ్బులు వేయాలని కోరారు. నిరసన కార్యక్రమం అనంతరం సంకిలి సచివాలయ వ్యవసాయశాఖ సిబ్బంది ప్రవల్లికకు సచివాలయ తలుపులు తెరుచుకోక తాళాలు వేసి ఉండడం, రైతులు పలు సమస్యలు తెలిపారు. ఆమె స్పందించి తమ సమస్యలపై అధికారులు దృష్టిలో పెడతారని వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో రామినాయుడు, రైతులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలపై సభ్యుల నిలదీత

### నిధుల్లేవ్... మేము ఏమీ చేయలేం ఏఈ సమాధానం

గజపతినగరం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తిష్ట వేశాయని ఎన్ని సమావేశాల్లో మీ దృష్టికి తీసుకొచ్చిన పరిష్కరించడం లేదని బుధవారం నాటి మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు కె.పైడపు నాయుడు, కనకల పైడన్న, గేదెల ఈశ్వరరావు తదితరులు ట్రాన్స్‌కో ఏఈ కృష్ణమూర్తిని నిలదీశారు. దీనికి ఏఈ కృష్ణమూర్తి ఇచ్చిన సమాధానం సభ్యులను ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రభుత్వం మాకు నిధులు మంజూరు చేయడం లేదని ఎటువంటి మరమ్మతులు చేసే పరిస్థితి లేదని మేమేమీ చేయలేమని ఏఈ కృష్ణమూర్తి సమాధానం ఇచ్చారు. దీంతో సమావేశంలో ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక కలుగుజేసుకుని గ్రామాల్లో చిన్న చిన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందుకు గాను మండల స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామాల్లో పాడైన విద్యుత్ స్తంభాలు, వైర్లు కిశోరాలు మార్చాలని సభ్యులు కోరారు. ఇందుకు గాను అవసరమైతే పంచాయతీ నిధుల నుంచి బాగు చేసుకునే విధంగా ప్రయత్నించాలని సభ్యులకు ఎంపిపి జ్ఞానదీపిక సూచించారు. వ్యవసాయశాఖ అధికారిణి సి.హెచ్ ధనలక్ష్మి తమ శాఖ పనితీరును వివరిస్తూ ఇటీవల తుఫాన్ కారణంగా 1500 ఎకరాల వరికి నష్టం వాటిల్లినట్లు తెలిపారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలోని 21 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించామన్నారు. టీబీ వ్యాధి నివారణకు పెద్దలకు కూడా బిసిజి వ్యాక్సిన్ త్వరలో వేయనున్నట్లు తెలి పారు. విద్యాశాఖ పనితీరును ఎంఇఓ -2 సాయి చక్రధర్, ఉపాధిహామీ ఏపిఓ రామారావు, పంచాయతీరాజ్ ఏఈ అప్పలనాయుడు తమ శాఖల పనితీరును సభలో వెల్లడిం చారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కె.కిశోర్‌కుమార్, తహశీ ల్దార్ మరడాన అరుణకుమారి, వైస్ ఎంపిపి కర్రి శ్రీదేవి, తుమ్మికాపల్లి సర్పంచ్ బెల్లాన త్రినాధరావు, ఈవోపిఆర్‌డి జనార్ధనరావు, సూపరింటెండెంట్ పప్పుసుదర్శనం, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, ASHWIN KUMAR GUPTA, S/o Naresh Kumar Gupta, R/o Door No :C-6, Samantha Ramachandrapuram, Kanchili, Srikakulam - 532290, Andhra Pradesh State. I have changed my name from ASWIN KUMAR GUPTA (old name) to ASHWIN KUMAR GUPTA (New name ) Shall hence forth be known as ASHWIN KUMAR GUPTA for all practical purpose.

# పేసర్ మహ్మద్‌షమీకి అర్జున అవార్డు?



**ముంబయి:** టీమిండియా పేస్‌సెన్సేషన్ వన్డే వరల్డ్‌కప్ 2023 హీరో మహ్మద్‌షమీ భారత దేశ రెండో అత్యున్నత క్రీడా పురస్కారమైన అర్జున అవార్డుకు నామినేట్ అవుతున్నారు. బిసిసిఐ షమీపేరును కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖకు పంపించింది. షమీ అర్జున అవార్డుకు పూర్తిస్థాయి అర్హుడని బిసిసిఐ కేంద్రానికి అందించిన లేఖలో వెల్లడించింది. 2021లో టీమిండియా క్రికెటర్ శిఖర్‌ధావన్ అర్జున అవార్డుకు ఎంపికయానయరు.

ప్రస్తుత భారత జట్టులోని సభునయలు విరాట్‌కోహ్లీ (2013), రోహిత్‌శర్మ (2015)రవిచంద్రన్ అశ్విన్(2014)రవీంద్ర జడేజా(2019) అర్జున అవార్డులు గెలుచుకున్నవారిలో ఉన్నారు. 33 ఏళ్ల షమీ ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచిన అంశం తెలిసిందే. ఈ మెగా టోర్నీలో భారత్ చివరివరకూ అజేయ జట్టుగా నిలిచి తుదిసమరంలో ఆసీస్ చేతిలో ఓటమి పాలయింది. ఈ టోర్నీలో భారత విజయాల్లో అత్యంత కీలకపాత్రపోషించిన షమీ ఏడు మ్యాచ్‌ల్లో మూడు ఐదేసి వికెట్ల రికార్డులతో 24 వికెట్లు తీసాడు. అలాగే దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

## ఐసిసి ర్యాంకుల్లో సూర్య, రింకూసింగ్‌ల మెరుపులు



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ప్రకటించిన టి20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు దుమ్మురేపారు. టీమిండియా తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానం పదిలంచేసుకున్నాడు. నయా హిట్టర్ రింకూసింగ్ ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో సూర్య, రింకూ సింగ్ అర్థసెంచరీలతో సత్తాచాటాడు. ఈ ఇన్నింగ్స్‌లతో ఈ ఇద్దరు తమ ర్యాంకింగ్స్ మరింతమెరుగుపరుచుకున్నారు. అగ్రస్థానంలో ఉన్న సూర్యకుమార్ రేటింగ్ పాయింట్స్ పెంచుకుని సమీప ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో ఉన్నాడు. ప్రస్తుతం సూర్యఖాతాలో 865 రేటింగ్ పాయింట్స్ ఉండగా రెండోస్థానంలో ఉన్న మహనమద్‌టిజ్వాన్ ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. ఈ ఇద్దరిమధ్య వ్యత్యాసం 78 పాయింట్లుగా ఉంది. ఇద్దరి తర్వాత ఎయిడెన్ మార్‌క్రమ్ 785 బాబరక్ ఆజామ్ తర్వాతస్థానాల్లో ఉన్నారు. టీమబిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఏడోర్యాంకు సాధించాడు. అనారోగ్యం కారణంగా దక్షిణాఫ్రికాతో రెండో టి20 ఆడలేదు. మెరుపు అర్థసెంచరీతో సత్తాచాటిన రింకూసింగ్ 46 స్థానాలు పెరిగి 59వ ర్యాంకు అందుకున్నాడు. తెలుగుతేజం తిలక్‌వర్మ పదిస్థానాలు మెరుగుపడి 55వ స్థానంలో ఉన్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ స్పిన్నర్ రవిబిష్ణోయ్ తన అగ్రస్థానం నిలుపుకున్నాడు. ప్రస్తుతం ఆతని టాప్ ర్యాంక్ కాపాడుకున్నప్పటికీ ఆఫ్ఘన్ స్పిన్నర్ రషీద్‌ఖాన్‌రూపంలో ఆతనికి ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతం ఈఇద్దరూ 692 రేటింగ్ పాయింట్లతో సమంగా ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌పదిలో రవి బిష్ణోయ్ మినహా మరే బౌలర్ లేడు. హసరంగా, ఆదిల్‌రషీద్, తీక్షణ, సామ్‌కర్రన్, ఫజల్ హక్ ఫరూకీ, ముజీబ్‌రెహ్మాన్ అకీల్ హోసేన్, టబ్రైజ్ షంసీ వరుసగా మూడునుంచి పదిస్థానాల్లో నిలిచారు.

## రింకూసింగ్ సిక్సర్‌కు పగిలిన మీడియా బాక్స్ అద్దం

**డర్బన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఐదు వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది. మానయచ్‌లో రింకూసింగ్ 68పరుగులుచేసాడు. 39 బంతుల్లో 9 ఫోర్లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. సూర్యకుమార్36 బంతుల్లో 56 ఐదు ఫోర్లు, 3సిక్స్‌లు కొట్టాడు. మొదట భారత్ ఏడు వికెట్ల నష్టానికి 180 పరుగులుచేసింది. వర్షంవల్ల టీమిండియా ఇన్నింగ్స్ 19.3 ఓవర్లవద్దనే ముగిసింది. అనంతరం డక్‌వర్త్ లూయిస్ విధానంలో సవరించిన లక్షానయన్ని 15 ఓవర్లలో 152 పరుగులు చేయాల్సి ఉంది. దక్షిణాఫ్రికా 13.5 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికే ఛేదించింది. అయితే మానయచ్‌లో మొదట నెమ్మదిగా ఆడిన రింకూతర్వాతజోరు పెంచాడు. 30బంతుల్లోనే అర్థశతకం అందుకున్నరింకూసింగ్ రెచ్చిపోయాడు. మార్‌క్రమ్ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో వరుసగా రెండు కళ్లుచెదిరేసిక్స్‌లతో అలరించాడు. ఐదో బంతిని ముందుకొచ్చి వైడ్ లాంగ్‌లో స్టాండ్స్‌లో కొట్టిన రింకూ తర్వాత బంతిని బౌలర్ తలమీదుగా బాదడంతో మీడియా బాక్స్ అద్దం పగిలింది. ఇపుడు ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. తాను కొట్టిన షాట్‌కు అద్దం పగిలినందుకు మానయచ్ అనంతరం బిసిసిఐ నిర్వహించిన ఇంటర్వ్యూలో రింకూసింగ్ క్షమాపణలుచెప్పాడు. నేను ఆడిన షాట్‌కు మీడియా బాక్స్‌రూమ్ అద్దం పగిలిందని నాకు తెలియదు. డ్రెస్సింగ్‌రూమ్‌కు వచ్చాక తెలిసిందని, అలాజరిగినందుకు క్షమించండి అని రింకూసింగ్ అన్నాడు.

## మూడో టి20కి ఆముగ్గురిపై వేటు తప్పదా!



**డర్బన్:** దక్షిణాఫ్రికా పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి మ్యాచ్‌ను వర్షం మింగేయగా రెండోమ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. దాంతో ఆజట్టు 1-0తో ఆధిక్యంలోనిలిచింది. గురువారం జోహాన్స్‌బర్గ్ వేదికగా జరిగే మూడో టి20లోనూ భారత్‌ను ఓడించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది. మరోవైపు వర్షం కారణంగా రెండో టి20లోఓడిన టీమిండియా చివరిమ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని పట్టుదలతో ఉంది. రెండో టి20లో టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా విమర్శలు వచ్చాయి. శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, రవిబిష్ణోయ్, రుతురాజ్‌గైక్వాడ్‌లను ఆడించకపోవడంపై మాజీ క్రికెటర్లు తప్పుపట్టారు. ఈక్రమంలో మూడో టి20లో బరిలోకి దిగే టీమిండియాజట్టుపైనే ఇపుడు చర్చ సాగుతోంది. ఓపెనర్లు శుభమన్‌గిల్, యశస్విజైస్వాల్ ఇదనదరూ డకౌట్‌కాగా మూడోస్థానంలో బరిలోకివచ్చిన తెలుగు కుర్రాడు తిలక్‌వర్మ పర్వాలేదనిపించాడు. ఇషాన్‌కిషన్‌ను వెనక్కినెట్టిమరీ జట్టులోకి వచ్చిన జితేశ్‌శర్మ సైతం నిరాశపరిచాడు. కుల్దీప్‌యాదవ్‌కూడా పెద్దగా ప్రభావితం చేయలేకపోయాడు. దాంతో చివరి టి20లోనూ టీమిండియా మార్పులుచేసే ఛాన్స్ ఉంది. గిల్‌తోపాటు తిలక్‌వర్మ, జితేష్ శరనమలపై వేటుపడే ఛాన్స్ ఉంది. కుల్‌దీప్ యాదవ్‌పరంగా కూడా తీవ్రంగా చర్చనడుస్తోంది. టీమ్‌కాంబినేషన్‌పై ఫోకస్‌పెంచిన టీమిండియా ఈ సిరీస్‌లో గెలుపు ఓటములకంటే ఆటగాళ్ల సత్తాపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. గిల్‌ను తప్పిస్తే రుతురాజ్ జట్టులోకి వస్తాడు. గైక్వాడ్‌ను ఆడించాలనుకుంటే యశస్విజైస్వాల్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ఫస్ట్‌డౌన్‌లో తిలక్‌వర్మకు బదులు శ్రేయస్ అయ్యర్ ఆడేఛాన్స్ లేకపోలేదు. నాలుగులో సూర్యకుమార్;ఐదోస్థానంలో రింకూసింగ్‌లు వస్తారు. జితేశ్‌శర్మపై వేటువేస్తే ఇషాన్‌కిషన్ తుదిజట్టులోకి వస్తాడు. అపుడు ఆతడు మూడో స్థానంలో బ్యాటింగ్‌చేస్తాడు. ఏడోస్థానంలో రవీంద్రజడేజా బరిలోకి దిగితే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రవిబిష్ణోయ్ రావచ్చు. కుల్దీప్‌పై వేటువేస్తే ఆతడిని తుదిజట్టులోకి తీసుకుంటారు. పేసర్లుగా మహ్మద్‌సిరాజ్, అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్‌లకు తిరుగులేదు. దీపక్ చాహర్ ఇంకా జట్టుతో కలవలేదు. దాంతో భారత పేసర్లకు పోటీలేకుండా ఉంది. ఇక తుదిజట్టులో శుభ్‌మన్‌గిల్/రుతురాజ్‌గైక్వాడ్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్/జితేశ్‌శర్మ, శ్రేయస్ అయ్యర్/తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్/కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్, ముఖేష్‌కుమార్, మహ్మద్ సిరాజ్‌లు ఉండొచ్చని అంచనా.



## వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ ఓటమిని జీర్ణించుకోలేకున్నా

### హిట్‌మాన్ రోహిత్‌శర్మ తొలి ఇన్‌స్టా విడియో

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ 2023 ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తొలిసారి సోషల్ మీడియా ముందకు వచ్చాడు. ఒక విడియో విడుదలచేసాడు. ఇన్‌స్టాగ్రామ్‌లోపోస్టుచేసిన ఈ విడియోలో రోహిత్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమిని ఎలా అధిగమించాలో తెలియడం లేదని హిట్‌మ్యాన్ ఆక్రోశం వెళ్లగక్కాడు. ఆ ఓటమి తనను తీవ్రంగా కలిచివేసిందన్నాడు. అభిమానుల ఆశలను అడియాశలు చేయడం ఎంతో బాధించిందన్నాడు. ఆ వేదనను అధిగమించి మైదానంలోకి తిరిగి ఎలా అడుగుపెట్టాలో తెలియడంలేదన్నాడు. వరుసగా పదిమ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్‌లో ఓడిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని రోహిత్ అన్నాడు. చిన్నప్పటి నుంచి వరల్డ్‌కప్‌లు చూస్తూ పెరిగానని, వరల్డ్‌కప్ గెలవడం అనేది గొప్ప బహుమతిగా భావించేవాడినని గుర్తుచేసుకున్నాడు. వరల్డ్‌కప్ గెలవడం కోసం జట్టు మొత్తంకొన్ని ఏళ్లపాటు కఠోరంగా శ్రమించిందని, అంతిమంగా ఫలితం నిరాశపరిచిందని అన్నాడు. ప్రపంచకప్ గెలవడంకోసం జట్టుగా చేయవలిసిందంతా చేసామని, ఫలితం ఊహించినవిధంగా రాకపోవడం జట్టుమొత్తం తీవ్రంగా బాధపడిందన్నాడు. ఫైనల్‌లో ఓటమి తర్వాత తన జర్నీ సాఫీగా లేదని, ఆబాధనుంచి బైటపడేందుకు తన కుటుంబసభ్యులు, స్నేహితులు ఎంతో సాయపడానదరన్నాడు. అంతిమంగా ఆటలో గెలుపోటములు సహజమని, వాటినిఅధిగమించి జీవితంలో ముందుకుసాగాలని తన సందేశాన్ని ముగించాడు. హిట్‌మ్యాన్ వరల్డ్‌కప్ ఓటమి అనంతరం ఆసీస్‌తో టి20 సిరీస్‌కు, ప్రస్తుతం దక్షిణానరఫికాతోజరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లకు దూరంగా ఉన్నాడు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌తో రోహిత్‌తిరిగిమైదానంలోకి వస్తాడు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.